ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

26-9-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 236 పేజీలు: 10+4 వెల: 6.50


జగన్ హయాంలో సినీ పరిశ్రమకు అవమానం: బాలకృష్ణ 2లో

జిఎస్టీ సవరణలపై ప్రతిపక్షాలు తప్పుదారి: పిఎం 5లో

# ఇక యేటా డిఎస్సీ నోటిఫికేషన్


గురువారం డిఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ పత్రాలు అందిస్తున్న సిఎం చంద్రబాబు, చిత్రంలో మంత్రి లోకేష్

## అత్యంత పారదర్శకంగా ప్రక్రియ చేపట్టాం

## ఉపాధ్యాయులు నిత్యం అప్‌డేట్ కావాలి

## మెగా డిఎస్సీ విజేతల సభలో సిఎం చంద్రబాబు

### 10 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయి: ముఖ్యమంత్రి

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఇకపై ప్రతి యేడాది డిఎస్సీ నోటిఫికేషన్ ఉంటుందని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నిరుద్యోగులు ప్రిపేర్ అవుతూ ఉండాలన్నారు.. తొలి సంతకం మెగా డిఎస్సీ ఫైల్ పైనే పెట్టానని గుర్తుచేశారు. వెలగపూడిలోని సచివాలయం సమీపంలో ఏర్పాటు చేసిన వేదికపై 15,941 మంది మెగా డిఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. టీచర్లుగా నియామక పత్రాలు తీసుకున్న అందరిని సిఎం అభినందించారు. అవినీతి లేకుండా పారదర్శకంగా డిఎస్సీ ప్రక్రియ చేపట్టి టీచర్ల నియామకం చేపట్టామని వెల్లడించారు. 'బాబు ష్యూరిటీ జాబు గ్యారెంటీ' అనిచెప్పి దాన్ని నిజం చేస్తున్నామని అన్నారు. రూ.10 లక్షలకోట్లు పెట్టుబడులకు ఎంఒయూలు కుదుర్చుకున్నామని త్వరలో 10 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయని తెలిపారు. విద్యా రంగంలో సంస్కరణలు తెస్తున్నామని, సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్నభోజనం అందిస్తున్నామని సీఎం అన్నారు. పేరెంట్ టీచర్ల మీటింగులు నిర్వహిస్తున్నాం, మన బడి మన భవిష్యత్‌పేరుతో మౌలిక సదుపా >>2

**అసెంబ్లీకి ఎమ్మెల్యేల గైర్హాజరుపై సిఎం సీరియస్** 2లో



# ఓడిపోతే అశాంతిని సృష్టిస్తారా?

## బాధ్యత కలిగినవారు శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం బాధాకరం

### అసెంబ్లీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దిశలో కొందరు బాధ్యత కలిగిన వ్యక్తులు వ్యవహారించడం తనకు ఎంతో మనస్తాపం కలిగిస్తుందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు, ఓడిపోతే ప్రజలకు మంచిచేయరా, అశాంతిని సృష్టిస్తారా ! అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలపై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. 'సభాపతిగా నేను ఈ కుర్చీలో కుర్చున్నా, నాకుకూడా కొంతఆవేదన కలుగుతోంది. ప్రెస్ మీట్, సోషల్ మీడియాలో రోజు చూస్తున్నాం వారు మాట్లాడే తీరు. మళ్లీ మేమే వస్తాం మీ అంతుచూస్తాం, పీకలుకోస్తాం...రప్పారప్పా అంటూ సినిమా డైలాగులు. ఎన్టీఆర్‌పార్టీలోనే మేము కూడా ఓడిపోలేదా.....ఓడిపోతే రప్పారప్పానా..... ఇందిరా గాంధీ వంటి మహానాయకురాలు ఓడిపోలేదా. మీలా మాట్లాడలేను ఆవేశం వస్తుంది.. అయితే కంట్రోల్ చేసుకోవాల్సి వస్తుంది' అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు వస్తాయని.. అయితే ప్రతిపక్షంగా ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడంలో లోటుపాట్లు ఉంటే అసెంబ్లీకి వచ్చి చెప్పాలని సూచించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని... ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఇక్కడ ఉంటారని తెలిపారు. సభకురారు, ఎమ్మెల్యేలను రానివ్వరు... క్వశ్చన్‌లు మాత్రం పంపుతున్నారని.. ప్రజలు దీన్ని ఖండిచాల్సిన అవసరం ఉందన్నారు. 'రాజకీయ కారణాలతో కొంత మంది >>2

# రెడ్‌బుక్ అంటున్న వాళ్లకు డిజిటల్‌బుక్ చూపిస్తాం

### వైఎస్సార్సీ కార్యకర్తలకు ఇది శ్రీరామరక్ష: మాజీ సిఎం జగన్




**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** కార్యకర్తలకు శ్రీరామ రక్షలా డిజిటల్ బుక్ తీసుకొచ్చాం. ఇప్పుడు రెడ్ బుక్ అంటున్న వాళ్లందరికీ రాబోయే రోజుల్లో డిజిటల్‌బుక్ ఎలా ఉంటుందో అర్థమయ్యేలా చేస్తాం'అని మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రకటించారు. ఆ మేరకు జగన్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. జగన్ కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. వైకాపా కార్యకర్తలకు ఎవరికి అన్యాయం జరిగినా ఈబుక్‌లో నమోదు చేసుకోవాలి. దీనిలో నమైదేన కేసులపై అధికారంలోకి వచ్చాక ప్రత్యేక బృందాలు వేస్తాం. అన్యాయం చేసిన వాళ్ల రిటైరైనా, ఎక్కడున్నా తీసుకొచ్చి చట్టం ముందు నిలబెట్టి శిక్షపడేలా చేస్తాం. ఈ రోజు అన్యాయానికి గురైన వ్యక్తికి సంతోషం కల్గిస్తాం'అని జగన్ వెల్లడించారు. 'ప్రభుత్వ వైద్యకళాశాలను ప్రైవేటు వారికి అమ్ముతా మంటున్నారు. వీటిని పూర్తి చేయడానికి రూ.5వేలకోట్లు ప్లాన్ చేశారు. కానీ ప్రజలందరికీ >>2

# కక్షసాధింపు చర్యలుండవు

## క్రిమినల్స్ తప్పించుకోలేరు.. వారిని చట్టమే శిక్షిస్తుంది

## ఈగల్ టాస్క్‌ఫోర్స్ ద్వారా మాదకద్రవ్యాల కట్టడి

### సైబర్ క్రైం నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ: అసెంబ్లీలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** కక్షసాధింపు చర్యలకు ఏఒక్కరిపైన తమ ప్రభుత్వం పాల్పడదని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టంచేసారు. అది ప్రభుత్వ ఆలోచన కాదన్నారు. అలా అనుకుంటే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే స్కాములు చేసిన వారిపై చర్యలకు ఉపక్రమించి ఉండేవారమన్నారు. ఉద్దేశ పూర్వకంగా ఆర్థిక నేరా లను చేసిన వారిని చట్టమే శిక్షిస్తుందన్నారు. క్రిమినల్స్ ఎన్ని ముసుగులు కప్పుకున్న తప్పుకో లేదరన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శాంతి భద్రతల అంశంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత పాలకుల హయాంలో జరిగిన అన్యాయాలు, అక్రమాలు, కేసులు, నేరస్థులకు అండగా నిలిచిన పరిస్థితులపై గట్టిగా మండిపడ్డారు. >>2

# దూసుకొస్తున్న వాయు గుండం

### పలు జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** వాయవ్య బంగాళాఖాతంలో ఉత్తర ఒడిశా తీరంలో అల్పపీడనం కొనసాగుతోంది. ఇది గురువారం ఉదయానికి బలహీనపడనుంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది పశ్చిమ దిశగతా కదులుతూ, శుక్రవారం నాటికి వాయుగుండంగా బలపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. దీని ప్రభావంతో రాబోయే అయిదు రోజుల్లో రాష్ట్రం లోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ >>2






యుపిలోని గ్రేటర్ నోయిడాలో అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ, సిఎం యోగి ఆదిత్యనాథ్ చిత్రంలో ఉన్నారు

# మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన అందరికీ శుభాకాంక్షలు: డిసిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధ్యాయ ఉద్యోగార్థులు ఎన్నో ఏళ్ళు డీఎస్సీ కోసం నిరీక్షించారు. ఏక కాలంలో 15,941 మంది ఉపాధ్యాయులను నియమించిన ఈ శుభ సమయం రాష్ట్ర విద్యారంగంలో చిరస్థాయిగా మిగిలిపోతుందని ఉప ముఖ్యమంత్రి కల్యాణ్ "ఎక్స్" వేదికగా పవన్ తెలిపారు. ఎన్నికల్లో యువతకు ఇచ్చిన మాటకు కట్టుబడి మెగా డీఎస్సీ ద్వారా వారికి దారి చూపిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. సీఎం చంద్రబాబు డీఎస్సీ నియామకాలపై తొలి సంతకం చేశారు. మంత్రి నారా లోకేష్ గారు ఈ ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియను విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లారు. ఈ ప్రక్రియలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతు న్నాను. అనారోగ్యం సహకరించని దృష్ట్యా డీఎస్సీ నియామక పత్రాల ప్రదానం కార్యక్రమానికి నేను స్వయంగా హాజరు కాలేకపోయాను. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను తీర్చిదిద్ది వారి భవితకు బాటలు వేసే బృహత్తర బాధ్యత ఈ రోజు నియామక పత్రాలు అందుకుంటున్న ఉపాధ్యాయులపై ఉంది. మరొక్కసారి మెగా డీఎస్సీ - 2025లో ప్రతిభ చూపి ఉద్యోగ విధుల్లో చేరుతున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



గురువారం తిరుమలలో శ్రీవారి ధ్వజస్తంభానికి మొక్కుతున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబు

# కక్షసాధింపు చర్యలుండవు

>> తాను, ప్రస్తుత మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు అందరూ గత ప్రభుత్వ అరాచకాలకు బలయ్యారని, కేసుల వలయంలో ఇరుక్కుపోయారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం గురించి పోరాడిన వారందరిపైనా కేసులు పెట్టారు. ప్రస్తుత స్పీకర్ అయ్యన్న పాత్రుడిపై అత్యాచార యత్నం కేసు కూడా పెట్టారు. గత పాలకుల అరాచకాలకు నేను మొదటి బాధితుడిని. నా మీద 17 కేసులు పెట్టారు. ఇది అరాచకానికి పరాకాష్ట" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్ర చేసిన మంత్రి లోకేష్ మీద కూడా కేసులు పెట్టారని గుర్తు చేశారు. అంగళ్లులో తనపై దాడి చేసి, మళ్లీ తనపైనే కేసులు పెట్టారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలతో మాట్లాడేం దుకు సమావేశం ఏర్పాటు చేసుకుంటే కరెంటు కట్ చేసి వేధించారు" అని దుయ్యబట్టారు. ఆ సమయంలో అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, టీజీ జనార్దన్ రెడ్డి, ధూళిపాళ్ల నరేంద్ర, జేసి ప్రభాకర్ రెడ్డి, పులివర్తి నాని, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమ, బీటెక్ రవి, కూన రవి వంటి నేతలందరిపైనా కేసులు పెట్టారని తెలిపారు. రఘురామకృష్ణరాజును అరెస్టు చేసినప్పుడు తాను నిద్రపోలేదని, అమరావతి రైతుల పాదయాత్రలో కూడా అడుగడుగునా అడ్డంకులు కల్పించారని గుర్తు చేశారు. రైతులు స్నానం చేసే బాత్రూములపై డ్రోన్లు ఎగరేశారని, పారిశ్రామికవేత్తలే భరించలేక రాష్ట్రం విడిచిపోయారని వ్యాఖ్యానించారు. గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన పరిశ్రమను పొరుగు రాష్ట్రానికి తరలించారని, రాజకీయాల నుంచే తప్పుకున్నారని చెప్పారు. గత పాలకులు ప్రవర్తించిన విధంగా మనం ప్రవర్తించకూడదు. తప్పు చేసిన వారెవరైనా శిక్ష తప్పదు. చట్టం ప్రకారం మాత్రమే చర్యలు తీసుకుంటాం" అని సీఎం స్పష్టం చేశారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఎలాంటి రాజీ లేదని, ప్రజల్లో భద్రతా భావన కలిగించేందుకు కూటమి కట్టుబడి ఉందని తెలిపారు. "జైల్లో నా కదలికలు చూడ్డానికి కూడా డ్రోన్ ఎగరేశారు. అయినా ప్రజలు నాపై నమ్మకంతో నన్ను నాలుగోసారి సీఎం చేశారు. కక్ష రాజకీయాలు చేస్తే అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే అరెస్టులు చేసేవాళ్లం" అని వ్యాఖ్యానించారు. 'రాష్ట్రంలో డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమాన్ని చేపట్టాం. ఈగల్ టాస్క్ ఫోర్స్ ద్వారా గంజాయి, మాదకద్రవ్యాల అరికడుతున్నాం. పొరుగు రాష్ట్రాల నుంచి కొంతమేర వస్తున్నా, కఠిన చర్యలు తీసుకుంటున్నాం' అని వివరించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'మహిళలపై నేరాల గతంలో పోలిస్తే 4.84 శాతం తగ్గాయి. వరకట్న హత్యలు 43శాతం తగ్గాయి. మహిళా హత్యలు 15శాతం తగ్గాయి. మహిళా ఆత్మహత్యలు 59శాతం తగ్గాయి. మహిళలపై సైబర్ వేధింపులు 17శాతం తగ్గాయి. వరకట్న వేధింపులు 25 శాతం. 343 మందికి శిక్షలు పడ్డాయి" అని వివరించారు. మహిళలపై నేరం జరిగితే 810 నిమిషాల్లోనే పోలీసులు ఘటనాస్థలికి చేరుకునేలా వ్యవస్థ ఏర్పాటు చేశాం. శక్తి టీమ్లను ఏర్పాటు చేశాం. సెక్సువల్ అఫెండర్లపై రౌడీషీట్లు తెరుస్తాం. వారి ఫోటోలను ఆన్లైన్లో పెట్టి ఎక్స్పోజ్ చేస్తాం. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుంది" అని హెచ్చరించారు.

గత పాలకుల హయాంలో కేసులు, వేధింపులు, నేరస్థులకు అండ, ప్రజాస్వా మ్యంపై దాడులు జరిగాయని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం చట్టప్రకారం నడుస్తుందని, శాంతిభద్రతల పునరుద్ధరణ, సైబర్ క్రైమ్ నియంత్రణ, డ్రగ్స్ అరికట్టడం, మహిళల భద్రత వంటి అంశాల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.వివేకా హత్య కేసు విషయాన్ని ప్రస్తావిస్తూ ఆ ఘటన జరిగినప్పుడు క్రైమ్ సీన్లో శంకరయ్య ఉన్నాడు. వివేకా హత్య కేసులో ముఖ్యమంత్రిగా నన్ను ఏమార్చారు. శంకరయ్య ఒక సీఐ నోటీసులు పంపించడం అంటే ఎంత ధైర్యం చేసి ఉండాలి. క్రిమినల్స్తో కలిసి పోయి ముఖ్యమంత్రికే నోటీసు పంపించే స్థాయికి శంకరయ్య చేరుకున్నారు" అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ప్రస్తుతం ఫేక్ ప్రచారాలు, సైబర్ క్రైమ్స్ ఎక్కువయ్యాయి. "పేటీఎం బ్యాచ్" లు పెట్టి ఎత్తున ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. వీరిని ఎక్కడున్నా తీసుకువస్తాం. ఈ వ్యవ హారంపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశాం" అని అన్నారు. సైబర్ ఫ్రాడ్స్ వల్ల కోట్ల రూపాయల నష్టం జరుగుతోందని, ఇడి, కస్టమ్స్ పేరుతో ప్రజలను మోసగిస్తున్నారని చెప్పారు. ఈ సమస్యను అరికట్టడానికి ప్రత్యేకంగా కార్యాచరణ ప్రారంభించామని తెలిపారు. తప్పు చేసిన వారెవరైనా శిక్షిస్తాం. చట్టం ప్రకారం మాత్రమే చర్యలు తీసు కుంటాం" అని సీఎం స్పష్టం చేశారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఎలాంటి రాజీ లేదని, ప్రజల్లో భద్రతా భావన కలిగించేందుకు కూటమి కట్టుబడి ఉందని తెలిపారు. జైల్లో నా కదలికలు చూడ్డానికి కూడా డ్రోన్ ఎగరేశారు. అయినా ప్రజలు నాపై నమ్మకంతో నన్ను నాలుగోసారి సీఎం చేశారు. కక్ష రాజకీయాలు చేస్తే అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే అరెస్టులు చేసేవాళ్లం" అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఓ ఉద్యమంగా డ్రగ్స్ నియంత్రణ కార్యక్రమాలు చేపడుతున్నాం.ఈగల్ టాస్క్ ఫోర్స్ ద్వారా గంజాయి, మాదక ద్రవ్యాలను కట్టడి చేస్తున్నాం డ్రగ్స్, గంజాయి పండించినా, స్మగ్లింగ్ చేసిన వ్యక్తులపై కేసులతో పాటు ఆస్తులు సీజ్ చేసేందుకు కూడా చర్యలు చేపట్టాంరాష్ట్రంలో గంజాయిని జీరో కల్టివేషన్ స్థాయికి తీసుకువచ్చాం. అయితే పొరుగు రాష్ట్రాల నుంచి కొంతమేర అక్రమంగా రవాణా అవుతోంది. సోషల్ మీడియా ద్వారా తీవ్రస్థాయిలో వేధింపులు చేస్తున్నారు.వ్యక్తుల ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి ప్రపంచ వ్యాప్తంగా పేటియం బ్యాచ్ లను పెట్టి ఫేక్ ప్రచారం చేయిస్తున్నారు ఈ వ్యవహారంపై క్యాబినెట్ సబ్ కమిటీ వేశాం. ఫేక్ ప్రచారాలు చేసే నేరస్తులు ప్రపంచంలో ఎక్కడున్నా తీసుకువస్తామన్నారు. మహిళలపై కించపరిచేలా పోస్టులు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారు. ఈ తరహా నేరాలపైసీరియస్గా వ్యవహరిస్తాం.. అలాగే రాష్ట్రంలో సైబర్ ఫ్రాడ్స్ తో కోట్లలో నష్ట పోతున్నారు.. బాగా చదువుకున్న వ్యక్తులు కూడా సైబర్ ఫ్రాడ్స్ ఉచ్చులో పడి నష్ట పోతున్నారు. ఇడి కస్టమ్స్ అనే పేరు చెప్పి డబ్బులు కాజేస్తున్న పరిస్థితి ఉంది.. సైబర్ క్రైమ్స్, ఫ్రాడ్స్పై మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను.. సైబర్ క్రైమ్ నియంత్రణకు ప్రత్యేకంగా కార్యాచరణ చేపట్టాం.. ఫోరెన్సిక్స్ ను కూడా బలోపేతంచేస్తున్నాం.. తోట చంద్రయ్య హత్యకేసుపై సిఐడి దర్యాప్తునకు ఆదేశించాం .. బాపట్లలో అమర్నాథ్ గౌడ్ను కాల్చేసిన ఘటనపైనా దర్యాప్తు జరుగుతోందన్నారు.పౌరులు భద్రంగా ఉండాలంటే శాంతిభద్రతలు పటిష్టంగా ఉండాలి. గత పాలకుల హయాంలో జరిగిన అరాచకాలను ఇంకా జీర్ణించుకోలేకపో తున్నాం నేరస్థులను నియంత్రించి శాంతిభద్రతలను కాపాడుకోవాలి. ముఖ్యమంత్రిగా ఎప్పుడున్నా శాంతిభద్రతల విషయంలో ఎప్పుడూ రాజీ పడలేదు. రాష్ట్ర ప్రజలు, ఎన్డీఏ కార్యకర్తలు అంతా గత పాలకుల చేతుల్లో బాధితులే, శాంతిభద్రతల్ని పూర్తిస్థాయిలో నిర్వహించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదే అన్నారు.

## అశాంతిని సృష్టిస్తారా?

>> సభ్యులు వెళ్లిపోతే.. ఆయన తనకు నెంబర్లేదని సభకు వచ్చి ప్రతిపక్షనేతగా రాజీ నామా ఇచ్చేశారు. ఇప్పుడు నెంబర్ లేకుండా నాకెందుకు ఇవ్వరు అంటున్నారు. చివరకు నాపై హైకోర్టుకువెళ్లారు.... ఇప్పుడు సుప్రీం కోర్టుకు వెళ్లారు. నేను ఎక్కువ మాట్లాడలేను.. అయినా మాట్లాడాలి అనిపించింది. పిల్లల భవిష్యత్తు.. రాష్ట్ర భవిష్యత్త కోసం అందరూ పనిచేయాలి' అని స్పీకర్ వ్యాఖ్యానించారు. శాసనసభలో రాష్ట్రంలో శాంతి భద్రతలు అంశంపై చర్చను గురజాల ఎమ్మెల్యే యరపతి నేని శ్రీనివాసరావు ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారని విమర్శించారు. సామాన్య ప్రజల ప్రాథమిక హక్కులను హరించారని మండిపడ్డారు. పల్నాడులో రాజకీయ కక్షతో హత్యలు చేశారని గుర్తుచేశారు. చంద్రయ్యను పట్టపగలు నడి రోడ్డుపై హతమార్చారని తెలిపారు. అందుకనే వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని ప్రజలు మట్టి కరిపించారంటూ యరపతినేని వ్యాఖ్యలు చేశారు.

## వాయు గుండం

>> కేంద్రం పేర్కొంది. శనివారం వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో ఆదివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేసింది.మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విజయ నగరం తదితర జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసాయి. అత్యధికంగా శ్రీకా కుళం జిల్లాలోని రణస్థలంలో 89.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

# ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబు
# తిరుమలేశుని దర్శనం

**తిరుమల, సెప్టెంబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా, సంతృప్తిగా జీవించాలని ఆకాంక్షిస్తూ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబునాయుడు ప్రార్థించారు. తిరుమల పవిత్రతను కాపాడే ఆవశ్యకతను ప్రజల్లో విస్తరించాలన్నారు. ఇందుకు టిటిడితోబాటు శ్రీవారిసేవకులు కూడా ముందుండాలని సిఎం చంద్రబాబు కోరారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు గురువారం ఉదయం ఉపరాష్ట్రపతి రాదాకృష్ణన్ దంపతులు, కుటుంబంతో కలసి సిఎం చంద్రబాబునాయుడు ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ మహాద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, బోర్డుసభ్యులు భానుప్రకాశ్ రెడ్డి, దివాకర్రెడ్డి, నరేశ్, పనబాకలక్ష్మి, టిటిడి ఇఒ అనిల్కుమార్ సింఘాల్, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు ఆలయ సాంప్రదాయంతో ఇస్తికఫాల్తో స్వాగతంపలికారు. ఆలయం లోపలకు చేరుకున్న వీరివురూ తొలుత ధ్వజస్తం భానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పిం చారు. రంగనాయకులు మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, సిఎం చంద్రబాబు, ఇఒ సింఘాల్కలసి శ్రీవారితీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి చిత్రపటం, శేషవ స్త్రంతో సత్కరించారు. దేవదేవుని దర్శనంచేసుకోవడం ఆనందంగాఉందని రాధాకృష్ణన్ అనుభూతి చెందారు.

# అసెంబ్లీకి ఎమ్మెల్యేల గైర్హాజరుపై సిఎం సీరియస్

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ సమయంలో ఎమ్మెల్యేలు వ్యవహరిస్తున్న తీరుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలకు లేటుగా హాజరై.. కొద్దిసేపు సభలో ఉండి.. ఆ వెంటనే ఎమ్మెల్యేలు తిరిగి వెళ్లిపోతున్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గమనించి.. వారిపై సీరియస్ అయ్యారు. గురువారం అసెంబ్లీ ప్రారంభమయ్యే సమయానికి.. సభలో కేవలం 30 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. ఈ విషయాన్ని సిఎం చంద్రబాబు గమనించి.. ఎమ్మెల్యేల హాజరుపై చీఫ్ విప్ జివి ఆంజనేయులును ఆరా తీశారు. ఆయన వెంటనే అసెంబ్లీలోని విప్లను అప్రమత్తం చేశారు. దీంతో అప్పటికప్పుడు అసెంబ్లీకి హాజరుకావాలంటూ సుమారు 15 మంది ఎమ్మెల్యేలను ఆదేశించారు. అలాగే ఈ అసెంబ్లీ సమావేశా లకు హాజరుకాని ఎమ్మెల్యేలకు సైతం విప్లు ఫోన్లు చేసి ఎందుకు హాజరు కాలేదంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రజా సమస్యలు.. రాష్ట్రాభివృద్ధిపై చర్చించేందుకు అసెంబ్లీ చక్కటి వేదిక అని సిఎం చంద్రబాబు నాయుడు నమ్ముతారు. అందుకే ఆయన ఈ సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరవుతారు. ఆ క్రమంలోనే అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలంటూ వైఎస్సార్సీ అధినేతతోపాటు ఆ పార్టీ ఎమ్మెల్యే లకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటిది ఎమ్మెల్యేలు సైతం అసెంబ్లీ సమావేశాలకు ఇలా వచ్చి అలా వెళ్లిపోవడం పట్ల ఆయన తీవ్ర అసహనం వ్యక్తంచేశారు.

# యేటా డీఎస్సీ నోటిఫికేషన్

>> యాల కల్పన చేపడుతున్నామని తెలిపారు. టీచర్ల బదిలీల చట్టంతో పారదర్శకంగా ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా బదిలీలు పూర్తి చేశామని గుర్తు చేశారు. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలున్నా ప్రతి ఒక్కరికి రూ.15 వేలు చొప్పున ఇచ్చామని వెల్లడించారు. భవిష్యత్తులో విద్యా రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయోననేది టీచర్లు ఊహించగలగాలని తెలిపారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా టీచర్లు అప్డేట్ అవుతూ ఉండాలన్నారు. తాను నిత్య విద్యార్థినన్న చంద్రబాబు ఎప్పుడు కొత్త విషయాలు నేర్చుకుని ప్రజలకు ఉపయోగపడతా యనుకుంటే వాటిని అమలు చేస్తానన్నారు. 2019-24 మధ్య కాలం విద్యా వ్యవస్థకు ఓ శాపం అన్నారు. 10 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ స్కూళ్ల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోయారని తెలిపారు. ఏపీ విద్యా రంగాన్ని 19వ స్థానానికి దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ హామీల్లో మొదటి హామీ యువతకు 20 లక్షల ఉద్యోగాలివ్వడమే. దాంట్లో భాగంగా మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశాను. మెగా డీఎస్సీని సూపర్ హిట్ చేశారు. ఉద్యోగం సంపాదించాలన్న మీకోరిక తీరింది... పేదరికం లేని సమాజం చూడా లనేది నా కోరిక. పేదరికంలేని సమాజాన్ని చూడాలంటే... విద్యతోనే సాధ్యం.. దాన్ని టీచర్లే నెరవేర్చాలి. మగవాళ్లకంటే మహిళలే మంచిగా చదువు చెప్పగ లరు. ఇంటిని కూడా మహిళలే చక్కగా తీర్చిదిద్దుతారు. అందుకే సంక్షేమ కార్యక్రమాలు అందించే విషయంలో మహిళలకే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నాం. మహిళలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తెచ్చాం. స్త్రీ శక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. దీపం పథకం అమలు చేస్తున్నాం. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలున్నా.. వారందరికీ రూ. 15 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. ప్రధాని సూపర్ జీఎస్టీ తెచ్చారు... ధరలు తగ్గించారు. దసరా, దీపావళి పండుగలను ఆనందంగా జరుపుకోవాలి. అభివృద్ధితో ఉద్యోగాలు వస్తాయి... ఆదాయం పెరుగుతుంది.. సంక్షేమం సజావుగా సాగించవచ్చు." అని చంద్రబాబు అన్నారు.విద్యా రంగాన్ని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు. తొలిసారిగా సీఎం అయినప్పటి నుంచి విద్య పైనే ఎక్కువ శ్రద్ధ పెట్టాను. ఐటీ చదవమని ఆ రోజుల్లో చాలా మందికి చెప్పాను... కొందరు నా మాటపై నమ్మకంతో పట్టణాలకు వచ్చి చదువుకున్నారు. ఆరోజు చక్కగా చదువుకున్న వారు... ఇప్పుడు విదేశాలకు వెళ్లారు.. బాగా స్థిరపడ్డారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రులందరూ కలిసి ఎంత మంది టీచర్లను నియమించారో... నేను ఒక్కడినే అంత మంది టీచర్లను నియమించాను. ఇదీ నేను విద్యా రంగానికి ఇచ్చే ప్రాధాన్యత. విద్యా రంగాన్ని నేను ఎప్పుడూ అశ్రద్ధ చేయలేదు.. నిర్లక్ష్యం చూపలేదు. టీచర్లుగా బాధ్యతలు తీసుకున్న మీరంతా బాగా పని చేయాలి... మంచి పేరు తీసుకురావాలి. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేలా టీచర్లంతా పని చేయాలి. విద్యా రంగంలో సంస్కరణలు తెస్తున్నాం... సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. పేరెంట్టీచర్ మీటింగులు నిర్వహిస్తున్నాం. మన బడిమన భవిష్యత్ పేరుతో మౌళిక సదుపాయాల కల్పన చేపడుతున్నాం. టీచర్ల బదిలీల చట్టంతో పారదర్శకంగా ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా టీచర్ల బదిలీలు పూర్తి చేశాం. నారా లోకేష్ నో బ్యాగ్ డే విధానం తెచ్చారు... ఇది వినూత్నంగా ఉంది. స్కూళ్లు తెరిచేలోగానే స్కూల్ కిట్లు, పుస్తకాలు ఇచ్చాం." అని ముఖ్యమంత్రి చెప్పారు.విలువలతో కూడిన విద్యను అందించేలా టీచర్లంతా పని చేయాలి. పిల్లల్లో నైతిక విలువలను పెంచేలా టీచర్లు పాఠాలు చెప్పాలి. పిల్లల్లో నైపుణ్యాలు పెంచే బాధ్యత టీచర్లు తీసుకోవాలి. భవిష్యత్తులో విద్యా రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయోననేది టీచర్లు ఊహించగలగాలి. మారిన పరిస్థితులకు అనుగుణంగా టీచర్లు అప్డేట్ అవుతూ ఉండాలి. నేను నిత్య విద్యార్థిని... కొత్త విషయాలు నేర్చుకుంటాను.. ప్రజలకు ఉపయోగపడే అంశాలు ఉంటే వాటిని అమలు చేస్తాను. కూటమి ప్రభుత్వం వచ్చాకే విద్యా వ్యవస్థలో మార్పులు వచ్చాయి. నో అడ్మిషన్లు బోర్డులు పెట్టే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలను తెచ్చారు... ఇది మరింతగా పెరగాలి. విద్యా శాఖ కఠినంగా ఉంటుందని చెప్పాను.. అయినా లోకేష్ ఛాలెంజ్ గా తీసుకున్నారు. ప్రాథమిక విద్య బాగుంటే ఉన్నత చదువులు అద్భుతంగా ఉంటాయి.. దీంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుంది." అని సిఎం వివరించారు.

ఏపీలో ఓ చేతకాని పక్షం ఉంది. ఆ చేతకాని పక్షం మంచి చేయదు. మంచి జరుగుతుంటే ఓర్వలేదు. డీఎస్సీని అడ్డుకునేందుకు 106 కేసులు వేశారు. కానీ ఇబ్బందులను అధిగమించి డీఎస్సీ నిర్వహించారు. పోస్టింగుల కోసం పైరవీలు చేసే పరిస్థితి గతంలో ఉండేది. కానీ టిడిపి ప్రభుత్వంలో ఎప్పుడూ ప్రతిభ ఆధారంగానే పోస్టింగులు ఇచ్చాం. 201924 మధ్య కాలం విద్యా వ్యవస్థకు ఓ శాపం. 10 లక్షల మంది పిల్లలు గత పాలకుల హయాంలో ప్రభుత్వ స్కూళ్ల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోయారు. ఏపీ విద్యా రంగాన్ని 19వ స్థానానికి దిగజార్చారు. ఇంగ్లీష్ మీడియం పేరుతో ప్రాథమిక విద్యా వ్యవస్థను నాశనం చేశారు. తెలుగు మీడియంను రద్దు చేశారు. ఇంగ్లీష్ మీడియం అంటూ కొంద రిని రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. రాజకీయాల కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారు." అని ముఖ్యమంత్రి విమర్శించారు.

గతంలో జరిగిన కార్యక్రమాలన్నింటికంటే భిన్నంగా జరిగిన ఈ సభలో కొత్తగా నియమితులైన టీచర్లతో సిఎం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తనను రాజకీయాల్లో ప్రోత్సహించిన ఎకనామిక్స్ ప్రొఫెసర్ డీఎల్ నారాయణను ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. పిల్లలను ప్రోత్సహిస్తే.. ఎంతటి కష్టమైన పనిని అయినా... సులభంగా సాధిస్తారని సిఎం చెప్పారు.

# సిబిఎన్ అంటే డీఎస్సీ, డీఎస్సీ అంటే సిబిన్

## మెగా డీఎస్సీ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో మంత్రి లోకేష్

**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** మెగా డీఎస్సీ నియామక పత్రాల అందజేత కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. సుమారు 15,941 మంది విజేతలకు నియామక పత్రాలు అందజేసిన ఈ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ మెగా డీఎస్సీని మెగా హిట్గా నిలిపిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. డీఎస్సీపై 106 కేసులు వేశారు. అయినా కేవలం 150 రోజుల్లోనే నియామక పత్రాలు అందించగలిగాం. ఇది కూటమి ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం" అని లోకేశ్ అన్నారు. ప్రతీ ఏటా డీఎస్సీ తప్పనిసరిగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. నవంబర్లో టెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్లో 15 డీఎస్సీలు జరిగితే అందులో 14 టిడిపి హయాంలోనే జరిగాయి. ఇప్పటివరకు 2 లక్షల మందికి పైగా టీచర్లను నియమించిన ఘనత మా పార్టీదే. అందుకే సిబిఎన్ అంటే డీఎస్సీ, డీఎస్సీ అంటే సిబిఎన్" అని లోకేష్ వ్యాఖ్యానించారు. యువగళం పాదయాత్ర సమయంలో నిరుద్యోగ యువతతో కలిసినప్పుడు డీఎస్సీ హామీ ఇచ్చామని, అధికారంలోకి వచ్చిన వెంటనే సిఎం చంద్రబాబు మొదటి సంతకం మెగా డీఎస్సీపై చేశారని గుర్తు చేశారు. మన దేశంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి, ఫిన్లాండ్, సింగపూర్ వంటి దేశాలకు పంపి వారి విద్యా విధానాలను అధ్యయనం చేయించేలా సిఎం గారిని కోరాను. ప్రపంచానికి ఆదర్శంగా నిలిచేలా ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్ను చూపిద్దాం" అని తెలిపారు. మెగా డీఎస్సీ విజయవంతం కావడానికి అధికారులు, ఉపాధ్యాయులు, మా టీమ్ అందరూ కష్టపడ్డారు. అందుకే ఇది మెగా హిట్ అయ్యింది. గత అయిదేళ్లలో ఒక్క టీచర్ని కూడా నియమించకుండా నిరుద్యోగుల మనోభావాలను వైఎస్సార్సీపీ దెబ్బతీసింది, కూటమి ఇచ్చిన హామీని నెరవేర్చింది" అని తెలిపారు. అంతకుమందు ఉపాధ్యాయులతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో చంద్రబాబుతో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా కొత్తగా నియామక పత్రాలు పొందిన టీచర్లతో ముఖాముఖి నిర్వహించారు. "రాష్ట్రంలో ఇప్పటివరకు ఎంతమంది ముఖ్యమంత్రులు ఉన్నా, ఇంతమంది టీచర్లను నియమించింది నేనే. విద్యా రంగాన్ని ఎప్పటికీ నిర్లక్ష్యం చేయలేదు" అని సిఎం స్పష్టం చేశారు. మొదటి సూపర్ సిక్స్లో భాగంగా యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పాన్ని గుర్తుచేశారు.

# డిజిటల్బుక్ చూపిస్తాం

>> ఉపయోగపడే వైద్య కళాశాలలకు రూ.5వేల కోట్లు పెట్టేందుకు చంద్రబాబు తన దగ్గర డబ్బు లేదంటున్నారు'అని జగన్ దుయ్యబట్టారు. ఏడాదిన్నరలోనే ప్రజా వ్యతిరేకతను ఈ స్థాయిలో కూడగట్టుకున్న చంద్రబాబుకు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదని,ఎన్నికలు సజావుగా జరిగితే డిపాజిట్లు కూడా రావని ఆయనకు తెలుసని వ్యాఖ్యానించారు. అందువల్లే ఎన్నికలను సజావుగా జరగనివ్వరని,కాబట్టి మీరంతా గట్టిగా నిలబడాలని పార్టీ నేతలకు సూచించారు. నియోజక వర్గ,గ్రామస్థాయి వరకు పార్టీ అనుబంధ విభాగాల కమిటీలను నియమించి,వాటిలో సభ్యులందరికీ సంక్రాంతి నుంచి గుర్తింపుకార్డులు ఇస్తామన్నారు. అధికారంలోకి రాగానే తొలుత వారందరికీ మంచి చేస్తామని జగన్ వెల్లడించారు. అన్ని స్థాయిల్లోనూ పార్టీని బలోపేతం చేయాలని, కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. సంక్రాంతి నాటికి పార్టీ ఐడి కార్డు అందరికీ అందిస్తామని చెప్పారు. పార్టీలో తన హోదా గురించి ప్రతి కార్యకర్తా గర్వంగా చెప్పుకునేలా చేస్తామని అన్నారు. కార్యకర్తలందరి డేటా తన వద్ద ఉందని, పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వాళ్లకు మంచి చేస్తామని, అందరికీ మేలు జరుగుతుందని అన్నారు. కష్టసమయాల్లో కార్యకర్తలు పార్టీని భుజాన వేసుకున్నారని వివరించారు. అలాంటి వారి గుర్తింపు కోసమే ఐడి కార్డులు ఇస్తున్నామని చెప్పారు. ప్రతి అభ్యర్థి గెలవాలన్న ధ్యేయంతో అందరూ పనిచేయాలని సూచించారు. అన్యాయాలను రికార్డు చేసేందుకు వైఎస్సార్సీ డిజిటల్ బుక్ అందుబాటులోకి వచ్చిందని వివరించారు. పోర్టల్, ఐవిఆర్ఎస్ పద్ధతిలో ఫిర్యాదు చేయొచ్చని, లేదా 040-49171718 నెంబరు ద్వారా రికార్డు చేయొచ్చని పేర్కొన్నారు. వైఎస్సార్సీ అధికారంలోకి రాగానే ఫిర్యాదులపై విచారించి చట్ట ప్రకారం కారకులను శిక్షిస్తామని, బాధ్యులు ఎక్కడున్నా వదిలిపెట్టబోమని, రిటైర్ అయినా రప్పిస్తామని హెచ్చరించారు. రెడ్బుక్ అనేవారికి డిజిటల్ బుక్ ఎలా ఉంటుందో చూపిస్తామని తెలిపారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగుతాయని, బుద్ధి జ్ఞానం ఉంటే గవర్నమెంటు కళాశాలలను ప్రైవేటీకరిస్తారా? అని ప్రశ్నించారు. అమరావతిలో మొదటిదశ మౌలిక సదుపాయాలకు రూ.లక్ష కోట్లు ఖర్చవుతుందని చంద్రబాబు చెప్పారని, రెండోదశ మౌలిక సదుపాయాలకు మరో రూ.లక్ష కోట్లు ఖర్చవుతుందని అన్నారు. డబ్బులు లేకపోయినా రూ.లక్షల కోట్లు ఖర్చు చేస్తామని ప్రచారం చేస్తూ వెనుకబడిన ప్రాంతాలకు అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. అదే సమయంలో మెడికల్ కళాశాలలకు రూ.5 వేల కోట్ల ఖర్చు చేయలేమని అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వారం - వర్జ్యం

26-09-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
చవితి ఉ.9.33
విశాఖ రా.10.09
వర్జ్యం : రా.2.38-4.26
దు.ఉ.8.23-9.11, మ.12.24-1.12
శుభసమయం : ఉ.6.30-7.15, సా.6.30-7.15
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** సుదూర ప్రాంతాలలోని మీ ఆత్మీయుల సహాయసహకారాలు అందుకుంటారు.

**వృషభం:** కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకొని పొదుపు పథకాలపై దృష్టి సారిస్తారు.

**మిథునం:** విమర్శలను లెక్క చేయక మీ ఆలోచనలకు రూపకల్పన చేస్తారు.

**కర్కాటకం:** జీవిత భాగస్వామితో సంయమనం పాటించడం వలన లాభ పడుతారు. ఫలితాలు కూడా లాభసాటిగానే ఉంటాయి.

**సింహం:** చేపట్టిన వ్యవహారాలలో నిదానం అవసరం. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

**కన్య :** పెద్దలతో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించండి. వివాహ యత్నాలు ఫలిస్తాయి.

**తుల :** ఉద్యోగులు అదనపు బాధ్యతలు మోయాల్సి ఉంటుంది. వాహనసౌఖ్యం పొందుతారు.

**వృశ్చికం:** కుటుంబసభ్యులతో కలిసి శుభకార్యాలలో పాల్గొంటారు. వస్తు, వస్త్రాల లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** దూరపు బంధువుల రాక ఆనందం కలిగిస్తుంది. కళలు, రాజకీయ రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు వుంటాయి.

**మకరం:** నూతన పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది. అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి.

**కుంభం:** పాత మిత్రుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**మీనం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జగన్ హయాంలో సినీ పరిశ్రమకు అవమానం

## ఎవరు మాట్లాడారు?: ఎమ్మెల్యే బాలకృష్ణ



**విజయవాడ,సెప్టెంబరు 25.ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ హయాంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగితే గట్టిగా ఎవ్వరూ అడగలేదని అసెంబ్లీలో ఎమ్మెల్యే, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యానించారు.గత ప్రభుత్వం నుంచి తనకు ఆహ్వానం వచ్చినా తాను పట్టించుకోలేదన్నారు. అప్పట్లో సంస్కారం లేని వ్యక్తుల గురించి ప్రత్యేకంగా వివరించాల్సిన పని లేదన్నారు. అసెంబ్లీలో గురువారం హిందూపురం శాసన సభ్యుడు బాలకృష్ణ జగన్ ప్రభుత్వంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగిందంటూ సభలో ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి బాలకృష్ణ ఆవేశంగా ప్రసంగించారు. ఆ రోజు సినీ ప్రముఖులను జగన్ కలిసేందుకు ఇష్టపడకపోతే.. చిరంజీవి గట్టిగా ఆడిగాక జగన్ సినీ ప్రముఖులను కలిశారన్న కామినేని వ్యాఖ్యలతో బాలయ్య ఏకీభవించలేదు. కామినేని మాటలకు అభ్యంతరం వ్యక్తం చేసిన బాలకృష్ణ.. ఆ రోజు గట్టిగా అడిగిన వారెవ్వరూ లేరని సభకు స్పష్టం చేశారు. ఆ సైకోని కలిసేందుకు తనకు ఆహ్వానం వచ్చినా వెళ్లలేదన్న విషయాన్ని బాలకృష్ణ గుర్తు చేశారు. చిరంజీవిని అవమానించారని అనడం వరకూ వాస్తవమేనన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్లో నా పేరు తొమ్మిదో స్థానంలో ముద్రించారు. అది చూసిన వెంటనే నేను అభ్యంతరం వ్యక్తం చేశాను. ఎవరు ఈ విధంగా రాశారో కూడా ప్రశ్నించాను. ఏ తప్పు జరుగుతున్నా, అసెంబ్లీకి స్పష్టత ఇవ్వాలనే నేను స్పందించాను" అని తెలిపారు. అసెంబ్లీలో తన వ్యాఖ్యలను అపార్థం చేసుకోకూడదనే ఉద్దేశంతో ఏదైనా తప్పుగా మాట్లాడి ఉంటే క్షమించండి. నా ఉద్దేశం స్పష్టత ఇవ్వడం మాత్రమే" అని బాలకృష్ణ సభను కోరారు. ఈ వ్యాఖ్యలతో అసెంబ్లీలో వాతావరణం కాసేపు వేడెక్కింది. సినీ రంగానికి చెందిన సమస్యలను ఎప్పుడూ ముందుకు తెస్తానని ఆయన చెప్పకనే చెప్పారు. మొత్తం మీద, జగన్ పాలనలో సినీ ప్రముఖులకు జరిగిన అవమానం అసెంబ్లీలో మళ్లీ చర్చనీయాంశమైంది.

# తిరుమల సమాచారం

## భక్తులకు మరింత అదనపు వసతి సంతోషం

### సాంకేతికతతో క్యూలైన్లనిర్వహణ అభినందనీయం

వెంకటాద్రినిలయం, ఐసిసి కేంద్రం ప్రారంభోత్సవంలో ఉపరాష్ట్రపతి, సిఎం



**తిరుమల, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనంమ కోసం ప్రపంచ నలుమూలల నుండి విచ్చేస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపవుతున్న సమయంలో టిటిడి అధికారులు భక్తులకు మరింత అదనపు వసతి కల్పించడం సంతోషనీయమని ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. 102కోట్లతో అధునాతన సదుపాయాలతో నిర్మించిన పిఎసి 5(వెంకటాద్రినిలయం)ను గురువారం ఉదయం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, రాష్ట్రమంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, టిటిడి ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్‌తో కలసి ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి ఎలాంటి ముందస్తు బుకింగ్ లేకుండా తిరుమలకు వచ్చిన భక్తులకు ఇక్కడ వసతి కల్పిస్తారన్నారు. ఒకేసారి నాలుగువేలమంది భక్తులకు ఉచిత సౌకర్యం కల్పిస్తారు. 16 డార్మిటరీలు, 2,400 లాకర్లు, 24గంటలూ వేడినీటి సదుపాయం తదితర సౌకర్యాలతో యాత్రికుల వసతిసముదాయం ఉందన్నారు.

1,400మంది భక్తులకు ఒకేసారి అన్నప్రసాదాలు వడ్డించే రెండు హాళ్ళు ,కల్యాణకట్ట సదుపాయం కల్పించారన్నారు. వసతి గృహం బుకింగ్ కౌంటర్‌లోకి వెళ్ళిన ఉపరాష్ట్రపతి, సిఎం అక్కడే ఓ భక్తురాలికి తొలి వసతి బుకింగ్ టోకెన్‌ను అందించారు. ఈ ప్రాంగణంలోనే ఏర్పాటుచేసిన వ్యర్థాల నుండి డబ్బువచ్చే యంత్రాన్ని వారిరువురూ పరిశీలించారు. టిటిడి ఏర్పాటుచేసిన విధానం బావుందని ఉపరాష్ట్రపతి అభినందించారు. తిరుమల పోటులోనూ సాంకేతిక ఆధారిత యంత్రాలు అందుబాటులోకి రావడంతో భక్తులకు నాణ్యత ప్రసాదాలు తక్కువ సమయంలో ఎక్కువ ప్రసాదాన్ని సిద్దం చేసే వీలుకలిగిందన్నారు.

# గత ప్రభుత్వం పోలీసులను అతిగా ఉపయోగించింది

- రాష్ట్రంలో నేరాలు 16 శాతం మేరకు తగ్గాయి
- రాజకీయ ముసుగులో ఉన్న నేరగాళ్లు సోషల్ మీడియాలో రెచ్చిపోతున్నారు

**హోం మంత్రి అనిత**

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసులను గత ప్రభుత్వ హయంలో అతిగా ఉపయోగించండం జరిగిందని హోం మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు.వారి దుర్మార్గ విధానాల కారణంగా నిదర్శనంగానే జగన్ మోహన్ రెడ్డి 151 నుంచి 11 సీట్లకు పడిపోయారని అన్నారు. వైనాట్ 175 అన్న వారికి ప్రతిపక్ష హోదాకు ప్రజలు ఇవ్వలేదన్నారు.రాజకీయ ముసుగులో ఉన్న నేరగాళ్లు సోషల్ మీడియాలో రెచ్చిపోతున్నారని, వారి ఉన్మాదం పరిశ్రమల అభివృద్ధికే అడ్డంకిగా మారిందన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం పట్ల విద్వేష ప్రచారం జరుగుతోందని, కొందరు కులపేర్లు మార్చుకుని అసభ్య పోస్టులు పెడుతున్నారని తెలిపారు. పవన్ కళ్యాణ్ కుమార్తెపైనా అసభ్యంగా మాట్లాడటం దారుణమని చెప్పారు. ఈ తరహా సోషల్ మీడియా నేరాలను అరికట్టేందుకు చట్టాల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని హోం మంత్రి హితవు పలికారు. ఆర్థిక నేరాలు, డిజిటల్ నేరాల నియంత్రణకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హోం మంత్రి స్పష్టం చేశారు. ఏపీ శాసనసభలో శాంతిభద్రతలపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్‌తో పాటు పలువురుపైనా పోలీసులను ప్రయోగించారని గుర్తుచేశారు. చాలా మందికి తాము ఎందుకు జైలుకు వెళుతున్నామో కూడా తెలియని పరిస్థితి అప్పట్లో ఉండేదన్నారు. శాంతిభద్రతలను కాపాడడానికి ఎంతో ప్రయత్నించామని... ఈ ఏడాది రాష్ట్రంలో 16 శాతం నేరాలు తగ్గాయని వెల్లడించారు. బలహీన వర్గాలు, మహిళలపై నేరాల సంఖ్య రాష్ట్రంలో తగ్గిందని సభకు తెలియజేశారు. విపరీతంగా గంజాయి పెరిగిపోయిందని.. గతంలో గంజాయి ఎక్కడ దొరికినా దాని మూలాలు రాష్ట్రంలోనే ఉండేవని.. చివరకు స్కూళు బ్యాగుల్లోకి కూడా గంజాయి చేరిపోయిందన్నారు. గత అయిదేళ్ల ప్రభుత్వంలో నిఘా విఫలం అయ్యిందని చెప్పడానికి కారణం గంజాయి విపరీతంగా పెరిగిపోవడమని వెల్లడించారు. లిక్కర్ రేటు పెరిగిపోవడంతో గంజాయిని చాలా మంది మత్తు కోసం ఆశ్రయించారని హోంమంత్రి తెలిపారు. సెబ్‌ను రద్దు చేసి ఈగల్ అనే వ్యవస్థను ఏర్పాటు చేసి ఐపీఎస్ అధికారితో పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు. ఈరోజు గాంజా కల్టివేషన్ రాష్ట్రంలో జీరోకి చేరిందని పేర్కొన్నారు. జనవరి 1 నుంచి ఈరోజు వరకు 32 వేల కేజీల గాంజాను సీజ్ చేశామని సభలో వెల్లడించారు.



శాసనసభలో మంత్రి అనిత

మెడికల్ షాపులలో డ్రగ్స్ కు స బంది. ం చి స వి దొ ర ుకు తు న్నా య ని సభ్యులు తమ దృష్టికి తెచ్చారని.. దీనికి వ్యతిరేకంగా ఆపరేషన్ గరుడా, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ అని నడిపామని తెలిపారు. 40 వేల బడ్డీలపై రైడ్ చేశామని... ఆపరేషన్ చైతన్య, సంకల్పలను పాఠశాలల్లో నిర్వహిస్తున్నామన్నారు. గత అయిదేళ్ల మహిళల క్యారెక్టర్‌ను దిగజార్చి మాట్లాడారని మండిపడ్డారు. ఉమెన్, ఛైల్డ్ సేఫ్టీకి ఒక మహిళా ఐపీఎస్‌ను పెట్టి శక్తి యాప్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. ఒక అమ్మాయి..

ఇబ్బందుల వల్ల రైలు పట్టాలవైపు వెళుతుంటే అది చూసిన వారు శక్తి బృందానికి సమాచారం ఇచ్చారని.. ఆ బృందం వెళ్లి ఆ అమ్మాయిని రక్షిస్తే ఆమె ఇప్పుడు డీఎస్సీ రాసి ఉద్యోగం సాధించారని హోంమంత్రి అనిత తెలియజేశారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని హోం మంత్రి తెలిపారు.

## వీణాపాణిగా హంసవాహనంపై మలయప్ప



**తిరుమల,సెప్టెంబర్ 25 ప్రభాత వార్తప్రతి నిధి:** శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం రాత్రి మలయప్పస్వామి వీణాపాణిగా భక్తులకు దర్శనమిచ్చాడు. సరస్వతీదేవి అలంకారంలో స్వామి వారిని విశేషాభరణాలతో తీర్చిదిద్దిన ఆలయ అర్చకులు సాయంత్రం వాహనమండపం వద్దకు వేంచేపు చేశారు. అక్కడ హంసవాహనంపై మలయప్పకు కర్పూరహారతులిచ్చారు. వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ టిటిడి ఈఓ బోర్డుసభ్యులు, సివిఎస్ఓ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## మొహిత్ ముందస్తు బెయిల్ రద్దు చేయండి

**'తుడా' ఛైర్మన్‌గా అధికార దుర్వినియోగం:**

**హైకోర్టుకు వివరించిన సిఐడి**

**ఆయన్ని కస్టడీలోకి తీసుకుని విచారిస్తామని వెల్లడి**

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం ముడుపుల సొమ్మును తరలించడానికి తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా) వాహనాన్ని వినియోగించి,ఆ సంస్థ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీఐడీ ఏపీ హైకోర్టుకు వివరించింది. సీఐడి తరపున హైకోర్టులో వాదనలు వినిపించారు. మార్చి 3,5 తేదీలలో వాహనం తిరుపతి పరిసరాల్లో తిరిగినట్లు లాగ్‌బుక్‌లో నమోదు చేశారని, వాస్తవానికి ఆ రోజుల్లో వాహనం హైదరాబాద్ వెళ్ళినటువంటి టోల్‌ప్లాజా సీసీ కెమేరాల్లో నమోదైందని చెప్పారు. వాస్తవానికి ఆ రోజుల్లో వాహనం హైదరాబాద్ వెళ్ళినట్లు టోల్‌ప్లాజా సీసీ కెమేరాల్లో నమోదైందని చెప్పారు. మద్యం ముడుపుల సొమ్మును తుడాకు సంబంధించి అధికార వాహనంలోఓ తరలించినట్లు గన్‌మెన్ మరికొందరు వాంగ్మూలం ఇచ్చారన్నారు. మోహిత్‌రెడ్డిపై పలు కేసులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారన్నారు. చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆయన కుటుంబ సభ్యులకు చెందిన కంపెనీలకు 2022 నుంచి భారీగా సొమ్ము చేరిందన్నారు. సొమ్ము లావాదేవీలపై మోహిత్‌రెడ్డిని కస్టడీలోకి తీసుకొని విచారించాల్సిన అవసరం ఉందని, ముందస్తు బెయిలు పిటీషన్‌ను కొట్టేయాలనికోరారు.

## కృత్రిమ మేధస్సుసాంకేతికతతో గంటకు 5,500మంది భక్తులకు దర్శనం

- క్యూలైన్ల నిర్వహణ ఐసిసి కేంద్రం ప్రారంభంలో సిఎం చంద్రబాబు



**తిరుమల,సెప్టెంబర్ 25ప్రభాత వార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వేచివుండే సమయం తగ్గించేలా అత్యుత్తమ విధానాన్ని టిటిడి అనుసరించడం మంచిదని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు. దీనివల్ల గంటకు 5,500 మంది భక్తులకు స్వామివారి దర్శనం చేయించే అవకాశం కలుగుతుందన్నారు. ఇప్పుడు నాలుగువేలమంది భక్తులకు దర్శనం చేయిస్తున్న టిటిడి అధికారులు ఇకపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం రెడీ అనలటిక్స్,మెషిన్ లర్నింగ్ సాయంతో స్వామి దర్శనం కోసం నిరీక్షణలో ఎంతమంది భక్తులు ఉన్నారో గుర్తించి,అందుకు అనుగుణంగా క్యూలైన్ నిర్వహణ చేపడతారన్నారు. తిరుమలలోని వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ లో ఏర్పాటుచేసిన ఏఐ సాంకేతికత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని గురువారం ఉదయం ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్,టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, బోర్డు సభ్యులు, మంత్రి నారాలోకేశ్,ఆనంరామనారాయణరెడ్డితో కలసి సిఎం చంద్రబాబునాయుడు ప్రారంభించారు.

ఈ సెంటర్‌ను ఆయన పరిశీలించి సాంకేతిక నిపుణులతో మాట్లాడారు. తిరుమలకొండపైకి నిషేదిత వస్తువులు తీసుకురాకుండా కూడా ఈ కమాండ్ కంట్రోల్ కేంద్రం నుండి నిశితంగా గమనించడం జరుగుతుందని నిపుణులు సిఎంకు వివరించారు. పవిత్రత,ఆధ్యాత్మికతకు ప్రాధాన్యతనిచ్చేలా ఈ కేంద్రం చక్కగా సేవలందించాలని సిఎం చంద్రబాబు సూచించారు.

# చిన్నశేషునిపై గురువాయూరు శ్రీకృష్ణుడు

**తిరుమల,సెప్టెంబర్ 25 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు గురువారం ఉదయం మలయప్పస్వామి గురువాయూరు శ్రీకృష్ణుడుగా భక్తులకు అభయమిచ్చాడు. చేతిలో బంగారుపిల్లనగ్రోవి ,మరోచేతిలో బంగారు వెన్నగిన్నె, తలపై నెమలిపింఛం ధరించి మలయప్ప స్వామి ఐదుతలల చిన్నశేషునిపై ఆలయ మాడవీదుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చాడు. ఎల్లప్పుడూ శేషునిమీద శయనించే స్వామి మళ్లీ ప్రీతితో రెండవసారి శేషవాహనంపై దర్శనమివ్వడం సంప్రదాయం. ఉదయం 8గంటలకు నిత్యకైంకర్యాలు ముగించుకుని వాహనమండపంవద్ద ఐదుతలల చిన్నశేషవాహనంపై వేంచేపుచేసిన శ్రీమలయప్ప ప్రత్యేక పూజలందుకుని అక్కడ నుండి భక్తులకు అభయమిచ్చేందుకు ముందుకు సాగారు. చిన్నశేష వాహనం వాసుకిగా భావిస్తారు. వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. శేషవాహనాన్ని దర్శిస్తే దుష్టశక్తుల వల్ల కలిగే దుష్ఫలితాలు తొలగి భక్తులకు కుండలినీయోగ సిద్ధించి సుఖశాంతులతో ఆనంద పరవశులవుతారని విశ్వాసం.

**- ఉపరాష్ట్రపతి,సిఎం చిన్నశేషవాహనంలో:** తిరుమల పర్యటనలోనే ఉన్న భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబునాయుడు గురువారం ఉదయం చిన్నశేషవాహనసేవలో పాల్గొన్నారు. ఆలయం ముందు స్వామివారి ఆశీస్సులందుకుని పరవశుల య్యారు. ఆలయం ముందు నిరీక్షిస్తున్న భక్తులకు చంద్రబాబునాయుడు అభివాదం తెలియజేశారు. ఈ వాహన సేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఉపరాష్ట్రపతి రాదాకృష్ణన్ దంపతులు, సిఎం చంద్రబాబునాయుడు,



టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, బోర్డు సభ్యులు, సివిఎస్ఓ మురళీకృష్ణ,ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## కాత్యాయని మహామాయే! నవరాత్రి వేడుకల్లో దుర్గామాతకు పూజలు



**తిరుపతి,సెప్టెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** మొగలిచెర్ల అవధూత దత్తాత్రేయ మందిరంలో దేవీ నవరాత్రి మహోత్సవాల్లో గురువారం ఉదయం దుర్గామాతను కాత్యాయని దేవి అలంకారంలో భక్తులకు దర్శనం కల్పించారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ నిర్వాహకులు, అర్చకులు వ్యవస్థాపక ధర్మకర్త పవనినాగేంద్రప్రసాద్ ,పవని విష్ణుకౌశిక్ అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## స్వామి సేవలో రెండవరోజు సిఎం చంద్రబాబు



**తిరుమల, సెప్టెంబర్ 25 ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామిని గురువారం ఉదయం మరోసారి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దర్శించుకున్నారు. సాలకట్ల బ్రహ్మోత్స వాల్లో బుధవారం రాత్రి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి, తిరుమలేశుని ఆశీస్సులందుకున్నారు. గురువారం ఉదయం ఉపరాష్ట్రపతితో కలసి మరోసారి ఆయన శ్రీవారిని దర్శించుకుని, ఆనందంతో కనిపించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.ఛైర్మర్ బిఆర్‌నాయుడు ,ఈఓ సింఘాల్ శ్రీవారి తీర్థప్రసాదాలు ,స్వామివారి చిత్రపటం అందించారు. ఆలయం వెలుపల భక్తులకు నమస్కరిస్తూ అభివాదం చేశారు.

# సూపర్ 'సిక్స్' రగడ

- వైఎస్సార్సీ ఎమ్మెల్సీ వ్యాఖ్యలపై మండలిలో దుమారం
- సిఎంను కుప్పం ఎమ్మెల్యే అనడంపై టిడిపి సభ్యుల ఆగ్రహం
- వైఎస్సార్సీ సభ్యులు క్షమాపణ చెప్పాలని మంత్రుల డిమాండ్

**సచివాలయం,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త :** సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైసీపీ సభ్యుడు రమేష్ యాదవ్ ఆరోపణ చేశారు.ఛాలెంజ్‌పై చర్చించేందుకు కుప్పం ఎమ్మెల్యే సిద్ధమేనా అని సవాల్ విసిరారు.దీనితో కూటమి సభ్యులు వైసీపీ సభ్యుడు రమష్ యాదవ్ క్షమాపణలు చెప్పాలని టిడిపి ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. సీఎం గా ఉన్న చంద్రబాబును కుప్పం ఎమ్మెల్యేగా మాట్లాడటం సీఎంను అగౌరపరచడమేనని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు.విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ వైసీపీ సభ్యుడు రమేష్ యాదవ్ మాట్లాడిన మాటలను సమర్థించారుజగన్‌ను పులివెందుల ఎమ్మెల్యే అని అంటున్నారని,ఆయన మాజీ ముఖ్యమంత్రి అని టిడిపి సభ్యులకు తెలియదా అంటూ బొత్స పేర్కొన్నారు.గౌరవం అనేది ఇచ్చి పుచ్చుకోవాలని సూచించారు.బొత్స వ్యాఖ్యలేను మంత్రుల అభ్యంతరం వ్యక్తంచేశారు.మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వైసీపీ సభ్యుడు సీఎం చంద్రబాబును కప్పం ఎమ్మెల్యే అని సంబోధించారని రికార్డులు పరిశీలించి వైసీపీ సభ్యుడితో క్షమాపణలు చెపి ్పంచాలన్నారు.మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సభా నాయకుడని ఆ విషయాన్ని వైసీపీ సభ్యుల ఎలామరి ్చపోతారన్నారు.ఛైర్మన్ కొయ్యే మోషన్ రాజు రికార్డుల పరిశీల కోసం శాసనమండలి ని వాయిదా వేశారు.మండలి ఛైర్మన్ మాట్లాడుతూ సభ్యుడు రమేష్ యాదవ్ మాటలు అభ్యంతరకరంగా ఉన్నాయన్నారు.సభ్యుడు వ్యాఖ్యలను రికార్డుల నుండి తొలగిస్తామన్నారు.కొత్తగా వచ్చిన ఎమ్మెల్సీలకు శిక్షణ ఇప్పించే ఏర్పాట్లు చేస్తామన్నారు.సభా నియమాలు,నిబంధనలపై అవగాహన కల్పిస్తామన్నారు. భీమవరంలో అవగాహన సదస్సు పెడదామని మంత్రులు, సభ్యులు రావాలన్నారు.సభ్యులకు ఏదైనా తెలియకపోతే నేర్చుకోవడంలో తప్పులేదన్నారు.సభ్యులు గౌరవంగా వ్యవహరించాలని కోరారు.సూపర్ సిక్స్‌లపై లఘుచర్చ రేపటికి వాయిదా వేసారు.

# తమిళనాడుకు తరలిస్తున్న వంద కిలోల గంజాయి పట్టివేత

- మదురైకు అక్రమ రవాణా - శాంతిపురం వాసులు అరెస్ట్



తమిళనాడు పోలీసులకు పట్టుబడిన నిందితులు

**కుప్పం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** తమిళనాడు రాష్ట్రం మధురైకు అక్రమంగా వంద కిలోల గంజా యిని తరలి స్తున్న ముగ్గురు వ్యక్తులను తమిళ నాడు రా ష్ట్రం కృష్ణగిరి పోలీ సులు అరెస్ట్ చేశారు. తమిళనాడు పోలీసులకు పట్టుబడిన వారిలో ఇద్దరు శాంతిపురం మండల వాసులు మరో తమిళనాడు వ్యక్తి ఉన్నట్లు సమాచారం. తమిళ పోలీసులు నిందితులను అదుపులో తీసుకుని గంజాయి, వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీకి చెందిన వేణుగోపాల్ గంజాయి అక్రమ రవాణాకు పాల్పడేవాడన్నారు. ఇతనిపై ఇదివరకే ఒడిషా రాష్ట్రంలో కేసులు నమోదై జైలుకు సైతం వెళ్లి వచ్చాడన్నారు. మధురై నుంచి ఇతనికి వంద కిలోల గంజాయి ఆర్డర్ రావడంతో వేణుగోపాల్, కడపల్లికి చెందిన హరికృష్ణ, తమిళనాడుకు చెందిన వెల్లపాండి అనే ముగ్గురు ఓ టాటా సుమో వాహనంలో గంజాయి తరలిస్తూ మరో టువీలర్‌లో మధురైకు వెళ్తున్నట్లు తెలిపారు. మార్గమధ్యంలో తమిళనాడు రాష్ట్రంకృష్ణగిరి జిల్లాలోని మహరాజకడై ప్రాంతంలో కృష్ణగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. వంద కిలోల గంజాయితో పాటు సుమోవాహనం, టువీలర్‌ను తమిళనాడు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కాగా శాంతిపురం మండలం ఎద్దులపల్లికి చెందిన మరో వ్యక్తి సైతం గతకొన్ని నెలల క్రితం గంజాయి తరలిస్తూ ఒడిషా ప్రాంతంలో పోలీసులకు పట్టుబడినట్లు సమాచారం.

## చిలకలూరిపేట జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం తండ్రి కూతురు దుర్మరణం

**చిలకలూరిపేట,సెప్టెంబర్25,ప్రభాతవార్త:** మండలంలోని జాతీయ రహదారిపై తాతపూడి వద్ద బుధవారం ఆర్ధరాత్రి దాటిన తరువాత జరిగిన రోడ్డు ప్రమాదంలో తిరుపతికి చెందిన జనరల్ సర్జన్ డాక్టర్ కేదర వెంకటకిషోర్ (42) వారి కుమార్తె అశ్విత (7) మృతిచెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. డాక్టర్ కేదర వెంకటకిషోర్ తన భార్య డాక్టర్ అన్నాశ్వేత, కుమార్తె అశ్విత, మరో ముగ్గురు పిల్లలలో కలసి తిరుపతినుంచి గుంటూరుకు బుధవారం రాత్రి బయలుదేరారు. కాగా బుధవారం వేకువ ఝాముున సమయంలో తాతపూడి గ్రామం వద్ద కారు డివైడర్‌ను ఢీకొట్టిన సంఘటనలో డాక్టర్ వెంకట కిషోర్, ఆయన కుమార్తె అశ్విత సంఘటనా స్థలంలోనే మృతిచెందారు. ఈ ప్రమాదంలో కారు ముందుబాగం పూర్తిగా దెబ్బతిన్నది. కాగా కారులో ప్రయాణిస్తున్న వెంకటకిషోర్ భార్య డాక్టర్ అన్నాశ్వేత మరో ముగ్గురు పిల్లలకు గాయాలు అయ్యాయి.

## కమాండ్ కంట్రోల్ రూంను పరిశీలించిన డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 25,ప్రభాతవార్త** రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తా గురువారం ఆధునికంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా దసరా,విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాలకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమాండ్ కంట్రోల్ నుండి పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సిసి కెమేరాల ద్వారా బందోబస్తు ఏర్పాట్ల గురించి కొత్తగా ఎఐ ఆధారిత కెమేరాల ఏర్పాట్ల గురించి,రద్దీ పెరిగిన సమయంలో తీసుకునే చర్యల గురించి,హోల్డింగ్ ఏరియాల గురించి, ట్రాఫిక్,పార్కింగ్ ఏర్పాట్ల గురించి సిపి రాజశేఖరబాబు ఈ సందర్భంగా డిజిపి హరీష్‌కుమార్ గుప్తాకు వివరించారు. బందోబస్తు ఏర్పాట్లపై డిజిపి హరీష్‌కుమార్ గుప్తా సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తూ బందోబస్తు విధులు నిర్వహించే విధంగా చేయాలని సూచనలు చేశారు. దసరా,విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు.



డిజిపి హరీష్‌కుమార్ గుప్తాకు వివరిస్తున్న దృశ్యం


**AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)**
(CIN Number: U93000AP2015SGC105535), Email: ccdmc.amaravati@gmail.com, Website: https://adcl.in
54-15-1, Venkateswara Nagar, Ring Road, Vijayawada, NTR Dist, Andhra Pradesh-520008.

**E-PROCUREMENT TENDER NOTICE**
**No.09/HOD/UG&F/ADCL/2025-26, Dt. 22.09.2025**

| S.No | Name of the work | ECV |
|---|---|---|
| 1. | Greenery on the Central median of NH-16 - Kanaka Durgamma Varadhi – Peddakakani (20 kms) and one year maintenance. | Rs. 648.35 Lakh |

The above bid from Sl.No.1 can be downloaded on "ap e-procurement" portal from 26.09.2025 to 10.10.2025, 3.00 PM and due date for submission of Bid on 10.10.2025 up to 3.30 PM, bid opening is on 10.10.2025 @ 4.00 PM. Please refer to www.apeprocurement.gov.in for details. For any further clarifications contact Joint Director (i/c), ADCL Limited, Vijayawada, Mobile Number: 7095599512.

Sd/- Chairperson & Managing Director
ADCL, Vijayawada



**ZUARI FARMHUB LTD.**
Regd. Office: Jai Kisaan Bhawan, Zuarinagar, Goa - 403726, INDIA

**100% నీటిలో కరిగే ఎరువుల మిశ్రమాల నిలువ మరియు అమ్మకం గురించి సూచన**

సాధారణ ప్రజానీకానికి మేము సంతోషిస్తూ తెలుపుతున్నదేమనగా, వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా 24 అక్టోబర్ 2015 నాడు జారీచేసిన ఆర్డర్ నం.2900 (E) ప్రకారం మరియు దాని సవరణను రెఫర్ చేస్తూ జువారి ఫామ్ హబ్ (ZFL) వారు 100 శాతం నీటిలో కరిగిపోయే ఎరువుల మిశ్రమాల నిలువ ఇంకా అమ్మకం ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభిస్తున్నారు.

| | Grades | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | Specification / Composition | NPKSMg with Micronutrients 20:10:10:02:02 | NPK with Micronutrients 10:0:40 | NPKSMg with Micronutrients 16:08:16:02:02 | NPK 18:46:0 | NPK 05:55:17 | NPKS with Micronutrients 18:12:15:02 | NPKS with Micronutrients 12:06:28:05 | PK 00:40:40 | PK 00:48:47 | PK 00:42:47 with Micronutrients | NPK 0:09:46 | NPK with Micronutrients 10:09:16 | NPK 10:15:35 | NPK 7.5:32:32 |
| 1 | Moisture per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 2 | Total Nitrogen per cent by weight, minimum | 20.0 | 10.0 | 16.0 | 18.0 | 5.0 | 18.0 | 12.0 | - | - | - | - | 10.0 | 10.0 | 7.5 |
| 3 | Water soluble Phosphorous (as P2O5) per cent by weight, minimum | 10.0 | 0.0 | 8.0 | 46.0 | 55.0 | 12.0 | 6.0 | 40.0 | 48.0 | 42.0 | 9.0 | 9.0 | 15.0 | 32.0 |
| 4 | Water soluble Potassium (as K2O) per cent by weight, minimum | 10.0 | 40.0 | 16.0 | - | 17.0 | 15.0 | 28.0 | 40.0 | 47.0 | 47.0 | 46.0 | 16.0 | 35.0 | 32.0 |
| 5 | Sodium (as Nacl) per cent by weight on dry basis, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 6 | Matter insoluble in water per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 7 | Sulphur (as S) per cent by weight, minimum | 2.0 | - | 2.0 | - | - | 2.0 | 5.0 | - | - | - | - | 2.0 | - | - |
| 8 | Magnesium (as MgO) per cent by weight, minimum | 2.0 | - | 2.0 | - | - | - | - | - | - | - | - | 2.0 | - | - |
| 9 | Calcium (as CaO) per cent by weight, minimum | - | - | - | - | - | - | - | - | - | - | - | 2.0 | - | - |
| 10 | Zinc (as Zn) per cent by weight, minimum | 0.0 | - | - | - | - | 1.0 | - | - | - | - | - | - | - | - |
| 11 | Iron (as Fe) per cent by weight, minimum | - | - | - | - | - | - | - | - | - | 2.8 | - | - | - | - |
| 12 | Boron (as B) per cent by weight, minimum | 0.1 | 0.5 | 0.5 | - | - | 0.2 | 0.1 | - | - | - | - | 0.003 | - | - |
| 13 | Molybdenum (as Mo) per cent by weight, minimum | - | - | - | - | - | - | - | - | - | - | - | 0.001 | - | - |
| 14 | Total chloride (as Cl) per cent by weight on dry basis, max | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 |
| 15 | Lead (as Pb) per cent by weight, maximum | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 |
| 16 | Cadmium (as Cd) per cent by weight, maximum | 0.0025 | 0.0025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 |
| 17 | Arsenic (as As) per cent by weight, maximum | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 |

ఎవరు మహాబలశాలి అయినప్పటికీ, కోమల హృదయం కలిగి ఉంటాడో అతడే నిజమయిన మానవుడు, ధీరుడు.

- స్వామి వివేకానంద

# మిస్టరీగానే మిస్సింగ్ కేసులు!


దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్ కేసుల పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ కేసుల దర్యాప్తులో పోలీసులు అంతగా శ్రద్ధ చూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టం లేకపోవడం కూడా మరో కారణంగా చెబుతున్నారు. అదృశ్యమైనవారిలో అధిక సంఖ్యలో పిల్లలు, మహిళలు ఉండడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. గత మూడేళ్లలో పది లక్షలకుపైగా మహిళలు అదృశ్యమయ్యారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ఇటీవల రాజ్యసభలో వెల్లడించారు. జాతీయ నేరరికార్డుల బ్యూరో గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా మూడేళ్ల కాలంలో రెండు లక్షల అరవైఒక్కవేల మంది బాలికలు, మహిళలు అదృశ్యం కాగా తెలంగాణలో ముప్పైనాలుగు వేల నాలుగు వందల మహిళలు, ఎనిమిదివేల మంది బాలికలు అదృశ్యమైనట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇరవైరెండువేల రెండువందల మందికి పైగా మహిళలు, ఏడువేలతొమ్మిది వందల మంది బాలికలు అదృశ్యమయ్యారు. యేడాది యేడాదికి ఈ అదృశ్యాల సంఖ్య పెరిగిపోతున్నది. అయితే అదృశ్యమవుతున్నవారిలో అధికశాతం మంది తిరిగి ఇళ్లకు చేరుకుంటున్నారని, ఈ విషయం సంబంధిత వ్యక్తులు పోలీసులకు తెలియ చేయకపోవడంతో రికార్డుల పరంగా అదృశ్యాలు అలాగే మిగిలిపోతున్నాయని పోలీసు ఉన్నత వర్గాలు భావిస్తున్నాయి. అదృశ్యమైనవారిలో కొందరు చిన్నారులు అక్రమ రవాణా ముఠాకు చిక్కుతుండగా మరికొందరు వ్యభిచార కూపంలో మగ్గిపోతున్నారు. మధ్యప్రదేశ్‌లో అన్నిరాష్ట్రాల కంటే ఎక్కువగా మహిళలు అదృశ్యమైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. 2021నుంచి 2024వరకు ముప్పైఒక్క వేల మంది బాలికలు అదృశ్యమైనట్లు అధికారవర్గాలే వెల్లడించాయి. సగటున ఇరవైఎనిమిది మంది మహిళలు, ముగ్గురు బాలికలు రోజుకు అదృశ్యమవుతున్నట్లు ఆ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అదృశ్యమైన కేసులను ఛేధించడంలో పోలీసులు అంత శ్రద్ధచూపడం లేదనే వాదనలకు జరుగుతున్న సంఘటనలు బలం చేకూరుస్తున్నాయి. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న దేశంలోని అనేక న్యాయస్థానాలు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. కోర్టులు జోక్యంచేసుకున్నప్పుడు పోలీసులు ఆగమేఘాలపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయించి తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సంఘటనలు కూడా ఉన్నాయి. గత యేడాది కాకినాడ జిల్లాలో ఒక బాలిక అదృశ్యమైంది. ఆమె కుటుంబ సభ్యులు ఎందరి చుట్టూ తిరిగినా, ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండాపోయింది. ఈ విషయం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి రావడంతో ఆయన సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో హుటాహుటిన ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి దర్యాప్తు చేయడంతో ఆ అమాయక బాలిక జమ్మూలోఉన్నట్లు పోలీసులు గుర్తించి తీసుకువచ్చారు. దీంతో న్యాయస్థానాలైనా, లేక అధికారంలో ఉన్న పెద్దలైనా పట్టించుకుంటే తప్ప ఫలితం ఉండదనే విశ్వాసం సామాన్యుల్లో రానురాను పెరిగిపోతున్నది. అయితే పోలీసులు ఇటీవల తీసుకుంటున్న చర్యలుసాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అదృశ్యమైన కొన్ని గంటల్లోనే నిందితులను అదుపులోకి తీసుకొని బాలబాలికలను విడిపిస్తున్న సంఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. అపహరిస్తున్న నిందితులపై పటిష్టమైన చర్యలు తీసుకొని మళ్లీమళ్లీ అలాంటి కిడ్నాప్‌లకు పాల్పడకుండా చర్యలు తీసుకోలేకపోతున్నారు. కోటి ఆశలతో అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న చిన్నారులు ఆకస్మికంగా అదృశ్యమైతే కన్నవారికి క్షోభ మాటలకు అందదు. అలాగే ఇంటి ఇల్లాలు మిస్స్ అయితే ఆ కుటుంబంఅంతా ఎంతటి దుఃఖ సముద్రంలో మునిగిపోతుందో వేరే చెప్పక్కర్లేదు. తమ బిడ్డలు,కుటుంబ సభ్యులు ఎక్కడ ఎటువంటి అవస్థలు పడుతున్నారనే ఆందోళన వారిని నిరంతరం కలచివేస్తున్నది. దేశవ్యాప్తంగా ఎన్ని లక్షల కుటుంబాలు కళ్లల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నాయో చెప్పలేం. అనారోగ్యంతోనో, ప్రమాదంలోనో ఇతర కారణాలతో మరణిస్తే బాధ ఉంటుంది. కాలం గడిచేకొద్దీ ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరిచిపోతారని చెప్పలేం కానీ ఇతర పనుల ఒత్తిడితో క్రమేపీ ఆ బాధను కొంతవరకు మరిచిపోతారు. మృతిచెందిన వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్నివర్గాలు అయితే చనిపోయిన తిథిని, తేదీని గుర్తుంచుకొని పిండప్రదానం లాంటి కార్యక్రమాలు చేస్తుంటారు. మరికొందరు ప్రముఖులు, రాజకీయ నాయకులకైతే వర్థంతి పేరున సభలు, సమావేశాలుపెట్టి వారి తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటారు. కానీ ఆకస్మికంగా అదృశ్యమైతే నెలల తరబడి ఏళ్లతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతను మాటల్లో వర్ణించలేం. చనిపోయారో బతికిఉన్నారో తెలియదు. బతికి ఉంటే ఎలా ఉన్నారో, తిరిగి వస్తారా? రారా? తదితర ఆలోచనలతో కుటుంబం అనుభవించే మానసిక క్షోభ వర్ణనాతీతం. తెలంగాణలో ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పదవీ విరమణ చేసిన ఉన్నతాధికారి ఇంటి నుండి వెళ్లి అదృశ్యమైపోయారు. రెండు దశాబ్దాలు దాటిపోయినా నేటికీ ఆయన ఆచూకీ కన్పించలేదు. కరీంనగర్ జిల్లాలో ఒక పోలీసు ఇన్‌స్పెక్టర్ ఆయనకుమారుడు అదృశ్యమైనారు. ఇప్పటికీ ఆచూకీ లేదు. ఇలా ఎందరో మిస్స్ అయ్యారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధచూపాలి. అవసరమైతేచట్టంలో మార్పులు చేసి మరింత పదును పెట్టాలి. పోలీసు శాఖలో దీనికో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలి.

ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరక పడితే మళ్లీ తెలుపు కావడం కష్టం.



బెంజమెన్ ఫ్రాంక్లిన్

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

# ప్రపంచ దేశాల మధ్య అమెరికా వెనుకడుగు తప్పదా!

**రష్యా అమెరికాతో సఖ్యతచాలుఅన్నట్లు ఈమధ్యకాలంలో క్రమేపీదూరం జరుగుతుండడంతో ఇతర దేశాలు కూడా ఆలోచనల్లో పడ్డాయి. పాకిస్థాన్, భారత్‌తో ఘర్షణలకు దిగకుండా కొంత కాలం విదేశీ వ్యవహారాలల్లో స్థబ్దుగా ఉండే అవకాశాన్ని కూడా కాదనలేం. బలహీనపడుతున్న బంగ్లాదేశ్, నేపాల్, అఫ్ఘానిస్థాన్ లాంటి దేశాలూ, అరబ్ దేశాలతోసహా రష్యా, చైనా,భారత్ నాయకత్వంలో అమెరికాకు దూరంగా జరగటమే కాకుండా, తమ అవసరాలకోసం తలపడే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలివి తక్కువగా అనవసరంగా ప్రపంచ రాజకీయాలను చిన్నాభిన్నంచేసి అనుభవరాహిత్యాన్ని చాటుకోవటంతో ఈ పరిస్థితులు దాపురించాయి. అన్నిదేశాలనూ, తమప్రయోజనాల కోసం ఆర్థికంగా దెబ్బకొట్టాలని అమెరికా భావిస్తే ఇతర దేశాలు చూస్తూ ఊరుకుంటాయా? రాజకీయాల్లో స్వలాభమే వ్యక్తికైనా దేశానికైనా పరిగణనలో ఉంటుంది. అందుకనే భవిష్యత్తు యు.యస్ బలహీనపడిన ఈ తరుణంలో ఏ విధంగా మల్చబడుతుందో కాకలు తీరిన నిపుణులు కూడా అంచనాలు వేయలేకుండా ఉన్నారు. అమెరికాకు మాత్రం తన మాట నెగ్గించుకొనే పరిస్థితి లేదని నిపుణులు ఖండితంగా చెప్తున్నారు.**



రావులపాటి సీతారాం రావు

నవ్వుకొనే విషయమే అయినా, ట్రంప్ దెబ్బకు అమెరికా వరుల గిరాకీ ఇండియాలో తగ్గిందన్న వార్త చేదునిజంగానే ఉంటుంది. షేర్ మార్కెట్ లాభాలూ నష్టాలతో మానవ సంబంధాలను ముడిపడేట్లు చేసిన డొనాల్డ్ ట్రంప్ చరిత్రలో చాలాకాలం మననంలో ఉంటారు. ఉరుము ఉరిమి మంగలం మీదపడ్డట్లు ట్రంప్ టారిఫ్‌ల దెబ్బ భారత్ ఆర్థిక స్థితిగతులను శాసించే చర్యగా ఉందని కొందరు ఆర్థిక నిపుణులు అంటున్నా, భారత ప్రధాని మాత్రం మన కాళ్లమీద మనం నిలబడే శక్తి కనీసం ఇప్పుడైనా తెచ్చుకోవాలని జ్ఞాపకం చేయటం అర్థవంతంగా ఆచరించే విధంగానే ఉంది. అంత మాత్రాన ప్రధాని మోడీతోసహా అంతకు మునుపు అధికారంలో ఉన్న నాయకులు భారత్ ఆర్థిక ప్రయోజనాలను పట్టించుకోలేదని విమర్శించటం హేతుబద్ధంగా ఉండదేమో! ఏ దేశ విధానాలైనా ఆదేశ అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుకుంటాయి. వలసవాదుల నుంచి విముక్తి పొందిన యు.యస్.ఏ (యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా) బహు తక్కువ జనాభాతో స్వతంత్ర దేశంగా అవతరించింది. అయినా ఎక్కువ విస్తీర్ణం గల భూభాగాన్ని ఆర్థికవనరులను ఉత్పత్తి చేసేవిధంగా కాలక్రమేణా మార్చుకుంది. అంతేగాదు మానవ వనరులు అభివృద్ధికి ముఖ్యమని భావించి, తమ దేశంలోకి అందరూ ఆహ్వానితులేఅన్న దార్శనికతతో ఇతర దేశస్థులను నిండు మనసుతోఆహ్వానించి, తద్వారా దేశాభివృద్ధిని అన్ని విధాలా సాధించుకోగలిగింది. ముఖ్యంగా డాలర్‌ను సంపదకు ట్రేడ్ మార్కెట్‌గా గుర్తింపు తెచ్చుకొని ఇతర దేశాలు సహాయ సహకారాలతో అభివృద్ధి చెంది,సరైన నాయకత్వంతో శ్రమించి అగ్రరాజ్యంగా ప్రత్యేక స్థానాన్ని కొన్ని సంవత్సరాలలోనే సాధించుకోగలిగింది. అందుకు ఆ దేశ ప్రజలూ, నాయకులూ అందరూ అభినందనీయులే. అంతవరకు బాగానే ఉంది. అటు తర్వాతతమతో సమంగా కమ్యూనిస్టు దేశాలు మొదలు యుయస్‌యస్‌ఆర్, తర్వాత చైనా అగ్రరాజ్యాలుగా దాదాపు సమస్థాయిలో అభివృద్ధి చెందిన తర్వాత ప్రపంచ రాజ్యాధినేతగా అన్ని దేశాలనూ చెప్పుచేతల్లో ఉంచుకోవాలనే కాంక్షతో ఈ దేశాల మధ్య పోటీ ద్విగుణీకృతమైంది. అప్పుడే అలీన విధానంతో భారత్, జవహర్‌లాల్ నాయకత్వంతో కొన్ని ఆసియా,అరబ్ దేశాలతో జమకట్టి కోల్డ్‌వార్‌కు అడ్డుకట్ట వేయగలిగింది. ఎప్పుడైతే సోవియెట్ యూనియన్ చిన్నాభిన్నమైందో, అమెరికా పైచేయి సాధించటానికి అర్రులు చాచింది. చైనా కూడా ఆర్థికంగా బలపడి అటు అమెరికాకు, ఇటు బలహీనపడిన రష్యాకూ సవాలు విసిరే స్థాయికి ఎదిగింది. డోనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎంపిక అయ్యేంతవరకు విభిన్న దేశాల మధ్య ఉన్న ఘర్షణలూ, పొరపొచ్చాలు (ఉదాహరణకు ఇజ్రాయిల్-పాలస్తీనా, ఇండియా-పాకిస్థాన్‌ల మధ్య ఘర్షణలు) అగ్రదేశాల మధ్య రాజకీయ పోరుకు దారి తీయలేదు. రష్యాతో విడిపోయిన ఉక్రెయిన్ అమెరికా పంచన చేరగానే అమెరికాకు ఉక్రెయిన్ గనుల మీద కన్నుపడింది. రష్యాతో ఘర్షణలతో సతమతమవుతున్న ఉక్రెయిన్‌ను అమెరికా దగ్గరకుతీసి అగ్రరాజ్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధానికి దారి తీసింది. ఇజ్రాయిల్ కూడా అమెరికా అండ చూసుకొని గాజా భూభాగాన్ని ఆక్రమించుకొని పాలస్తీన్‌లను దెబ్బ తీసే ప్రయత్నంలో పడింది. ట్రంప్ చట్టాలను లెక్క చేయకుండానే కాంగ్రెస్‌ను ప్రత్యేకంగా హౌస్ ఆఫ్ రిప్రజెంటేటీవ్స్‌ను తన విధానాలకు అనుకూలంగా మార్చుకొనే ప్రయత్నాలు చేసుకోవటంలో కొంత విజయం సాధించారు.స్పీకర్ ఆఫ్ ది హౌస్ కూడా అడుగులకు మడుగులొత్తే ధోరణి కనపరుస్తున్నట్లు అమెరికాలోని రాజకీయ వర్గాల భావన. అమెరికా దేశంలోని ప్రజలు ఇంకా ట్రంప్ నిష్ప్రయోజకత్వాన్ని పూర్తిగా అర్థం చేసుకున్నట్లు లేదు. ప్రపంచ అవనిక కొంచెం కొత్తగా, గజిబిజిగా కనపడుతున్న మాట నిజం. నిన్నమొన్నటి దాకా చైనా, పాకిస్థాన్‌కు అండగా ఉంటూ భారత్‌ను శత్రుదేశంగా దూరంచేసుకుంది. రష్యా, ఉక్రెయిన్‌తో తల మున్కలయి, పాత స్నేహితుల ఇబ్బందులు పట్టించుకోలేని పరిస్థితిలో పడింది. అమెరికా ట్రంప్ అడ్డగోలు వ్యవహారాలతో మొదటిసారి అమెరికా విదేశాంగ విధానాన్ని ఎవరికీ అర్థంకాని రీతిలో తలకిందులు చేసి చిన్న పిల్లవాడు గెంతులేసినట్లు నేనే ఎన్నో యుద్ధాలను ఆపాను! నావల్లే చాలా మంది మరణావస్థ నుంచి తప్పించుకున్నారు. అందుకని నోబెల్ బహుమతి నాకు లభించినా ఎవరూ ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదని బింకాలుపోతున్నాడు. రష్యా, చైనాలు ప్రపంచపరిస్థితుల్లో సమతుల్యత కోల్పోయిన విధానాన్ని ఇప్పుడు గమనించినట్లయింది. అందుకే ఆసియాలో గట్టిపట్టుతో అన్నివిధాలా అభివృద్ధి సాధిస్తున్న భారత్‌ను తమతో చేర్చుకొని అమెరికా అహంభావానికి అడ్డుకట్ట వేయాలని భావిస్తున్నది. అందుకు అనుగుణంగా రష్యా, చైనా,భారత్‌ల మీద ట్రంప్ విధిస్తున్న టారిఫ్‌లు అర్థం లేనివని, తగు మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరికలు చేస్తున్నది. ట్రంప్ యధావిధిగా ఎంతో సహాయకారిగా ఉన్న తనను కాదని భారత్, రష్యా, చైనాల పంచన చేరి మోసానికి పాల్పడుతున్నదని యూరప్ దేశాల సహాయ సానుభూతులకోసం ప్రయత్నిస్తున్నారు. ఇజ్రాయెల్ గాజాతో యుద్ధాన్ని ఆపకుండా వెస్ట్‌బాంక్‌లో సెటిల్‌మెంట్స్ సంపాదించుకొనేందుకు ముందు ముందుకుపోతే,యూరప్ దేశాలు ఇజ్రాయెల్‌కు ఆయుధాలు ఆపేసే అవకాశం ఉంది. వెస్ట్‌బ్యాంక్‌ను ఆక్యుపై చేసుకోకుండా 'రెడ్‌లైన్'ను యూరప్ దేశాలు ప్రకటించొచ్చు కూడా. నెతన్యాహు, ఇజ్రాయెల్ అధినేత గోడ మీద రాతను చూడటం లేదు. అంతర్జాతీయంగా ఇజ్రాయెల్ ఒంటరి అయ్యే ప్రమాదం, అమెరికా బలహీనపడుతున్న ఈ తరుణంలో సంభవించే అవకాశం ఉంది. యుద్ధాలలో గెలుపు వాకిటనే ఓటమి కూడా ఉంటుంది. ఇజ్రాయెల్ ఎన్నో సాహసోపేతమైన ఘర్షణలను ఎదుర్కొని విజయాలను సాధించింది కానీ ఎల్లకాలమూ విజయం దక్కటం కష్టమే. గతంలో యూరప్, అమెరికాతో సహా ఇజ్రాయెల్‌కు అండగా నిల్చాయి. ఇప్పుడు ఆ పరిస్థితులు కనపడటంలేదు.ఫ్రాన్స్, ఇంగ్లండ్ దేశాలు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒంటెద్దుపోకడలను సహించే స్థితి కనుమరుగవుతున్నది. ఆసియా దేశాలలో భారత్, చైనా ఒకటిగా ముందడుగు వేసే పరిస్థితులు తాత్కాలికమే అయినా, కనపడుతున్నాయి. రష్యా అమెరికాతో సఖ్యత చాలుఅన్నట్లు ఈ మధ్యకాలంలో క్రమేపీదూరం జరుగుతుండడంతో ఇతర దేశాలు కూడా ఆలోచనల్లో పడ్డాయి. పాకిస్థాన్, భారత్‌తో ఘర్షణలకు దిగకుండా కొంతకాలం విదేశీ వ్యవహారాలల్లో స్థబ్దుగా ఉండే అవకాశాన్నికూడా కాదనలేం. బలహీనపడుతున్న బంగ్లాదేశ్, నేపాల్, అఫ్ఘానిస్థాన్ లాంటి దేశాలూ, అరబ్ దేశాలతోసహా రష్యా, చైనా, భారత్ నాయకత్వంలో అమెరికాకు దూరంగా జరగటమే కాకుండా, తమ అవసరాల కోసం తలపడే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలివి తక్కువగా అనవసరంగా ప్రపంచ రాజకీయాలను చిన్నాభిన్నం చేసి అనుభవరాహిత్యాన్ని చాటుకోవటంతో ఈ పరిస్థితులు దాపురించాయి. అన్ని దేశాలనూ, తమ ప్రయోజనాల కోసం ఆర్థికంగా దెబ్బకొట్టాలని అమెరికా భావిస్తే ఇతర దేశాలు చూస్తూ ఊరుకుంటాయా? రాజకీయాల్లో స్వలాభమే వ్యక్తికైనా దేశానికైనా పరిగణనలో ఉంటుంది. అందుకనే భవిష్యత్తు యు.యస్ బలహీనపడిన ఈ తరుణంలో ఏ విధంగా మల్చబడుతుందో కాకలు తీరిన నిపుణులు కూడా అంచనాలు వేయలేకుండా ఉన్నారు. అమెరికాకు మాత్రం తన మాట నెగ్గించుకొనే పరిస్థితి లేదని నిపుణులు ఖండితంగా చెప్తున్నారు. ●



# గర్భ నిరోధకతపై అవగాహన అవసరం


ఆర్. కిష్టయ్య

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 26న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ప్రపంచ గర్భనిరోధక దినోత్సవం మహిళా ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, యువత శక్తి, సమాజ అభివృద్ధి గురించి అవగాహన పెంపొందించే ప్రధాన దినంగా గుర్తించబడింది. ఈ దినోత్సవం ప్రధానంగా గర్భనిరోధక పద్ధతుల సురక్షిత, సమర్థవంతమైన వినియోగం, వ్యక్తిగత జంట హక్కులపై దృష్టిసారించడం కోసం ఏర్పాటు చేయబడింది. గర్భనిరోధక పద్ధతుల అవగాహన కేవలం వ్యక్తిగత సమస్యలకు పరిమితం కాకుండా సమాజం, దేశ స్థిరత్వానికి కూడా కీలకంగా ఉంది. భారతదేశంలో కుటుంబ నియంత్రణకు సంబంధించిన అవగాహన ప్రాచీనకాలం నుంచే ఉంది.ఆయుర్వేద గ్రంథాలలో ఫర్టిలిటీ నియంత్రణ, మూలికల ఆధారిత గర్భనిరోధక పద్ధతులు వివరంగా వర్ణించబడ్డాయి. మహాభారత, రామాయణ వంటి ప్రాచీన కాలంలో కూడా కుటుంబ పరిమాణాన్ని నియంత్రించడంలో వ్యక్తిగత బాధ్యత, సమాజ పరిమితుల ప్రాధాన్యం ప్రస్తావించబడింది. 20వ శతాబ్దంలో, జనాభా విస్తరణ, మహిళాఆరోగ్యం, కుటుంబ సంక్షేమం ప్రధాన సమస్యలుగా మారడంతో, అంతర్జాతీయంగా గర్భనిరోధక అవగాహనపై ప్రత్యేక దృష్టిసారించడం ప్రారంభమైంది. 2007లో సెప్టెంబర్ 26ని ప్రపంచ గర్భనిరోధక దినోత్సవంగా ప్రకటించింది.గర్భ నిరోధక పద్ధతులు మూడు ప్రధాన వర్గాల్లో విభజించవచ్చు. హార్మోనల్ పద్ధతులలో గర్భనిరోధక పిల్‌లు, ఇంజెక్షన్‌లు, ఇంప్లాంట్‌లు ముఖ్యమైనవి, ఇవి హార్మోన్ల మార్పుల ద్వారా గర్భసాధ్యాన్ని నిరోధిస్తాయి. ప్రకృతి ఆధారిత పద్ధతులలో ఫర్టిలిటీ అవేర్‌నెస్, చక్రగణన, శరీర ఉష్ణోగ్రత పద్ధతులు ఉన్నాయి, వీటిని జాగ్రత్తగా ఉపయోగిస్తే గర్భనిరోధకత సాధ్యమవుతుంది. గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా స్త్రీలలో సుమారు 60 శాతం మంది సురక్షి త గర్భనిరోధక పద్ధతులను ఉపయోగిస్తారు. అయితే అభివృద్ధి చెందని కొన్ని దేశాల్లో ఈసంఖ్య 30శాతం కన్నాతక్కువ. భారత్‌లో స్త్రీలలో సుమారు 58 శాతం మంది మాత్రమే సురక్షిత గర్భనిరోధక పద్ధతులను ఉపయోగిస్తున్నారు. 2015లో ఇది 50 శాతం మాత్రమే ఉండటం, క్రమంగా మార్పు జరుగుతున్నదని సూచిస్తుంది. గర్భనిరోధక పద్ధతులవినియోగం మహిళా ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, యువత ప్రగతికి కీలకంగా మారింది. అసురక్షిత గర్భనిరోధకత, అనూహ్య గర్భస్రావాలు,గర్భపాతం వల్ల ఏర్పడే ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి. పిల్లల సంఖ్యను నియంత్రించడం ద్వారా ప్రతి పిల్లకు సరైన పోషణ, విద్య, వైద్య సౌకర్యం లభిస్తుంది. అలాగే, కుటుంబ వ్యయం, వైద్య ఖర్చులు సమర్థవంతంగా విభజించవచ్చు. సురక్షిత గర్భనిరోధక పద్ధతులు యువతకు చదువు, కెరీర్ అవకాశాలను తగ్గకుండా పెంపొందిస్తాయి.భారతదేశంలో కుటుంబ సంక్షేమ, గర్భనిరోధక అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత ఇంప్లాంట్, శిక్షణా వర్క్‌షాప్‌లు అందించడం జరుగుతుంది. ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్, వైద్య పాఠశాలలు ద్వారా మహిళలు, యువతకు అవగాహన కల్పించబడుతుంది. అయినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల లోపలి విద్య, సాంప్రదాయ పరిమితుల కారణంగా అవగాహన ఇంకా తక్కువగా ఉంది. ఈ కారణంగా, తల్లితనం రేటు, బాలికల ఆరోగ్యం, మహిళల ఆర్థిక స్వావలంబనపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ప్రపంచ గర్భనిరోధక దినోత్సవం సందర్భంగా వర్క్‌షాప్‌లు, సదస్సులు, సామాజిక మీడియా ప్రచారాలు, పబ్లిక్ క్యాంపెయిన్‌లు జరుగుతాయి. యువత, మహిళలు, కుటుంబాలు, వృద్ధులు, సర్వసాధారణ ప్రజలకు సులభంగా, స్పష్టంగా సమాచారం అందించడానికి కృషి జరుగుతుంది. ఈ దినోత్సవం ద్వారా ప్రతి వ్యక్తికి అందించే ముఖ్య సందేశం, ప్రతి వ్యక్తి, ప్రతి జంట గర్భనిరోధక పద్ధతుల గురించి అవగాహన కలిగి, వాటిని సురక్షితంగా ఉపయోగించడం అనేది వారి హక్కు. ఇది మహిళా శక్తి, కుటుంబ సంక్షేమం, సమాజ అభివృద్ధికి మూలాధారం. ప్రపంచ గర్భనిరోధక దినోత్సవం కేవలం గుర్తింపు మాత్రమే కాదు. సురక్షి త, సమర్థవంతమైన, సులభంగా అందుబాటులో ఉండే గర్భనిరోధక పద్ధతులు సమాజానికి ప్రగతి, ఆరోగ్యం, మహిళా శక్తి, ఆర్థిక స్వావలంబన తీసుకొస్తాయి. ●

# పారిశ్రామికాభివృద్ధికి పెట్టుబడులను ఆకర్షించాలి

వి. వరదరాజు

ఆర్థిక సంస్కరణలు 1990లో ప్రవేశపెట్టాక విదేశీ పెట్టుబడులు వచ్చాయి. పారిశ్రామిక రంగం కొత్త చిగురు తొడిగింది. పరిశ్రమల ఆధునీకరణకు, సాంకేతిక సృజనలకు ద్వారాలు తెరుచుకొన్నాయి. దేశాన్ని ప్రపంచ విఫణితో కలిపాయి. ఈ కామర్స్, కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ రంగాలకు విదేశీ పెట్టుబడులు భారీగా తరలివచ్చాక, ఈ రంగాలు బాగా విస్తరించాయి. అధిక స్థాయిలో నాణ్యమైన ఉద్యోగాల కల్పన జరిగింది. 2023 నాటికి నేరుగా 54 లక్షల ఉద్యోగాలు వచ్చాయి. పరోక్షంగా మరెన్నో అందించాయి. కానీ ఇటీవల విదేశీ పెట్టుబడుల ధోరణి మారింది. వాటి రాకకూడా తగ్గింది. ఇప్పటికీ ఇండియా పెట్టుబడులను ఆకర్షించగలుగుతోంది. కానీ వాటిలో అధిక భాగం తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు ఆర్జించే రంగాల వైపు మరలుతున్నాయి. పారిశ్రామిక, సాంకేతిక రంగాలకు దూరంగా జరిగాయి. దేశీయ పారిశ్రామిక వేత్తలు కూడా విదేశాల్లో పెట్టుబడి పెట్టడానికి మొగ్గు చూపిస్తున్నారు. ఈ ధోరణి దేశ పెట్టుబడి వాతావరణ ఆరోగ్యం క్షీ ణింప చేస్తోంది. ఇటీవల పెట్టుబడుల రాక ప్రోత్సహకరంగానే వుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 81 బిలియన్ డాలర్లు వచ్చాయి. 2011 సంవత్సరంలో 46 బిలియన్లు వస్తే, అవి 2021 నాటికి 84.8 బిలియనల్లకు పెరిగాయి. ఇదే అత్యధిక పెట్టుబడిగా చెప్పవచ్చు. అప్పటి నుండి వీటి రాక మెల్లగా మందగించింది. 2023-24లో 71 బిలియన్లకు తగ్గింది. కోవిడ్ తరువాతి నాలుగేళ్ల కాలంలో స్థూల పెట్టుబడి సగటున 0.3 శాతం పెరుగుతూ వచ్చాయి. కానీ అదే కాలంలో డిజిన్వెస్ట్మెంట్, పెట్టుబడి తరలింపు బాగా పెరిగింది. సగటు తరలింపు 18 శాతం. పెట్టుబడులు రాక పోకల మధ్య అంతరం చాలా ఎక్కువగా వుంది. కరోనా తరువాతి కాలంలో ఇండియాకు 308 పైచిలుకు బిలయన్ డాలర్స్ వచ్చాయి.వచ్చిన దాంట్లో సగానికిపైగా మూలధనం వెనక్కి మరలిపోయింది. చాలా వేగంగా పెట్టుబడులు వెనుదిరుగుతుండడం వలన దీర్ఘకాల అభివృద్ధికి అవరోధమైంది. టాక్స్ ఆర్బిట్రేజ్, ట్రేడ్ బేస్డ్ మార్గాల్లో పెట్టుబడులు ఎక్కువగా మరలుతున్నాయి. ఆర్థిక సంస్కరణల తొలినాళ్లలో వచ్చిన మూలధనం ఎక్కువ కాలం నిలిచి పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడ్డాయి. ప్రస్తుతం వచ్చిన పెట్టుబడుల్లో ఆ కోవకు చెందినవి కేవలం 12 శాతంగా వున్నాయి. విదేశీ పెట్టుబడులు వేగంగా తరలిపోతున్నందున అర్థవంతమైన దేశభివృద్ధికి బాటలు పడటం లేదు. పారిశ్రామీకరణ,మౌలిక సదుపాయాలు, సృజనలకు నిరంతర పెట్టుబడులు అందుబాటులో లేనందున దేశ అభివృద్ధికి అవరోధంకలుగుతోంది. అలాగే దేశీయ పెట్టుబడులు బయటకు తరలిపోవడంకూడా మరో పెద్ద అడ్డంకి. 2011-12లో 13 బిలియన్ డాలర్లు వెనక్కు మరలితే, 2024-25లో 30 బిలియన్ల వెనుదిరిగాయి. ఇక్కడి రెగ్యులేటరీ అసమర్థతలు, మౌలిక వసతుల కొరత, అనూహ్యమైన విధానం వలనే మేం సరిహద్దులు దాటిపోవలసి వస్తుందని పారిశ్రామిక వేత్తల ముక్త కంఠ ఫిర్యాదు. మూలధనం బయటకు తరలిపోవడం వలన దేశ ఆర్థిక వ్యవస్థ బలహీనపడుతోంది. ఉద్యోగ కల్పన బలహీనంగా ఉందని 2024 ఐయల్ఒ నివేదిక పేర్కొంది.2020 జులై నుండి 2024 జులై మధ్యకాలంలో 49 వేలకు పైగా ఎంఎస్ఎంఇలు మూతపడ్డాయి. 3లక్షల 18వేల మంది ఉపాధిపోయింది. ఆవిష్కరణలు మొగ్గ తొడగడం లేదు. అభివృద్ధికి ఇంజనైన పారిశ్రామీకాభివృద్ధి కుంటుపడుతోన్నది. ప్రభుత్వం సంస్కరణలు చేపట్టాక స్వేచ్ఛావ్యాపార రేటింగ్ మెరుగైంది.ఐనప్పటికి అస్పష్ట నియంత్రణ, న్యాయపరమైన చిక్కులు, పాలనా లోపాలు వంటి నిర్మాణాత్మక అడ్డంకుల వలన పెట్టుబడుల అస్థిరత పెరుగుదలకు కారణాలఔతున్నాయి. దేశ, విదేశీ పారిశ్రామికవేత్తల మధ్య పెరుగుతున్న ప్రవర్తన గమనిస్తే,ప్రభుత్వ విధానంలోలోతైన క్రమానుగుణ శూన్యత పొడసూపుతోంది. ఈ ధోరణిని ప్రభుత్వం త్రిప్పి కోట్టాలని భావిస్తే విధాన లోపాలను వేగంగా సరిదిద్దాలి. కేంద్రం దీర్ఘకాల పెట్టుబడులను ఆకర్షించేలా సంస్కరణలు చేయాలి. నియంత్రణలు సులభతరంకావింపు, సుస్థిర విధాన అవలంభన, మౌలికవనరులపై దృష్టి సారించాలి. ఇవే కాకుండా ఆధునిక పారిశ్రామిక అవరాలను తీర్చేలా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలి. దేశ పారిశ్రామిక అభివృద్ధికి మేలిమి మానవ వనరుల అభివృద్ధి అత్యంత ముఖ్యమని నిపుణులు గత కొంత కాలంగా చెబుతున్నారు. డిజిన్వెస్ట్మెంట్ పెరుగుదల, పారిశ్రామికవేత్తల ప్రాధాన్యతల మార్పు, మూలధనం దేశ ఎల్లలు దాటిపోవడం అంటే దేశ ఆర్థిక దృక్పథంపై పెట్టుబడిదారులకు నమ్మకం సడలడమే కాదా ! సింగపూర్, మరిషస్‌లు అధిక పెట్టుబడులు ఎలా రాబట్టగలుగుతున్నాయి? ఆ దేశాలు పన్ను వ్యూహంద్వారానే అవి ఆర్థిక ఆధిపత్య కేంద్రాలుగా ఏదిగాయి. దేశ పారిశ్రామిక రంగానికి స్థిరంగా మూలధనం అందించే అమెరికా, జర్మనీ, యుకెలు నేడు ముఖం చాటేస్తున్నాయి. ఆర్థిక సేవలు, ఎనర్జీ పంపిణీ, హాస్పిటాలిటి రంగాలకు మాత్రమే పెట్టుబడులు వస్తున్నాయి. ఈ రంగాలు కూడా జీడీపీ పెరుగుదలకు తోడ్పాడతాయి.కానీ పరిశ్రమలు,మౌలిక వసతులు, ఆధునిక సాంకేతికతలు అత్యంత ముఖ్య రంగాలు. ఇవి బహుళ ప్రయోజనకారులు.ఇవి సుస్థిరాభివృద్ధి కావిస్తాయి. నేడు దేశ స్థూల ఆర్థిక వ్యవస్థ సుస్థిరత ఫ్.డి.ఐతో పెనవేసుకుంది. విదేశీ పెట్టుబడులు పలు ప్రయోజనాలు చేకూర్చుతాయి. ఇవి మూలధన వనరుగా నిలుస్తాయి, చెల్లింపుల సమతుల్యతా మద్దతు, ద్రవ్య పరిపుష్టి కలిగిస్తాయి. నికర విదేశీ పెట్టుబడులు క్షీణిస్తే ఆ ఖాతా నిర్వహణకు సంబంధించిన చిక్కులు, ద్రవ్య యాజమాన్య ఇబ్బందులు తలెత్తుతాయని రిజర్వ్‌బ్యాంకు హెచ్చరించింది. దేశానికి రావాల్సిన పెట్టుబడులు అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు ఎగరేసుకుపోతున్నాయి. కారణాలు ఉన్నత స్థాయి పాలక, ఉద్యోగ వర్గాలకు తెలిసినవే. ఆయాదేశాల పన్నుల విధానం, మార్కెట్ సుస్థిరత, నైపుణ్య మానవ వనరులను కలిగి ఉండటమే. దశాభివృద్ధికి దోహదపడే పెట్టుబడులను ఆకార్షించే సుస్థిర విధానం అవసరం. ●



# ప్రజావాక్కు



## టీ.ఇ.టి.పై పునఃసమీక్ష పిటిషన్

టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీ.ఇ.టి.) గురించి సుప్రీంకోర్టు తీర్పుతో రాష్ట్రంలో కొత్త చర్చ మొదలైంది. ఈ తీర్పు వల్లఉపాధ్యాయ నియామక ప్రక్రియలో అనిశ్చితి ఏర్పడుతుందన్న భయంతో ప్రభుత్వంపునఃసమీక్ష పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించుకోవడం సమంజసం. టీ.ఇ.టి. అనేది విద్యా నాణ్యతకు కీలకమైన పరీక్ష. అయితే అర్హత ప్రమాణాలు, రిజర్వేషన్ విధానం, మూల్యాంకనంపై ఎప్పటికప్పుడు వివాదాలు వస్తూనే ఉన్నాయి. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పుతో వేలాది మంది అభ్యర్థుల భవిష్యత్తు అనిశ్చితంగా మారింది. రాష్ట్రం పిటిషన్ దాఖలు చేయడం ద్వారా స్థానిక పరిస్థితులు, సామాజిక న్యాయం, విద్యా అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రయత్నిస్తోంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## ట్రంప్ నోబెల్ శాంతికెలా అర్హుడు?

రెండో ప్రపంచ యుద్ధాన్ని అడ్డుకోవడంలో నానాజాతి సమితి చేతులెత్తేసినసమయంలో ఐక్యరాజ్య సమితిని ఏర్పాటుచేసారు.ప్రపంచ దేశాలమధ్య ఘర్షణాత్మక వాతావరణంతలెత్తకుండా చూడటం,ప్రపంచశాంతి భద్రతలను పరిరక్షి ంచడం, స్నేహ సౌహార్ద్రాలతో మానవాళి యావత్తూసమిష్టిగాపురోగమించేలా చేయడంవంటివి ఐక్యరాజ్య సమితి లక్ష్యాలు. వాటిని సాధించడంకోసం నిర్దేశించుకున్న అంతర్జాతీయ కట్టుబాట్లను అమెరికా కాలదన్నిన ఉదంతాలు అనేకం. అలాంటి అమానవీయ అగ్రరాజ్యాధిపతి అంతర్జాతీయ శాంతినోబెల్‌బహుమతికి అర్హుడననడం ట్రంపు మానసిక అంధత్వానికి ప్రబల నిదర్శనం.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

## స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించాలి

అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో స్థానికసంస్థలలో ఎన్నికలు జరగనున్నాయి. భారత రాజ్యాంగం ప్రకారం ఎన్నికల కమిషన్ ఎస్సీ ఎస్టీబీసీ మహిళలకు జనరల్ స్థానాలలో ఆయా నియోజకవర్గాలను జనాభా నిష్పత్తి ప్రకారం ఓటర్ల సంఖ్యనుబట్టి రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లుగానే వికలాంగులకుకూడా 5శాతంరిజర్వేషన్ కల్పించాలి. వికలాంగులు ఓటువేసే యంత్రాలు గానే కాకుండా ఎన్నికలలో పోటీ చేసి ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక అయ్యే అవకాశాలు కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## అమెరికాకు భారత్ దూరమవుతుందా?

నరేంద్రమోడీ తనకు ప్రియ స్నేహితుడిని అంటాడు అమెరికా అధ్యక్షుడు ట్రంప్.అసలు స్నేహంలో గల లక్షణాలు ఆయనకు తెలిసినట్టు లేదు.తాను బాధపడుతున్నా స్నేహితుడికి కష్టాన్ని కలిగించకూడదనే ప్రాథమిక సూత్రం ఏ మాత్రం తెలియదు. తెలుసుకోవాలని లేదు. కొన్నిజీవితాలు అంతే.వారు బాగా బ్రతికేస్తారు.తెలియని మంచి విషయాలు తెలుసుకోవాలనే జిజ్ఞాస ఈ షన్మాత్రం కలుగదు. ట్రంప్ ఓ చిత్రమైన మనస్తత్వం గల వ్యక్తి. బహుశ ఇటువంటి చపలచిత్తుడైన అధ్యక్షుణ్ణి అమెరికా ఇంతవరకు చూసిఉండదేమో.సుంకాల మోత మోగుతూనే ఉంది.దీనికికారణం రష్యానుండి క్రూడ్‌ఆయిల్ భారత్ దిగుమతి చేసుకోవడం ట్రంప్‌కు ఇష్టంలేదు.భారత్ అమెరికా విదేశాంగమంత్రుల సమావేశంలో భారత్‌నువదులుకోబోమని మరోకసారి తెలియ జేయడం జరిగింది. ట్రంప్ వైఖరిలో మార్పు రాకపోతే భారత్‌ను దూరం చేసుకుంటున్నట్టే అనుకోవాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## వందేభారత్‌లో స్లీపర్ క్లాస్

భారతీయ రైల్వేశాఖ కొత్తగా రెండు స్లీపర్ క్లాస్‌తో వందేభారత్ రైళ్లను ప్రవేశపెట్టనున్నట్లు ఆ శాఖ మంత్రివర్యులు ప్రకటించారు. వందే భారత్‌లో ఉన్న రెండు తరగతుల ధరను సామాన్యులే కాకుండా, అత్యవసరం కానిచో జీతగాళ్లు కూడా భరించే అవకాశం లేదు. ఐతే విమాన ప్రయాణం కన్నా ఈ ధర చాలా తక్కువ. ఈనేపథ్యంలో స్లీపర్ తరగతితో ఉన్న వందేభారత్ రైలు టికెట్ ఛార్జీ , ప్రయాణం చాలా ఉపయోగపడుతుంది. అత్యంత సాంకేతికతతో, సత్వరం గమ్యం చేరే సదుపాయం హెచ్చు ప్రయాణీకులకు సాధ్యమవుతూ రాబడి పెంచే బహుళ ప్రయోజనం. తొలి దశలో అటువంటి రైలు నడిచిన తర్వాత అన్నివిధాల అనుకూలమైతే ఇతర రాష్ట్రాలకు సాధ్యమైన మార్గాలకు విస్తరించవచ్చు.

- బొల్లోజు మేఘనాధం, విశాఖపట్నం

## మెడిసిన్‌లను కనిపెట్టాలి

ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన వ్యాధులైన క్యాన్సర్, బ్లడ్ ప్లెజర్, డయాబెటిస్, న్యుమోనియా, టైఫాయిడ్, థైరాయిడ్, డెంగీ , మలేరియా,తదితర దీర్ఘ కాలిక వ్యాధులకు తాత్కాలిక మెడిసిన్‌లకు బదులు ఆ వ్యాధుల పూర్తి నివారణకు మెడిసిన్‌లను ఫార్మాకంపెనీలు, శాస్త్రవేత్తలు కనిపెట్టాలి. తక్కువ సమయంలో పూర్తిగా నివారించే విధంగా మెడిసిన్‌లను కనిపెట్టాలి.

-డి. చాంద్ బాషా, కర్నూలు

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# జిఎస్టీ సవరణలపై ప్రతిపక్షాల తప్పుదారి

## పన్నుల దోపిడీ అంతా కాంగ్రెస్ హయాంలోనే

### లక్నో అంతర్జాతీయ ట్రేడ్ ఎక్స్‌పోలో ప్రధానిమోడీ

**లక్నో, సెప్టెంబరు 25:** జిఎస్టీ రేట్ల తగ్గింపు అంశంపై కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష పార్టీలు ప్రజలను తప్పుదారి పట్టించాయని ప్రధాని నరేంద్ర మోడీ విమర్శించారు. టూత్‌పేస్ట్ నుంచి ట్రాక్టర్ల వరకు ప్రతి వస్తువు ధరలపై పన్నుభారం తగ్గిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాల హయాంలో పన్ను దోపిడీ జరిగిందన్న ఆయన భారీ పన్నులతో ప్రజలపై భారం మోపారని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను ప్రారంభించిన మోడీ మాట్లాడుతూ మూడురోజుల కిందట జిఎస్టీ సంస్కరణలు అమలులోకి వచ్చాయని, ఇది నిర్మాణాత్మక మార్పుగా పేర్కొన్నారు. ఇవి భారతదేశ వృద్ధి కథకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ సంస్కరణలు జిఎస్టీ నమోదును సులభతరం చేస్తాయని.. పన్ను వివాదాలను తగ్గిస్తాయన్నారు. ఎంఎస్ఎంఇలకు రిటర్న్లను వేగవంతం చేస్తాయని ప్రతి రంగానికి ప్రయోజనం చేకూరుస్తాయన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు దేశ ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తాయన్నారు.

2014కి ముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్, మిత్రపక్షాలు తమ ప్రభుత్వ వైఫల్యాలను దాచడానికి ప్రజలకు అబద్ధాలు చెబుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో పన్నుల ద్వారా భారీ దోపిడీ జరిగిందని దోచుకున్న డబ్బును మరింత దోచుకున్నారని, దేశంలోని సామాన్య పౌరుడు పన్ను భారంతో ఇబ్బందిపడ్డాడని ప్రధాని పేర్కొన్నారు. తన ప్రభుత్వం పన్నులను గణనీయంగా తగ్గించిందని, ద్రవ్యోల్బణాన్ని అరికట్టిందని, ప్రజల ఆదాయంతో పాటు పొదుపును పెంచిందన్నారు. రూ.12లక్షల వరకు ఆదాయాన్ని పన్ను నుంచి మినహాయించడం ద్వారా కొత్త జీఎస్టీ సంస్కరణలను అమలు చేయడం ద్వారా పౌరులు ఈ ఏడాది రూ.2.5లక్షల కోట్లు ఆదా చేస్తారన్నారు. దేశం జీఎస్టీతో పొదు పండుగ జరుపుకుంటోందన్నారు.



2014కి ముందు అధిక పన్ను భారం వ్యాపార ఖర్చులు, గృహ బడ్జెట్‌ను నిర్వహించడం కష్టతరం చేసిందని.. 2014కి ముందు రూ.1000 రేటుఉన్న చొక్కాపై రూ.170 పన్ను విధించారన్నారు. 2017లో జిఎస్టీ అమలులోకి వచ్చాక ఈ పన్ను రూ.50కి తగ్గిందన్నారు. సెప్టెంబర్ 22న అమలులోకి వచ్చిన సంస్కరణలతో అదే రూ.1000 విలువైన షర్ట్‌పై జిఎస్టీ రూ.35 మాత్రమేచెల్లించాల్సి ఉంటుందన్నారు.

2014లో టూత్‌పేస్ట్, షాంపూ, హెయిర్ ఆయిల్, షేవింగ్ క్రీమ్ వంటి ముఖ్యమైన వస్తువులపై రూ.100 ఖర్చు చేస్తే రూ.31 పన్ను విధించారని, బిల్లు రూ.131 పెరిగిందని ఆరోపించారు. 2017లో జిఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత రూ.100 విలువైన వస్తువు ధర రూ.118కి తగ్గిందని, అంటే రూ.13 ఆదా అవుతుందని.. ఇటీవలి జిఎస్టీ సంస్కరణల తర్వాత ఈ ఖర్చు రూ.105కి తగ్గిందని, ఫలితంగా 2014 ముందు రేట్లతో పోలిస్తే ప్రజలకు మొత్తం రూ.26 ఆదా అవుతుందన్నారు.

2014లో నిత్యావసరాల కోసం ఏడాదికి రూ.లక్ష ఖర్చు చేసే కుటుంబం రూ.20వేల నుంచి రూ.25వేలవరకు పన్నులు చెల్లించాల్సి ఉంటుందని జిఎస్టీ సంస్కరణల తర్వాత రూ.5వేల నుంచి రూ.6వేలు మాత్రమే చెల్లిస్తుందన్నారు. 2014కి ముందు ట్రాక్టర్ కొనుగోలు చేసేందుకు రూ.70వేల కంటే ఎక్కువగా పన్ను చెల్లించేదని ఇప్పుడు అదే ట్రాక్టర్‌పై రూ.30వేల మాత్రమే ఖర్చు అవుతుందని రూ.40వేల కంటే ఎక్కువగానే ఆదా అవుతుందని ప్రధాని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన నాటి రోజుల పోలిస్తే ప్రస్తుతం స్కూటర్ల ధరలు రూ.8వేల నుంచి రూ.9వేలు తగ్గుతాయన్నారు. సంస్కరణల పేద, మధ్య తరగతుల వారందరికీ జిఎస్టీ సంస్కరణలతో ప్రయోజనం చేకూరుస్తాయని ప్రధాని వివరించారు.



# అగ్ని ప్రైమ్ క్షిపణి పరీక్ష విజయవంతం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** భారత రక్షణ పరిశోధన సంస్థ(డిఆర్‌డిఒ) ఆధ్వర్యంలో నూతనంగా అభివృద్ధి చేసిన మధ్యశ్రేణి రేంజ్ 'అగ్ని ప్రైమ్ క్షిపణి' పరీక్ష విజయవంతమైంది. ఈమేరకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ 'ఎక్స్' ఖాతాలో వీడియోను షేర్ చేశారు. డిఆర్‌డిఒ శాస్త్రవేత్తలను అభినందించారు. ముఖ్యంగా భారత్‌వంటిదేశాలకు స్వల్ప, మధ్యస్థ, దీర్ఘశ్రేణి క్షిపణుల పరీక్ష అనేది సాధారణమే. అయితే ఇది సాధారణ క్షిపణి పరీక్ష కాదు. 2 వేల కి.మీ పరిధి కల్గిన అణ్వాయుధ సామర్థ్యం. గత అగ్ని ప్రైమ్‌ను భారతీయ రైల్వే లోకోమోటివ్ లాగిన్ లాంచ్ బెడ్ నుండి ప్రయోగించారు. ఈ ప్రయోగంతో రష్యా, అమెరికా, చైనా వంటి ఎలైట్ జాబితాలో భారత్ చేరింది. రైల్‌కార్ ఆధారిత ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు లేదా ఐసీబీఎంలను ప్రయోగించగల సామర్థ్యం కలిగి ఉంది. "ఈ రకమైన మొట్టమొదటి ప్రయోగం ప్రత్యేకంగా రూపొందించిన, రైలు ఆధారిత మొబైల్ లాంచర్ నుండి నిర్వహించబడింది" అని రక్షణ మంత్రి అన్నారు. ముందస్తు షరతులు లేకుండా రైలు నెట్‌వర్క్‌లో కదలగల సామర్థనయం ఉంది. ఇది తక్కువ ప్రతిచర్య సమయం, క్రాస్-కంట్రీ మొబిలిటీని అనుమతిస్తుంది అని రాజ్‌నాథ్ సింగ్ తన ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. ఈ విజయవంతమైన పరీక్ష భారత్‌ను ఆన్-ది-మూవ్ రైలు నెట్‌వర్క్‌ల నుండి క్యానిస్టరైజ్డ్ లాంచ్ సిస్టమ్‌లను అభివృద్ధి చేసిన ఎంపిక చేసిన దేశాల సమూహంలో చేర్చింది అని రక్షణ మంత్రి పేర్కొన్నారు.



# బీహార్ ఎన్నికల బిజెపి ఇన్‌చార్జిగా ధర్మేంద్ర ప్రధాన్

### బెంగాల్‌కు భూపేందర్ యాదవ్, తమిళనాడుకు బైజయంత్ పాండ్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు బిజెపి ఎన్నికల ఇన్‌చార్జీలను ప్రకటించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇప్పటికే ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్ షా బీహార్‌లో విస్తృతంగా పర్యటిస్తూ అనధికారికంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారం నిలబెట్టుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగానే బిజెపి అగ్రనాయకత్వం ఆ పార్టీ అగ్రనేత, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జిగా నియమించింది. ప్రధాన్‌తోపాటు కేంద్ర జల్ శక్తి మంత్రి సిఆర్ పాటిల్, ఉత్తర్ ప్రదేశ్ మంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్యలను సహ ఇన్‌చార్జులుగా వ్యవహరించనున్నారు. మరో కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌ను పశ్చిమబెంగాల్‌కు ఇన్‌చార్జిగా ప్రకటించింది. ఆయనకు తోడుగా, త్రిపుర మాజీ సిఎం బిప్లబ్ కుమార్ దేబ్‌ను నియమించింది. ఢిల్లీకి చెందిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షుడు బైజయంత్ పాండాకు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించింది. పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహుల్ పాండాకు సహాయకారి పనిచేయనున్నాడు.

# వితంతువు ఆస్తులు పిల్లలు లేకుంటే భర్త వారసులకే

## సుప్రీం కోర్టు సంచలన తీర్పు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** హిందూ వారసత్వ చట్టంపై సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఒక హిందూ మహిళ వీలునామా రాయకుండా భర్త, పిల్లలు లేకుండానే చనిపోతే, ఆమె ఆస్తి పుట్టింటి కుటుంబానికి కాకుండా భర్త వారసులకే చెందుతుందని కోర్టు పేర్కొంది. ఈ విషయంలో హిందూ సంప్రదాయాలు, వివాహ వ్యవస్థను పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. హిందూ వారసత్వ చట్టం 1956లోని సెక్షన్ 15(1)(బి)ని సవాల్‌చేస్తూ దాఖలైన ఒక పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ బి.వి. నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారిస్తూ.. పిటిషనర్ల వాదనలకు ముందు కొన్ని ముఖ్య విషయాలను గుర్తు చేసింది. "ఇది హిందూ వారసత్వ చట్టం. హిందూ అంటే ఏమిటి, హిందూ సమాజం ఎలా నియంత్రించబడుతుంది, దాని అర్థం ఏమిటో దయచేసి గుర్తుంచుకోండి. మీరు ఆ పదాలను ఉపయోగించడానికి ఇష్టపడకపోవచ్చు కానీ కన్యాదానం జరిగినప్పుడు ఒక మహిళకు గోత్రం మారుతుంది, పేరు మారుతుంది. ఆమెభర్తనుంచి జీవన భృతిని కోరగలదు" అని ధర్మాసనం పేర్కొంది. జస్టిస్ నాగరత్న దక్షిణ భారతదేశంలోని కొన్ని సంప్రదాయాలనుకూడా ప్రస్తావించారు. "దక్షిణ భారత దేశంలో జరిగే వివాహాలలో.. ఒకగోత్రం నుంచి మరొక గోత్రంలోకి మారుతున్నట్లు ఆచారబద్ధంగా ప్రకటిస్తారు. మీరు ఈ వాస్తవాలన్నింటినీ విస్మరించలేరు" అని ఆమె అన్నారు. ఒక మహిళ వివాహం చేసుకున్న తర్వాత చట్టం ప్రకారం ఆమె బాధ్యత భర్త, అతని కుటుంబంపై ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆమె తన తల్లిదండ్రుల లేదా తోబుట్టువుల నుంచి జీవన భృతిని కోరలేదని గుర్తు చేసింది. ఒకమహిళ వివాహం చేసుకుంటే..చట్ట ప్రకారం ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించింది. అలాగే భర్త, అత్తమామలు, పిల్లలు, భర్త కుటుంబమే ఉంటుందని కోర్టే సమాధానం కూడాచెప్పింది. ఆమె తన సోదరుడిపై జీవన భృతి పిటిషన్ దాఖలు చేయలేదని కూడా వ్యాఖ్యా నించింది. ఒకమహిళకు పిల్లలు లేనట్లయితే.. ఆమె ఎప్పుడైనా వీలునామా రాసుకోవచ్చని జస్టిస్ నాగరత్న తెలిపారు. ఈ చట్టం అన్యాయం, వివక్షతో కూడుకున్నదని సీనియర్ అడ్వకేట్ కపిల్ సిబల్ వాదించారు. "ఒక పురుషుడు వీలునామా లేకుండా మరణిస్తే.. అతని ఆస్తి అతని కుటుంబానికి చెందుతుంది. మరి ఒకమహిళ పిల్లలులేనప్పుడు ఆమె ఆస్తి కేవలం ఆమె భర్త కుటుంబానికి మాత్రమే ఎందుకు చెందాలని ఆయన ప్రశ్నించారు. ఈ వాదనపై ధర్మాసనం స్పందిస్తూ న్యాయనిర్ణయాల ద్వారా వేల సంవత్సరాలుగా ఉన్న సంప్రదాయాలను మార్చడం సరికాదని హెచ్చరించింది.

# పెళ్లికోసమే మతమార్పిడి అయితే చెల్లదు!



### అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు

**అలహాబాద్, సెప్టెంబరు 25:** వివాహం కోసం జరిపే మతమార్పిడి చట్టవిరుద్ధమని తేలితే, ఆ వివాహానికి ఎలాంటి చట్టబద్ధత ఉండదని అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. అలాంటి పెళ్లి దానంతట అదే రద్దయిపోతుందని, చట్టం దృష్టిలో వారు భార్యాభర్తలుగా పరిగణించబడరని స్పష్టం చేసింది. ఒక జంట వివాహానికి సంబంధించిన కేసులో ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. హిందూ మతానికి చెందిన చంద్రకాంత, ముస్లిం మతానికి చెందిన మహమ్మద్ బిన్ కాసీం అలియాస్ అక్బర్ ప్రేమించుకున్నారు.

పెళ్లి చేసుకోవడం కోసం చంద్రకాంత ఇస్లాం మతంలోకి మారినట్లుగా ఓ సర్టిఫికెట్‌ను సృష్టించారు. ఖాన్‌కారే ఆలియా అరిఫీయా అనే సంస్థ ఈ ఏడాది ఫిబ్రవరి 22న ఈ ధ్రువపత్రం జారీ చేసినట్టుగా ఉంది. దాని ఆధారంగా మే 26న ఖాజీ వారికి ముస్లిం సంప్రదాయం ప్రకారం వివాహం జరిపించారు. అయితే, తమ కుమార్తెను మభ్యపెట్టి, నకిలీ సర్టిఫికెట్‌తో మతం మార్చి పెళ్లి చేసుకున్నారని చంద్రకాంత తల్లిదండ్రులు హైకోర్టును ఆశ్రయించారు. మరోవైపు, తమ వివాహంలో ఎవరూ జోక్యం చేసుకోకుండా ఆదేశాలుఇవ్వాలని కాసీంకూడా పిటిషన్ దాఖలు చేశారు. ఈ రెండు పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం అసలు నిజాన్ని రాబట్టింది. విచారణలో భాగంగా ఖాన్‌కారే ఆలియా అరిఫీయా సంస్థను కోర్టు వివరణ కోరగా, తాము చంద్రకాంతకు ఎలాంటి మతమార్పిడి సర్టిఫికెట్‌ను జారీ చేయలేదని ఆ సంస్థ కార్యదర్శి స్పష్టం చేశారు.

దీంతో సమర్పించిన ధ్రువపత్రం నకిలీదని నిర్ధారణ అయింది. దీని ఆధారంగా మతమార్పిడే చట్టవిరుద్ధమైనప్పుడు, దానిపై ఆధారపడి జరిగిన వివాహం కూడా చెల్లదని న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అయితే, ఆ జంట కలిసి జీవించాలనుకుంటే మరో మార్గం ఉందని కోర్టు సూచించింది. మతమార్పిడి అవసరం లేని ప్రత్యేక వివాహ చట్టం కింద వారు తమ పెళ్లిని రిజిస్టర్ చేసుకోవచ్చని, దాని ద్వారా తమ బంధానికి చట్టబద్ధత కల్పించుకోవచ్చని న్యాయస్థానం మార్గం చూపింది.

# ఐరాసలో నాకు అవమానం..

## దర్యాప్తుకోసం సీక్రెట్ సర్వీస్‌కు ట్రంప్ ఆదేశం



**న్యూయార్క్, సెప్టెంబరు 25:** ఐరాస జనరల్ అసెంబ్లీలో ప్రసంగించేందుకు వెళ్లే క్రమంలో ఎదురైన చేదు అనుభవాలపై ట్రంప్ సీరియర్‌గా స్పందించారు. సీక్రెట్ సర్వీస్ దానిపై దర్యాప్తు చేపట్టాలని ఆదేశాలు చేశారు. ఈ విషయాన్ని ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 'ఐరాసలో నిన్న నాకు అవమానం జరిగింది. ఒక్కసారి, రెండుసార్లు కాదు.. ఏకంగా మూడు దురదృష్టకర ఘటనలు జరిగాయి. తొలుత పైకి వెళుతున్న ఎస్కలేటర్ ఆగిపోయింది. ఆ తర్వాత టెలిప్రాంప్టర్ పని చేయలేదు. అది దాదాపు 15 నిమిషాలు ఆగిపోయింది. కానీ, నా ప్రసంగానికి అద్భుతమైన రివ్యూలు వచ్చాయి' అని పేర్కొన్నారు. ఇక ఆడిటోరియంలోని సౌండ్ సిస్టమ్ ఘోరంగా ఉందని ఎద్దేవాచేశారు. తాను మాట్లాడిన తర్వాత భార్య మెలానియా వైపు చూడగా.. ఆమె ఒక్క ముక్క కూడా వినిపించలేదని పేర్కొన్నారు. ఇది ఏదో యాదృచ్ఛికంగా జరిగింది కాదు. ఈ మూడూ ఉద్దేశపూర్వకంగా చేసినవే అని పేర్కొన్నారు. ఈలోపాలపై దర్యాప్తు చేపట్టాలని ఐరాస సెక్రటరీ జనరల్‌కు లేఖ రాస్తానని చెప్పారు. దీనిలో సీక్రెట్ సర్వీస్‌ను భాగస్వామి చేయాలన్నారు. అయితే దీనిపై ఐరాస ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ స్పందిస్తూ.. అమెరికా అధ్యక్షుడి బృందంలోని ఓ విడియోగ్రాఫర్ ట్రంప్-మెలానియాను ఎదుటినుంచి చిత్రీకరిస్తూ ఎస్కలేటర్ సేఫ్టీ వ్యవస్థను పొరబాటున నొక్కి ఉండొచ్చని తమ దర్యాప్తులో భావిస్తున్నామన్నారు. భార్య మెలానియాతో కలిసి సర్వప్రతినిధి సభకు వచ్చిన ఆయన.. సమావేశ ప్రాంగణానికి చేరుకునేందుకు ఎస్కలేటర్ ఎక్కారు.

వారిద్దరూ అలా అడుగుపెట్టారో, లేదో ఆ యంత్రం హఠాత్తుగా ఆగిపోయింది. వారు కాస్త తూలినట్లయ్యారు. దీంతో ఒక్క క్షణం అంతా బిత్తరబోయారు. మెలానియా కాస్త చొరవగా మెట్లెక్కి వెళ్లారు. ఆమె వెంటే ట్రంప్ అడుగులు వేశారు. ఈ విషయాలను ఆయన సమావేశంలో ప్రస్తావించారు. 'ఈ రోజు రెండు విషయాలు ప్రతికూలంగా జరిగాయి. ఒకటి చెత్త ఎస్కలేటర్.. రెండోది పనిచేయని టెలిప్రాంప్టర్. థాంక్యూ వెరీమచ్' అంటూ వ్యంగ్యంగా ప్రసంగాన్ని ప్రారంభించారు.

# సౌదీ గ్రాండ్ ముఫ్తీ కన్నుమూత

**దుబాయి, సెప్టెంబరు 25:** సౌదీ సామ్రాజ్యానికి ఇస్లామిక్ వ్యవహారాల సలహాదారుగా సుమారు రెండు దశాబ్దాలకుపైబడి పనిచేసిన గ్రాండ్‌ముఫ్తీ షేక్ అబ్దుల్ అజజ్ బిన్ అబ్దుల్లా బిన్ మొహ్మద్ ఆల్‌షేక్ కన్నుమూసారు. సౌదీ సామాజిక సరళీకరణకు కృషిచేసిన ఇస్లామిక్ పండితునిగా ఆయనకు పేరు ప్రఖ్యాతులు లభించాయి. గ్రాండ్ ముఫ్తీగా ఆయన సున్నీ ముస్లిం ప్రపంచంలో కీలక పాత్రపోషించారు. మహిళలడ్రైవింగ్‌కుఅనుమతించడాన్ని సినిమా థియేటర్ల ప్రారంభాన్ని, సామాజిక సరళీకరణను సమర్థించారు. ఉగ్రవాదసంస్థల కార్యకలాపాలు తీవ్రంగా వ్యతిరేకించారు. ముఫ్తీ మరణంతో సౌదీ అరేబియా ఒకగొప్ప విజ్ఞాన నిపుణుడిని కోల్పోయిందని సౌదీ రాజాస్థానం ప్రకటన విడుదలచేసింది.

# జుబిన్‌గార్గ్ మృతిపై సమగ్ర దర్యాప్తునకు సిట్ ఏర్పాటు: అసోం సిఎం మహంత

**గువాహతి, సెప్టెంబరు 25:** అస్సామీ గాయకుడు జుబిన్‌గార్గ్ మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపించేందుకు అస్సాం ప్రభుత్వం 10 మంది సభ్యులతో సిట్ ఏర్పాటుచేసింది. సిఐడి స్పెషల్ డైరెక్టర్ జనరల్ ఎంపి గుప్తా ఈ సిట్‌కు నేతృత్వం వహిస్తారు. నిర్దిష్టమైన వ్యవధిలోపు సమగ్ర నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వశర్మ ఆదేశాలు జారీచేసారు. గార్గ్ మృతికి సంబంధించి ఎవరి ప్రమేయం ఉన్నప్పటికీ ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. గార్గ్ మృతదేహంనుంచి సేకరించిన నమూనాలను సిఎఫ్ఎస్ఎల్‌కు పంపించామని సమగ్ర పరీక్షల నివేదిక వచ్చినతర్వాత మరింత వేగం పుంజుకుంటుందన్నారు. సిట్‌కు దర్యాప్తులో పూర్తిస్వేచ్ఛనిస్తున్నట్లు తెలిపారు. గార్గ్ తన స్నేహితులు, సహచరులతో ఈత కొడతుండగానే సముద్రంలో మునిగి చనిపోయారని చెపుతున్నారు. ఇందుకు సంబంధించి అస్సాంరాష్ట్రం మొత్తంగా కనీసం 54 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. దీనితో సిఎం గార్గ్ మృతిపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. గాయకుడు, గీతరచయిత, నటుడు, చిత్రనిర్మాత అయిన 52 ఏళ్ల జుబిన్‌గార్గ్ ఈనెల 19 నుంచి 22వరకూ ఈశాన్య ఉత్సవాలు నిర్వహించేందుకు సింగపూర్‌కు వెళ్లారు. అస్సాం పారిశ్రామికవేత్త శ్యాంకను మహంతా ఈ వేడుకలను నిర్వహించారు. ఆరోగ్యం సజావుగా లేకున్నా గార్గ్‌ను ఈతకొట్టేందుకు ఎవరు అనుమతించారన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. సిట్‌దర్యాప్తుపై గార్గ్ సతీమణి, ఫ్యాషన్ డిజైనర్ గరిమా సైకియా గార్గ్ స్పందించారు. అస్సాం ప్రభుత్వం, దర్యాప్తుపైనా తనకు పూర్తి నమ్మకం ఉందని అన్నారు.

# సంక్షిప్తంగా..

### ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడికి ఐదేళ్లు జైలు, లక్ష యూరోల జరిమానా



**పారిస్, సెప్టెంబరు 25:** ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీకి ఐదేళ్ల జైలు శిక్ష పడింది. అంతర్జాతీయ వేదికపై లిబియా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడానికి బదులుగా అక్రమ నిధులు పొందడానికి గడాఫీతో ఒప్పందం కుదుర్చుకున్నారని సర్కోజీపై ఆరోపణలొచ్చాయి. చట్టవిరుద్ధమైన నిధులపై లిబియాతో నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు పారిస్ కోర్టుగా దోషిగా తేల్చింది. ఐదేళ్ల జైలు విధిస్తూ గురువారం తీర్పు వెలువరించింది. లక్ష యూరోల జరిమానా విధించింది. అవినీతితో సహా ఇతర ఆరోపణల నుంచి సర్కోజీని నిర్దోషిగా ప్రకటించారు. గడాఫీతో అలాంటి ఒప్పందం కుదుర్చుకున్నారని లేదా లిబియా పంపిన డబ్బు సర్కోజీ ప్రచార ఖజానాకు చేరుకుందని అనడానికి ఎటువంటి రుజువు లేదని న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు. నికోలస్ సర్కోజీకి శిక్ష విధించడంఅంటే, అతను అప్పీలు దాఖలు చేయాలావద్దా అనే దానితో సంబంధం లేకుండా సర్కోజీ జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. కోర్టు తీర్పు అనంతరం నికోలస్ సర్కోజీ మీడియాతో మాట్లాడుతూ, తాను నిర్దోషినని, కోర్టు తనకు ఐదేళ్ల జైలు శిక్ష విధించిన తీర్పుపై అప్పీలు చేస్తానని అన్నారు.

### ఇండియాకు పెద్ద అభిమానినే కానీ..: అమెరికా మంత్రి క్రిస్‌రైట్

**న్యూయార్క్, సెప్టెంబరు 25:** తమ అద్భుత మిత్ర దేశమైన భారత్‌తో అమె రికా ఇంధన సహకారాన్ని విస్తరించుకోవాలని కోరుకుంటున్నట్లు అగ్రరాజ్య ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్ తెలిపారు. ఉభయ దేశాల మధ్య ఇంధన, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారాన్ని బలోపేతం చేసే అంశంపై భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో చర్చించినట్లు వెల్లడించారు. న్యూయార్క్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో క్రిస్ రైట్ ఈ వ్యాఖ్యలుచేశారు. ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోలు అంశాన్నీ ఆయన ప్రస్తావించారు. 'నేను భారత్‌కు పెద్ద అభిమానిని. ఆ దేశమంటే మాకు చాలా ఇష్టం. ప్రపంచం లోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌తో ఇంధన వాణిజ్యాన్ని మరింత పెంచుకునేందుకు మేం ఎదురుచూస్తున్నాం. అయితే, ప్రస్తుతం ఆ దేశం మరో విషయంలో (రష్యా చమురు కొనుగోలును ఉద్దేశిస్తూ) చిక్కుకుంది' అని క్రిస్ రైట్ అన్నారు.

### మిగ్ - 21 వీడ్కోలులో స్క్వాడ్రన్ లీడర్ ప్రియాశర్మ!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** వాయుసేన తన ఒకప్పటి తురుపుముక్క మిగ్-21 ఫైటర్ జెట్లకు ఘనంగా తుది వీడ్కోలు పలికేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో స్క్వాడ్రన్ లీడర్ ప్రియాశర్మ పేరు వార్తల్లో నిలిచింది. వాయుసేన చీఫ్ ఎపి సింగ్‌తో పాటు చివరి సార్టిలో పాల్గొనే పైలట్లలో ఈమె కూడా ఒకరు. సెర్మోనియల్ ఫ్లైపాస్ట్‌కు నిర్వహించిన రిహార్సల్స్‌లో ప్రియాశర్మ పాల్గొన్నారు. పాంథర్స్‌గా పిలిచే 23వ స్క్వాడ్రన్‌కు చెందిన మిగ్-21లు దీనిలో పాల్గొననున్నాయి. రాజస్థాన్‌లోని ఝున్‌ఝున్‌ను జిల్లాకు చెందిన ప్రియ ఇంజనీరింగ్ తర్వాత తండ్రి అడుగుజాడల్లోనే నడిచి వాయుసేనలో చేరారు. తన బ్యాచ్‌లో ఆమె ఒక్కరే మహిళ కావడం విశేషం. 2018లో 2018లో దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ప్రియాశర్మ గ్రాడ్యుయేషన్ చేశారు.

### పదిరోజుల్లో కేజివాల్‌కు ఇంటిని కేటాయిస్తాం: కేంద్రం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు పది రోజుల్లోగా ప్రభుత్వ నివాసం కేటాయిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ మేరకు ఢిల్లీ హైకోర్టుకు తెలియజేశారు. గురువారం వర్చువల్‌గా కోర్టు విచారణకు హాజరైన ఆయన జస్టిస్ సచిన్ దత్తాకు హామీ ఇచ్చారు. 'ఈరోజు నుంచి పది రోజుల్లోగా ఆయనకు (కేజ్రీవాల్) తగిన వసతి కేటాయిస్తాం. మీరు నా స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయవచ్చు' అని అన్నారు. కాగా, 2024 అక్టోబర్‌లో ఢిల్లీ సిఎం పదవినుంచి వైదొలిగిన అరవింద్ కేజ్రీవాల్, ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లోని అధికార నివాసాన్ని ఖాళీచేశారు. నాటినుంచి మండి హౌస్ సమీపంలోని మరో పార్టీసభ్యుడి అధికారిక గృహంలో ఆయన నివసిస్తున్నారు.

### హాస్టల్ భవనంపైనుంచి దూకి ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

**పాట్నా, సెప్టెంబరు 25:** ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థిని హాస్టల్ బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ప్రిన్సిపాల్ వేధిస్తున్నట్లు విద్యార్థులుఆరోపించారు. బీహార్ రాజధాని పాట్నా సమీపంలోని చాంది ఇంజినీరింగ్ కాలేజీలో ఈ సంఘటనజరిగింది. ముంగేర్ జిల్లాలోని బరియార్‌పూర్ బ్లాక్‌కు చెందిన ఇంజినీరింగ్ రెండో ఏడాది విద్యార్థిని 20 ఏళ్ల సోనమ్ కుమారి సివిల్ ఇంజనీరింగ్ చదువుతోంది. బుధవారంరాత్రి హాస్టల్ బిల్డింగ్ మూడో అంతస్తు నుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడింది. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్ నందన్, స్టూడెంట్లను వేధించడంతోపాటు బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. సోనమ్ రక్తం మడుగుల్లో అరగంట పడి ఉన్నప్పటికీ కాలేజీవాహనంలో ఆమెను హాస్పిటల్‌కుతరలించేందుకు ప్రిన్సిపాల్ నిరాకరించినట్లు విమర్శించారు.తర్వాత స్థానికఆసుపత్రికి తరలించగా అప్పటికేఆమెమరణించినట్లు డాక్టర్లు ధృవీకరించారు.

# సింధుజలాలు ఉత్తరాదికి మళ్లించే భారీ ప్రాజెక్టుకు శ్రీకారం



## డిపిఆర్ తయారీ ఎల్అండ్‌టికి అప్పగింత

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** ఉత్తరాది రాష్ట్రాల నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సింధూ నదీ వ్యవస్థలో భారీ మార్పులకు కేంద్రంలో మోడీ సర్కారు సిద్ధమైంది. సింధూ నదిపై భారీ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టి 2029 ఎన్నిలకు ముందే సిద్ధం చేసే దిశగా అడుగులు వేస్తోంది. సింధూ నది వ్యవస్థలో భాగమైన సింధు, దాని ఉపనది బియాస్‌ను కలుపుతూ 14 కి.మీ పొడవైన సొరంగం నిర్మించేందుకు డిపిఆర్ సిద్ధమవుతోంది. ప్రాజెక్ట్ సమగ్రనివేదిక తయారీ బాధ్యతలను ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ లార్సెన్ అండ్ టుబ్రో (ఎల్ అండ్ టి)కి అప్పగించారు. మొత్తం 113 కి.మీ. పొడవైన కాల్వ ద్వారా సింధూ నది జలాలను ఉత్తరాది రాష్ట్రాలకు మళ్లించే అంశాన్ని కూడా సమీక్షించినట్టు తెలుస్తోంది. ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య 1960లో సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి తర్వాత 'నీళ్లు, రక్తం కలిసి ప్రవహించలేవు' అని పేర్కొంటూ ఈ ఒప్పందాన్ని తాత్కాలికంగా భారత్ నిలిపివేసింది. అప్పటి నుంచి సింధూ నదీ జలాల వాటాను పూర్తిగా వినియోగించుకునేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఇవి కార్యరూపం దాల్చేలా ఇంటర్ బేసిన్ సింధు జలాల బదిలీ పథకం కింద ఒక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను ప్రభుత్వ అత్యున్నత స్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో అత్యంత సవాల్‌గా నిలిచేది 14 కిలోమీటర్ల సొరంగం నిర్మాణం అని అధికార వర్గాలు చెబుతున్నాయి. అలాంటి సొరంగానికి పర్వత రాళ్లపై సవివరంగా అధ్యయనం అవసరం ఉంటుంది. రాళ్ల బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో సొరంగాన్ని పైపుల ద్వారా వేయాల్సి ఉంటుంది. దీనిపై ప్రభుత్వానికి డీపీఆర్ నివేదిక అందిన తర్వాతే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి. త్వరగా, సురక్షితంగా సొరంగ తవ్వకానికి బోరింగ్ మెషీన్లు, రాక్ షీల్డ్ టెక్నాలజీని వినియోగించాలని ప్రతిపాదించారు. జమ్మూ కశ్మీర్ కథువా జిల్లాలోని ఉఝా బహుళార్థకసాధక ప్రాజెక్ట్‌కు ఈ సొరంగాన్ని అనుసంధానం చేసి, రావి ఉపనది ఉఝా నదినుంచి నీటిని బియాస్ బేసిన్‌లోకి తరలిస్తారు. ఈ సొరంగంతో రావిబియాస్ సుట్లెజ్ వ్యవస్థ సింధు బేసిన్‌తో అనుసంధానమవుతుంది. దీని ద్వారా సింధూ నది జలాల్లో భారత్ తన వాటాను గరిష్ఠంగా వినియోగించుకునే అవకాశం లభిస్తుంది. అధికార వర్గాల అంచనాల ప్రకారం ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి మూడు నుంచి నాలుగేళ్ల పడుతుందని, 2028 నాటికి సిద్ధం కావచ్చని అంటున్నారు. దీనికి రూ.నాలుగునుంచి ఐదువేల కోట్ల వరకు వ్యయమవుతుందని అంచనా.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# చట్టపరమైన దత్తతే శ్రేయస్కరం

## జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరు ప్రభాతవార్త :** చట్టపరమైన దత్తత తీసుకోవడం పిల్లలు లేని దంపతులకు శ్రేయస్కరమని జిల్లా కలెక్టర్ వెట్రీ సెల్వి అన్నారు. . మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిశు గృహ నందు ఆశ్రయం పొందుతున్న ఏడు నెలలు వయసు కలిగిన రామ్ చరణ్ అనే బాబును కేరింగ్స్ ద్వారా నాలుగు సంవత్సరముల క్రితం రిజిస్ట్రేషన్ చేసుకున్న పిల్లలు లేని తెలంగాణ రాష్ట్రమునకు చెందిన దంపతులు సర్గం. ఆంజనేయులు మరియు గాయత్రి R/o మహబూబ్ నగర్, మహబూబ్ జిల్లా, వారు దత్తత కార్యక్రమంలో భాగంగా వారి యొక్క అన్ని డాక్యుమెంట్స్ సరిగా చూసిన తర్వాత జిల్లా దత్తత కమిటీ వారు అప్రూవల్ ఇచ్చిన తరువాత ప్రీ అడాప్షన్ పోస్టర్ కేర్ గా ఈరోజు సదరు బాబును దంపతులకు కలెక్టర్ వెట్రి సెల్వి చేతుల మీదుగా అందించారు. తదుపరి రెండు నెలల తర్వాత సదరు దత్తత తల్లిదండ్రులు బాబుతో సహా కలెక్టర్ ముందు హాజరయ్యి ఫైనల్ దత్తత ధ్రువీకరణ పత్రమును పొందవలసి ఉంటుంది. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు ఎవరైనా కానీ దత్తత తీసుకోవాలనుకున్న



వారు కేరింగ్స్ పోర్టల్ ద్వారా చట్టబద్ధమైన దత్తతకు వెళ్లవలసిందిగా తెలియజేసినారు. దత్తత నియమ నిబంధనల గురించి విస్తృత ప్రచారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించవలసిందిగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి పి శారద, జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సిహెచ్ సూర్యచక్ర వేణి, శిశు గృహ మేనేజర్ శ్రీమతి భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## జెట్టిపాలెంలో శ్రీదేవి నవరాత్రుల మహోత్సవాలు



మొగల్తూరు సెప్టెంబరు 25 (ప్రభాతవార్త): జెట్టిపాలెం గ్రామంలో శ్రీ పైడి మారమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శ్రీదేవి నవరాత్రుల మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నాలుగోవ రోజు రామన్నపాలెం గ్రామపంచాయతీ ఆరో వార్డు సభ్యుడు కట్ట సత్యనారాయణ, లలిత కుమారి, కట్ట పవన్, కట్ట దివ్య కుటుంబ సభ్యులు ఉత్సవ శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు అత్యంత వైభవముగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. శ్రీ పైడి మారమ్మ ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

# నల్ల బంగారం గనులు తవ్వకానికి గ్రీన్ సిగ్నల్

**- చింతలపూడి, లింగపాలెం చాట్రాయి మండలాల్లో బొగ్గు తవ్వకాలకు రంగం సిద్ధం**

**- అక్టోబర్ 27 టెండర్ దాఖలకు తుది గడువు**







ప్రభాతవార్త చాట్రాయి : చింతలపూడి నియోజకవర్గంలోని చింతలపూడి లింగపాలెం మండలాలతో పాటు చాట్రాయి మండలంలోని సోమవరం గ్రామంలో బొగ్గు తవ్వకాలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు టెండర్ ప్రక్రియ కూడా పూర్తి కాగా అక్టోబర్ 27 టెండర్ కు చివరి తేదీగా ప్రకటించగా నవంబర్ నెలాఖరుకు వేలం పూర్తి అవుతుందని అధికారికంగా ప్రకటన విడుదల అయింది. దీంతో ఈ ప్రాంతం ఆంధ్ర సింగరేణిగా మారనుందని తెలుస్తోంది. ఈ ప్రాంతంలో బొగ్గు తవ్వకాలు ప్రారంభమైతే ఆంధ్ర రాష్ట్రానికి పెద్ద ఎత్తున ఆదాయం వస్తుందని అధికారులు అంచనాలు వేస్తున్నారు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో యువతకు ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా కలుగుతుందని దీనికి తోడు ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం పెరిగి చిన్న వ్యాపారస్తులు కూడా పుంజుకునే అవకాశం ఉందని ఈ ప్రాంత ప్రజలు భావిస్తున్నారు. ఈ ప్రాంతంలో బొగ్గు నిల్వల ద్వారా 8, మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని 60 ఏళ్ల పాటు బొగ్గు ఉత్పత్తి కొనసాగే అవకాశాలు ఉన్నట్లు అధికారులు అంచనాలు వేశారు. ఏలూరు జిల్లాలోని చింతలపూడి మండలం రేచర్ల బొగ్గు బ్లాక్ తో పాటు దేశవ్యాప్తంగా 13 బ్లాక్లు కలిపి టెండర్ ఆహ్వానించినట్లు తెలిసింది. రేచర్ల కేంద్రీకృతంగా యర్రగుంటపల్లి, సీతానగరం, మేడిశెట్టి వారి పాలెం, లింగగూడెం, రాఘవాపురం తదితర గ్రామాల్లో బొగ్గు నిల్వలు ఉన్నట్లు నిర్ధారించారు. ఆంధ్ర తెలంగాణ సరిహద్దుల్లో ఉన్న ఈ ప్రాంతంలో బొగ్గు నిల్వలు గరిష్ఠంగా ఉన్నట్లు అధికారులు పరిశీలనలో తేలింది. చాట్రాయి మండలం సోమవరం నుండి చింతలపూడి, టీ నర్సాపురం, జంగారెడ్డిగూడెం మండలాల మీదుగా నాణ్యమైన బొగ్గు నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించారు. ఇతర రాష్ట్రాల్లో లభించే బొగ్గుతో పోలిస్తే ఇక్కడ అత్యంత నాణ్యమైన గ్రేడ్ వన్ రకం బొగ్గు ఉన్నట్లు పరిశోధన సంస్థ ప్రభుత్వానికి నివేదిక అందజేసినట్లు సమాచారం. బొగ్గు నిల్వలు కూడా భూ ఉపరితలానికి 500 మీటర్ల లోతులోనే నిక్షేపాలు ఉన్నాయని లక్నో కు చెందిన బీర్బల్ సహని ఇన్స్టిట్యూట్ ఆఫ్ పాలియో బోటనీ అనే సంస్థ వెల్లడించినట్లు అధికార వర్గాలు తెలియజేస్తున్నాయి. సౌత్ వెస్ట్ పినాకిల్ సంస్థ మరో సంస్థతో కలిసి చింతలపూడి ప్రాంతంలో 120 పాయింట్లు గుర్తించి ఆధునిక రిగ్గులతో డ్రిల్లింగ్ చేపట్టగా 65 వేల మీటర్లు లోతున బొగ్గు ఉన్నట్లు తేల్చారు. చాట్రాయి మండలం సోమవరం ప్రాంతంలో 2000 నుండి 3,000 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు ఉన్నట్లు అధికారులు తేల్చారు. అయితే ఆంధ్రప్రదేశ్ లో బొగ్గునిక్షేపాలు మొట్టమొదటిసారిగా వెలుగులోకి రావడంతో ఈ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఇటీవల కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఏదేమైనా బొగ్గునిక్షేపాలు వెలికి తీస్తే ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతాయని ప్రజలు భావిస్తున్నారు.

# ఎన్సిసి కి 20 మంది ఎంపిక




నరసాపురం ప్రభాతవార్త :స్థానిక శ్రీ వైన్ కళాశాల నందు,7(A) నేవల్ యూనిట్ వారి ఎన్. సి. సి. ఎన్ రోల్ మెంట్ - 2025 వ సంవత్సరానికి గాను ప్రవేశాల ప్రక్రియ ఈరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించారు. లెఫ్ట్ నెంట్ ఎస్. రౌత్రాయ్ అధ్యక్షతన విద్యార్థినీ విద్యార్థులకు శరీర ధారుడ్య పరీక్షలు, రాత పరీక్షలు, ఆరోగ్య పరీక్ష మరియు ముఖాముఖి పరీక్ష ద్వారా 20 మంది విద్యార్థినీ విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని లెఫ్ట్ నెంట్ ఎస్. రౌత్రాయ్ తెలియచేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. హెచ్ కనకరావు గారు, డీన్ మరియు ఐ. క్యూ. ఏ. సి. కో ఆర్డినేటర్ డాక్టర్ గంధం రామకృష్ణ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను అభినందించారు. కళాశాల ఏ .ఎన్ .ఓ. సబ్ లెఫ్ నెంట్ జి. సునీత మరియు 7(A) నేవల్ యూనిట్ పి. ఐ స్టాఫ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.





## సాంస్కృతిక కార్యక్రమాలతో భాష్యం పాఠశాలలో దసరా సంబరాలు:

### ప్రిన్సిపాల్ ఎన్ వి అప్పారావు ఆధ్వర్యంలో:





పెనుగొండ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త : స్థానిక కంబాల వారి వీధిలో గల భాష్యం పాఠశాలలో ది:25-09-25 గురువారం నాడు విద్యార్థులు తమ ఉపాధ్యాయులతో కలిసి దసరా పండుగ వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకున్నారని ప్రిన్సిపాల్ ఎన్ వి అప్పారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులంతా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారులు ప్రదర్శించిన నవదుర్గ వేషధారణ, మహిషాసురవధ నాటకం, రావణ సంహారం, పాండవుల ఆయుధపూజ మొదలగునవి ఎంతో ఆకర్షణీయంగా మన సంస్కృతి ఇతిహాసాల గొప్పదనానికి దర్పణాలుగా ఉన్నాయి. అనంతరం ప్రిన్సిపల్ ఎన్ వి అప్పారావు మాట్లాడుతూ చెడు మీద మంచి విజయం సాధించిన ప్రతీకగా దసరా ఉత్సవాల నిలుస్తా యి ఈ పండుగను ప్రాంతాలవారీగా విజయదశమి (దసరా), బతుకమ్మ వంటి వివిధ పేర్లతో పిలుస్తారని ఆ చల్లని తల్లి లాలనతో ప్రేమతో కరుణ చూపుతోందని తప్పు చేస్తే కాళికై దండిస్తుందని ఆ చల్లని తల్లి అందర్నీ కరుణతో చూడాలని కోరుకుంటూ అందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాష్యం జోనల్ ఇన్చార్జ్ వి శ్రీమన్నారాయణ రెడ్డి, వాన్స్ ఇంచార్జ్ శ్రీమతి రాణి రోజాజీ,ఉపాధ్యాయ- ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

నరసాపురం లో జరిగిన స్వచ్ఛత ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య మరియు సిబ్బంది. ప్రభాతవార్త నరసాపురం




# అసెంబ్లీలో గళం విప్పిన కైకలూరు ఎమ్మెల్యే

## తనదైన శైలిలో వైసిపి అరాచకాలను వివరించిన కామినేని



కైకలూరు సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త): కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో గత వైసిపి ప్రభుత్వం చేసిన విధ్వంసాలపై తన గళం విప్పారు. వైసిపి పరిపాలించిన 5 ఏళ్లలో ప్రజలపై, నాయకులపై, అధికారులపై జరిగిన దాడులను దుశ్చర్యలను గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాంతి భద్రతల విషయంలో పార్టీబలం, మతం, ప్రాంతం చూడటేదన్నారు. రాయలసీమలో ఫ్యాక్షన్ లేదంటే దానికి కారణం 1995 నుండి 2004 వరకు చంద్రబాబు నాయుడు తీసుకున్న చర్యలే అని గుర్తు చేశారు. అదే జగన్మోహన్ రెడ్డి అయితే రౌడీయిజాన్ని సొంత పార్టీ నేతలతో ప్రోత్సహించారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరో బీహార్ లా మారిందని మీడియాలో వార్తలు వస్తుంటే వాటా బాధ కలిచివేసిందన్నారు. పాలిటిక్స్ ని క్రిమినలైజ్ చేశారన్నారు. చంద్రబాబుని ఎంతో ప్లాన్ గా అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. జగన్ అధికారం అడ్డుపెట్టుకుని సొంత పార్టీ ఎంపీ పై జరిపిన దాడి,మాజీ మంత్రులపై చేసిన దాడులు,తప్పుడు కేసులు, ఆడబిడ్డలు అని కూడా చూడకుండా అమరావతి రైతులపై చేసిన దాడిని తలుచుకుంటే హిట్లర్ కూడా జగన్మోహన్ రెడ్డి ముందు దిగదుడుపే అన్నట్లుగా రాష్ట్రాన్ని చిన్నా భిన్నం చేశాడన్నారు. తప్పు ని తప్పు అని చెబితే కేసులు పెట్టడం జైలులో పెట్టి కొట్టించటం ఒక రకమైన రాక్షస పాలన చేశారని పేర్కొన్నారు. అపోజిషన్ పార్టీ ఆఫీస్ పై దాడి చేయించడం, మాజీ ముఖ్యమంత్రి ఇంటిపై రౌడీలను తీసుకువెళ్లి గొడవ చేసిన మంత్రికి మంత్రి పదవులు ఇవ్వడం, పదవుల కోసం ఆ పార్టీ నాయకులు చేసిన గొడవలు మునుపెన్నడు తాను చూడలేదన్నారు.వైసిపి చేసిన అరాచకాలను సభలో అధ్యక్ష.. అధ్యక్షా అంటూ తనదైన శైలిలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తన వాణిని వినిపించడంతో కైకలూరు నియోజకవర్గ ప్రజలందరూ హర్షం వ్యక్తం చేశారు.

## సేవకు ప్రతిరూపం ఎన్ ఎస్ ఎస్ టీమ్





నరసాపురం ప్రభాతవార్త : సీతారాంపురం స్వర్ణాంధ్ర కాలేజీలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ కేవీ సత్యనారాయణ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవకు ప్రతిరూపం అని సేవ ద్వారానే విద్య అనేది సార్థకం అవుతుందని చెప్పారు. కళాశాల కోశాధికారి కె వెంకటేశ్వర స్వామి మాట్లాడుతూ నేటి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రేపటి భవిష్యత్తుకు కాబోయే నాయకులని చెప్పారు. కళాశాల డైరెక్టర్ అద్దాల శ్రీహరి గారు మాట్లాడుతూ నేటి యువత దేశానికి వెన్నెముకని ఎన్ఎస్ఎస్ సేవ ద్వారా యువత దృఢంగా తయారవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ కి అలాగే కాలేజీకి ఎన్నో సంవత్సరాలుగా అత్యున్నత సేవలందిస్తున్న బోధ నేత సిబ్బందికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో క్రియేటివ్ కార్యక్రమాలతో అలాగే ఎకడమిక్ కార్యక్రమాల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ టి వి వి ప్రసాద్ , ఎస్ కీర్తి కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ గోపీచంద్, ఎస్ %&%హెచ్ విభాగాధిపతి వి స్వామినాథం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ విశ్వమహేశ్వరరావు, ఎంవీ కృష్ణమోహన్, వివిధ విభాగాధిపతులు, టీచింగ్, నాన్ టీచింగ్, వాలంటీర్లు మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## బింకం అనిల్ చక్రవర్తి ఆధ్వర్యంలో ప్రపంచ ఫార్మసిస్టు దినోత్సవ వేడుకలు







తణుకు, సెప్టెంబర్25 (ప్రభాతవార్త): పశ్చిమ గోదావరి జిల్లా ఫార్మసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బింకం అనీల్ చక్రవర్తి ఆధ్వర్యంలో ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుకలు తణుకులో గురువారం ఘనంగా నిర్వహించారు. పశ్చిమ గోదావరి జిల్లా మండల వర్తక సంఘం భవనములో జరిగిన ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు రిజిస్టర్ ఫార్మసిస్టుల సమస్యల కోసం చర్చించారు. రాష్ట్రంలోని ఫార్మసిస్టులందరూ ఐక్యతగా ఉంటూ తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని మెరుగైన సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అనిల్ చక్రవర్తి తెలిపారు. ఈ సమావేశంలో తణుకు డ్రగ్ ఇన్స్పెక్టర్ మల్లిఖార్జున్, తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రి డి.సి.ఓ యార్ల వెంకటేశ్వరరావు, తణుకు కెమిస్ట్ %&% డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యదర్శి రాము, ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇమ్మంది నాగ కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫార్మసిస్టులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ వే ఫౌండేషన్ చైర్మన్ బింకం అనిల్ చక్రవర్తి ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఆలమూరులో రోడ్డు ప్రమాదం,

## ఇద్దరు యువకులకు గాయాలు,





పెనుమంట్ర-(ప్రభాతవార్త,: మండలంలోని ఆలమూరులో గురువారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఆలమూరు గ్రామంలో పెనుమంట్ర వెళ్లే దారిలో ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఇద్దరు యువకులు గాయాల పాలయ్యారు. ద్విచక్ర వాహనదారుడికి ఆటోకు ఉన్న యాంగులర్ కడుపులో వెళ్లిపోవడంతో పరిస్థితి విషమంగా మారింది. సమాచారం అందుకున్న పెనుమంట్ర పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని క్షతగాత్రులను 108లో తణుకు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.


## “నేషనల్ ఫార్మసీ డే సందర్భంగా విద్యార్థుల ప్రతిభ ఆవిష్కరణ”

ఏలూరు, సెప్టెంబర్, 25 : (ప్రభాతవార్త) : దసరా మరియు దీపావళి పండుగలను పురస్కరించుకొని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం సరి కొత్త వస్త్రాలపై 40% డిస్కౌంట్ మరియు ఎంపిక చేసిన చేనేత వస్త్రాలపై 45% %&% 67% డిస్కౌంట్ ను ఇస్తున్నట్లు ఆప్కో రాజమండ్రి మండల వాణిజ్య అధికారి కె. పెద్ది రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరు జిల్లా లోని సి. ఆర్ రెడ్డి షో రూమ్, నేత బజార్ భవనం, సర్. సి.ఆర్ రెడ్డి కళాశాల ఎదురుగా గల ఆప్కో విక్రయ శాలలలో పై ఆఫర్ లు అందించనున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలందరూ ఆప్కో విక్రయ శాలలు సందర్శించి దసరా మరియు దీపావళి సందర్భంగా తమకు కావలసిన రాజమండ్రి, బందరు ,వెంకటగిరి, మాధవరం, చీరాల, ఉప్పాడ చీరలు , షర్టింగ్ ,దోవతులు, దుప్పట్లు, లుంగీలు, టవల్స్ మొదలగు చేనేత వస్త్రాలు కొనుగోలుచేసి చేనేత వస్త్ర పరిశ్రమను ప్రోత్సహించి చేనేత కార్మికులను ఆదరించగలరని ఆయన తెలిపారు.

## బొక్క వారి గూడెంలో సామూహిక కుంకుమ పూజలు

మొగల్తూరు సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త) పేరుపాలెం నార్త్ గ్రామంలోబొక్క వారిగూడెం శ్రీ రామాలయం నందు శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నాలుగవ రోజు గురువారం శ్రీ కనకదుర్గమ్మ వారికి గ్రామానికి చెందిన భక్తులు సామూహిక కుంకుమ పూజలు ఘనంగా జరిపారు. కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

## శ్రీ వాసవి శాంతి ధామ్‌లో
### రాజసంగా దర్బార్ రాజకుమారి వేషధారణలో దర్శనమిచ్చిన వాసవి అమ్మవారు



పెనుగొండ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త : పెనుగొండ శ్రీ వాసవి శాంతి ధామ్‌లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగాకొనసాగుతున్నాయి. మహోత్సవాల నాలుగో రోజు అమ్మవారు దర్బార్ రాజకుమారి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం ప్రత్యేక పూజలు, హోమాలు, వేద మంత్రోచ్చారణలతో కార్యక్రమాలుఆరంభమయ్యాయి. ఆలయ ప్రాంగణం భక్తుల నినాదాలతో మార్మోగింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని క్షేమసమృద్ధుల కలగాలని ప్రార్థించారు.మహామాయ మహాశక్తి రూపిణి అయిన అమ్మవారి దివ్య దర్శనంతో భక్తులుమంత్రముగ్ధులైపోయారు. ప్రత్యేక అలంకారంలో రాజకుమారి రూపంలో వెలసిన అమ్మవారి కిరీటం, ఆభరణాలు, పుష్పాలంకరణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆలయ నిర్వాహకులు భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాల్లో ప్రతి రోజు భిన్నమైన అలంకారాలతో దర్శనం కలిగించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

## పెనుగొండలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం
### సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి నేతృత్వంలో శుభ్రతా ఉద్యమం విజయవంతం:




పెనుగొండ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త : స్వచ్ఛతా హీ సేవా 2025 కార్యక్రమం భాగంగా, పెనుగొండ గ్రామంలో శుభ్రతా డ్రైవ్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి నాయకత్వం వహించారు. ఆమెతో పాటు స్థానిక అధికారులు, కూటమి నాయకులు, మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్క శ్యామల సునీల్ శాస్త్రి మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం వలన గ్రామంలోని ప్రధాన వీధులు, నీటి వనరులు, పబ్లిక్ ప్రదేశాలు శుభ్రపరబడ్డాయి అని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు దోహత పడుతుందని ఈ సంవత్సరం థీమ్ స్వచ్ఛోత్సవ్‌తో శుభ్రతను పండుగలా జరుపుకోవడం. గ్రామంలోని ప్రధాన వీధులు, నీటి వనరులు, పబ్లిక్ ప్రదేశాలు శుభ్రపరచబడ్డాయి. చెత్త తొలగింపు, ప్లాస్టిక్ రహిత ప్రచారం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించబడుతుంది. స్వచ్ఛతా హీ సేవా అనేది భారత ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా ప్రతి సంవత్సరం నిర్వహించే శుభ్రతా ఉద్యమం. ఇది సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతుంది, మహాత్మా గాంధీ జయంతి రోజున ముగుస్తుంది. ఈ ఉద్యమం ప్రజలలో శుభ్రతపై అవగాహన పెంచడం, సామూహికంగా శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించడం లక్ష్యంగా పెట్టుకుంది.

## ప్రతి మహిళా శక్తివంతంగా ఉండాలి
### -తెదేపా మహిళా నేత చంద్రకళ

చాట్రాయి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : కుటుంబంలో ఉన్న ప్రతి మహిళ శక్తివంతంగా ఉంటేనే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని చాట్రాయి మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు మాదాసు చంద్రకళ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన స్వస్థ నారీ స్వశక్తి పరివార్ కార్యక్రమం జనార్ధనవరం గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయని చెప్పారు. అందువల్లే గ్రామాలకు వైద్యాధికారులు పంపించి శిబిరాలను ఏర్పాటు చేసి గ్రామాలలోనే పరీక్షలు నిర్వహిస్తున్నారని అని చెప్పారు. ఇది మహిళలకు ఒక సువర్ణ అవకాశం అని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పామర్తి ఝాన్సీ, పామర్తి నాగేశ్వరరావు, వైద్యాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్, బిజెపి కోఆర్డినేటర్ ద్రోణంరాజు శ్రీనివాసరావు, బుర్రి శ్రీకర్ గ్రామ టిడిపి అధ్యక్షులు మాదాసు చిన్న పుల్లయ్య ఉపాధ్యక్షులు పామర్తి నాగరాజు బొద్దు వెంకటేశ్వరరావు నందమూరి



ఏసుబాబు పులపాక రఘుబాబు బోరి గొర్ల తిరుపతిరావు చీపు రామారావు కాసగాని గోపాలస్వామి, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## నూతన ఆవిష్కరణలతో
## విద్యార్థుల అవకాశాలు అందిపిచ్చుకోవాలి!

భీమవరం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త విద్యార్థులు సొసైటీకి అవసరమైన నూతన ఆవిష్కరణలతో మంచి ఆలోచనలు ఆచరణలో పెట్టి అవకాశాలు అందిపిచ్చుకోవాలని ఇంటర్నేషనల్ బిజినెస్ నెట్వర్క్ (బి ఎన్ ఐ) పశ్చిమగోదావరి జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి శ్రీరామ్ అన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో భీమవరం బి ఎన్ ఐ ఆదిత్య చాప్టర్ ఆధ్వర్యంలో క్లాస్ రూమ్ టు బోర్డ్ రూమ్ కాన్సెప్ట్ తో విద్యార్థులు ఏ విధంగా స్టార్టపులు స్టార్టపులు ఏర్పాటు చేయాలి అనే అంశంపై వ్యాపార ప్రముఖులు, అకడమిక్ నిపుణులుతో సంయుక్తంగా ఒక సదస్సు నిర్వహించారు. సదస్సుకు ప్రముఖ లేబరేటరీ చెందిన మురళీకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఐడియా ల్యాబ్ విద్యార్థులు స్టార్టప్ ద్వారా



తయారుచేసిన డిజిటల్ స్క్రీన్ ఒక ప్రైవేట్ మెడికల్ ల్యాబ్ కు అందించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా బిఎన్ఐ ఈడి శ్రీరామ్ తన ప్రసంగం కొనసాగిస్తూ అంతర్జాతీయ స్థాయిలో 11,442 బి ఎన్ ఐ చాప్టర్స్ ఉన్నాయని అందులో ఇండియా రెండో స్థానంలో ఉందని పేర్కొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలోనే మెరుగైన వైద్యం

వేలేరుపాడు, సెప్టెంబర్ 25,ప్రభాత వార్త : స్వస్త్ నారి స్వశక్త్ అభియాన్ కార్యక్రమం భూదేవిపేట గ్రామంలో గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు అమరవరపు అశోక్ మాట్లాడుతూ ఈ మన్యం గ్రామంలో గిరిజనులంతా ఆర్ఎంపీల వైద్యానికి దూరంగా ఉండాలని, ప్రభుత్వ ఆసుపత్రిలలో వైద్యం చేయించుకోవాలన్నారు. ప్రతి గ్రామంలోనూ వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని డాక్టర్ అఖిబ్ షరీఫ్ కు డాక్టర్ ప్రవీణ ఆశకు సూచించారు. గ్రామాల్లో వైద్య శిబిరాలు పెట్టినప్పుడు స్థానికంగా టిడిపి పార్టీ నుంచి మా సహాయ సహకారాలు అందిస్తామని వారు సూచించారు. గ్రామాలలో శిబిరాలు పెట్టినప్పుడు ప్రతి గ్రామస్తుడు వచ్చే వైద్య పరీక్షలు చేయించుకోవాలని గ్రామస్తులకు సూచించారు.



ఈ కార్యక్రమంలో శాఖమూరి సంజీవులు,పసుపులేటి లక్ష్మయ్య,కోటిపల్లి ముత్యాలరావు, గోడిశాల అనిల్ కుమార్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యమే సమాజాభివృద్ధికి హేతువు.

అత్తిలి -సెప్టెంబర్ 25( ప్రభాతవార్త ):మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందగలదని అత్తిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి సురేఖ అన్నారు. అత్తిలి బాలుర పాఠశాల వద్ద స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం కింద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్న వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఏఎంసీ చైర్మన్ దాసం ప్రసాద్, అత్తిలి ఎంపీపీ మక్కా సూర్యరావు, మండల టిడిపి అధ్యక్షుడు పోలిశెట్టి చందు, కార్యదర్శి ఆల్తి అజయ్, అత్తిలి సొసైటీ అధ్యక్షుడు పోలిశెట్టి గోపికృష్ణ, మాజీ టిడిపి అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు, టిడిపి నాయకులు ఆల్తి సత్యనారాయణ,బోడపాటి సూర్యచంద్రరావు, కోరిపల్లి హరి, కోరిపల్లి ప్రసాద్, నీటి పంపిణీ కమిటీ చైర్మన్ నల్లూరు సురేష్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పులూరు వారి మెరకలో ఘనంగా దసరా మహోత్సవాలు

మొగల్తూరు సెప్టెంబర్ 25 ( ప్రభాతవార్త) కే.పి.పాలెం సౌత్ గ్రామంలోని ఉప్పులూరు వారి మెరకలో శ్రీదేవి నవరాత్రుల మహోత్సవాలు నాలుగవ రోజు ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామానికి చెందిన ఉప్పులూరు రమేష్ ప్రసన్న, అందే పెద్దరాజు వెంకట రమణ దంపతులు ఉత్సవ శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహానికి పూజలు వైభవంగా నిర్వహించారు. అర్చకులు నిభానుపూడి సంతోష్ ఫణి కుమార్ పూజా కార్యక్రమాన్ని జరిపించారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

## కాత్యాయనీ దేవి గా అమ్మవారు దర్శనం



అత్తిలి- సెప్టెంబర్ 25 ( ప్రభాత వార్త): అత్తిలి మండలంలోని అమ్మవార్ల ఆలయాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా అమ్మవారలను కాత్యాయని దేవిగా అలంకరించారు. ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు.అత్తిలి ఉమా సిద్దేశ్వర స్వామి, కనకదుర్గమ్మ , చాముండేశ్వరి దేవి , ఐశ్వర్య దుర్గ, లలితా దేవి ఆలయాల్లో పూజలు జరిపారు. మంచిలి ఆరవల్లి,ఉరదళ్ళ పాలెం తదితర గ్రామాల్లో కూడా అమ్మవారి లను విశేషంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు.

### మణిద్వీప వర్ణన పూజా కార్యక్రమం.



అత్తిలి- సెప్టెంబర్ 25 (ప్రభాత వార్త):అత్తిలి ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో గల లలితాదేవి అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మణిద్వీప వర్ణన పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్మించారు. ముప్పై రెండు మంది మహిళలు 32 రకాల పుష్పాలతో అమ్మవారి అమ్మవారిని పూజించారు.ఆలయ అర్చకుడు చేబోలు రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిపారు.

### బిజెపి కార్యాలయంలో ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



భీమవరం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త : భారతీయ జనసంఘ్ సిద్ధాంతకర్త, మహనీయులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని భీమవరంలోని జిల్లా బిజెపి కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ హాజరై పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు.

### జిరాయితీ భూమి రైతులతో సమావేశం

మొగల్తూరు సెప్టెంబర్ 25 ( ప్రభాతవార్త) సి ఆర్ జెడ్ పరిధిలో జిరాయితి రైతులు టూరిజం స్పాట్ గా అభివృద్ధి పరిచేందుకు సహకరించాలని నరసాపురం ఆర్డీవో దాసిరాజు అన్నారు. గురువారం మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు మండల తహసిల్దార్ కే రాజు కిషోర్ అధ్యక్షతన జరిగిన భూముల రైతులతో భాగస్వాములు కావాలని ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సి ఆర్ జెడ్ పరిధి అభివృద్ధి పరిచేందుకు పశ్చిమగోదావరి జిల్లా టూరిజం శాఖ అధికారులతో కలిసి అభివృద్ధిపరిచేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## పెదమేరకలో శ్రీదేవి నవరాత్రుల మహోత్సవాలు



మొగల్తూరు సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త) కే.పీ.పాలెం సౌత్ గ్రామం పెదమెరకలో శ్రీ దేవి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నాలుగవ రోజు గ్రామానికి చెందిన అందే నాగ రాంబాబు పద్మావతి దంపతులు ఉత్సవ శ్రీ కనకదుర్గ అమ్మవారి కి ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు రవికాంత్ అమ్మవారికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. నిర్వహణ కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

## ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి,

పెనుమంట్ర-ప్రభాతవార్త:ఆచంట భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ సిద్ధాంత కర్త, జనసంఘ్ ద్వితీయ అధ్యక్షులు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల బిజెపి మాజీ అధ్యక్షులు ముచ్చర్ల నాగసుబ్బారావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, జాతీయ సమైక్యత సమగ్రత కోసం బలమైన రాజకీయ పక్షం ఏర్పడాలనే కాంక్ష తో శ్యామా ప్రసాద్ ముఖర్జీ నేతృత్వంలో జన సంఘ్ పార్టీ స్థాపించడం జరిగిందని అన్నారు. వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా, జనసంఘ్ అధ్యక్షులు గా వ్యవహరించి పార్టీ ని దేశం వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు చేరువ చేయడానికి అహర్నిశలు కృషి చేసారని అన్నారు. ఏకాత్మతా మానవతా వాదం అనే సైద్ధాంతిక అవగాహన ద్వారా జనసంఘ్ పార్టీ కి రాజకీయ, ఆర్థిక విధానాన్ని అందించారని అన్నారు. అట్టడుగున ఉన్న పేద ప్రజలకు ఆర్థిక ఫలితాలు ముందుగా అందాలని , ప్రతి మానవుడి శరీరం, మనస్సు, తెలివితేటలు ఆత్మ యొక్క ఏకకాల సమగ్ర కార్యక్రమాన్ని సూచించే సమగ్ర మానవతావాదం అనే రాజకీయ తత్వాన్ని ఆయన



రూపొందించారని అన్నారు. తదుపరి రాజకీయ పరిణామాలలో జనసంఘ్ భారతీయ జనతా పార్టీ గా రూపాంతరం చెందినా ఈయన ప్రవచించిన ఆర్థిక సిద్ధాంతాన్నే ఆలంబనగా చేసుకొని అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తుందని ఆయన జీవన విధానమే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు పాఠ్యాంశమని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి అందే బసవ గణపతి, సీనియర్ నాయకులు నెక్కంటి లక్ష్మణరావు,వేంద్ర సిద్దయ్య, కోనా సత్య ప్రసాద్, చెల్లు బోయిన ఉమామహేశ్వర రావు,దిర్శిపో శ్యాంబాబు, ఆరిమిల్లి సత్యనారాయణ, ఖండవల్లి వెంకట్రావు, ముమ్మిడివరపు నాగేశ్వరరావు,నేలపాటి ఏసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

## గణపవరం లో వైద్య శిబిరం.

అత్తిలి / గణపవరం - సెప్టెంబర్ 25 ( ప్రభాత వార్త ):గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లో స్వస్థ నారి శశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమము లో భాగంగా వైద్యాధికారి డాక్టర్ పి. కీరణ్మయి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఆసుపత్రి ప్రత్యేక అధికారి, మండల అభివృద్ధి అధికారి ఆర్. బేబీ శ్రీలక్ష్మి పాల్గొని మహిళలకు అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరమునకు ప్రసూతి వైద్యులు డాక్టర్ కీర్తన,భీమవరం కంటి వైద్యులు ఆప్తాలమిక్ అధికారి ఐ శ్రీనివాస్ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని కోరారు. జనసేన నాయకులు తోట శీను, గ్రామ సర్పంచ్ మురా అలంకారం,జనసేన పట్టణ నాయకులు వీరంకి శ్రీనివాస్, ,బీజేపీ నాయకులు ఆదపురెడ్డి



సీతయ్య, కన్వీనర్ ప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు, 275 మందిని పరీక్షించి మందులు ఇచ్చినట్లు తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జాలాది విల్సన్ బాబు, సి. సత్యవతి, సీ.పద్మజ, ఎం. బాల మురళికృష్ణ, జి.కృష్ణంరాజు, ఎం. యోహాను ,ఎం.నల్లయ్య పాల్గొన్నారు.

### బట్ల మగుటూరులో “స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్” కార్యక్రమం,

పెనుమంట్ర-ప్రభాతవార్త, :మండలంలోని బట్ల మొగుటూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద స్వస్థ నారి స్వశక్తి పరివా ర్ అభియాన్ ఆరోగ్య శిబిరం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు డా. వి అనిల్ కుమార్ మహిళలు, కౌమార బాలిక లకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు ఇచ్చారు. ఈ శిబిరంలో 195 మందికి స్క్రీనింగ్, బిపి, షుగర్, క్యాన్సర్ స్క్రీనింగ్ తదితర పరీక్షలు నిర్వహించారు. డా. అమృత రత్న (గైనకాలజిస్ట్) గర్భిణిలకు చెకప్ , సర్వైకల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు కే నారాయణరెడ్డి, బట్ల మగుటూరు గ్రామ ఉపసర్పంచ్ లక్ష్మీపతి రాజు, తెలుగుదేశం అధ్యక్షులు జంగం



చిట్టి బాబు, జనసేన అధ్యక్షులు బయ్యే బాలాజీ, బిజెపి అధ్యక్షులు పేర్రాజు, గంట శ్రీను, జక్కంశెట్టి రామక్రిష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పోషక విలువల ఆహారం తీసుకోండి
### -అంగనవాడి సూపర్వైజర్ గాయత్రీ దేవి


చాట్రాయి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త పోషక విలువల ఆహారం గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని అంగనవాడి సూపర్వైజర్ గాయత్రీ దేవి చెప్పారు. 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చాట్రాయి మండలం,జనార్ధన వరం గ్రామంలో పోషణ మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి బలమై ఉంటుందని చెప్పారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం అందరికీ పోషకాహారం పై అవగాహన మరియు ఊబకాయం, ఆరోగ్య కరమైన ఆహారంపై శ్రద్ధ, పెరటి తోటల పెంపకం ,పరిసరాలు పరిశుభ్రత దృష్టి సారించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి. ఝాన్సీ రాణి,టిడిపి మండల మహిళా అధ్యక్షులు ఎం చంద్రకళ,మండల వైద్యాధికారి డాక్టర్ దుర్గా ప్రసాద్,ఆశా వర్కర్లు మరియు తెదేపా నాయకులు మాదాసు పుల్లయ్య,



పామర్తి నాగరాజు, చీపు రామారావు, బిజెపి నాయకులు బుర్రి శ్రీకర్, ఆరోగ్య సిబ్బంది మరియు అంగన్వాడి కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఈ రోడ్డులో ఆదమరిస్తే అంతే సంగతులు
### -జనార్ధనవరం తుమ్మగూడెం రోడ్డుదుస్థితి

ప్రభాతవార్త చాట్రాయి : చాట్రాయి మండలంలో ఏ రోడ్డు చూసినా ఆదమరచి వాహనాన్ని నడిపారంటే అంతే సంగతులు గా తయారయింది. అడుగడుగునా గోతులతో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. రాత్రి సమయంలో గొయ్యి ఎక్కడుందో, ఎంత లోతు తెలియక ద్విచక్ర వాహనదారులు గోతుల్లో పడి ప్రమాదాలకు గురి అవుతున్నారు. జనార్ధనవరం - తుమ్మగూడెం వెళ్లే రోడ్ లో చాప్ట పూర్తిగా పాడై పోవటంతో పరిస్థితి ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది. ఇప్పటికే పలువురు రాత్రి సమయంలో ఈ గోతిలో పడి ప్రమాదాలకు గురయ్యారని తుమ్మ గూడెం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు కనీసం రోడ్లు పరిశీలించిన దాఖలాలు కూడా లేకపోవడంతో అక్కడ గోతులు ఉన్నాయో వారికే తెలియని పరిస్థితి ఏర్పడింది. ఆర్ అండ్ బి






కళ్ళకు గంతలు కట్టుకున్నారని అందువల్లే ప్రజలకు ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గోతులు అనేవి ఉండవని చెప్పిన వాగ్దానాలు ఏమయ్యాయి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండలంలో చాట్రాయి నుండి జనార్ధనవరం వెళ్లాలన్నా, చాట్రాయి నుండి బూరుగు గూడెం వెళ్లాలన్నా, చాట్రాయి నుండి నరసాపురం వెళ్లాలన్న, చాట్రాయి నుండి చింతలపూడి వెళ్లాలన్న రోడ్లు అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రజలు పడుతున్న అవస్థలు ఇన్నిన్ని కాకుండా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి కనీసం గోతులు పూడ్చే కార్యక్రమానికైనా శ్రీకారం ప్రజలు కోరుతున్నారు.

## తూము విజయ్ కుమార్ వాక్యలను ఖండించిన జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మేక ఈశ్వరయ్య

చింతలపూడి.. ప్రభాత వార్త : చింతలపూడి నియోజకవర్గ జనసేన పార్టీలో అంతర్గత కలహాలు అని ఒక వ్యక్తి సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలతో కూడిన వీడియోలను పెడుతూ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ఉండటంతో రాబోయే రోజుల్లో ఎలాంటి సంఘటనలు పునరుద్ధం కాకుండా ఉండటం కోసం తూము విజయ్ కుమార్ అనే వ్యక్తిపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా పార్టీ అధిష్టానికి జిల్లా నాయకత్వానికి పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వడం జరిగిందని చింతలపూడి నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ మేక ఈశ్వరయ్య తెలిపారు. చింతలపూడి జనసేన పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తూము విజయ్ కుమార్ చింతలపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఆశించడంతో అతనిగా పదవి దక్కక పోవటంతో ఈ తప్పుడు ఆరోపణ చేస్తున్నట్లు ప్రజల అర్థం చేసుకోవాలని చిదరాల మధుబాబు సతీమణి చిదరాల దుర్గ పార్వతికి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇవ్వడంతో పార్టీ అని రకాలుగా ఆలోచన చేసి అటు నియోజవర్గ స్థాయిలో జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో పూర్తి వివరాలు సేకరించి ఒక కమిటీ పేరు నిర్ణయిస్తుందని చెప్పారు. వ్యక్తిగత లాభాలతో పార్టీ నడవదని అలాగే రాబోయే రోజుల్లో తూము విజయ్ కుమార్ అనే వ్యక్తి పై పార్టీపై చేసే ఆరోపణలు అతని వ్యక్తిగత ఆరోపణ తప్ప ఆయనకు పార్టీకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.తూము విజయకుమార్ అనే వ్యక్తి కూటమి ప్రభుత్వంలో పార్టీల మధ్య పార్టీలకు అంతర్గతంగా చిచ్చుపెట్టే విధంగా అరాచక శక్తులతో కలిసి చింతలపూడి మండల పార్టీ అధ్యక్షులు చీదరాలా మధుబాబు మరియు అతని కుటుంబంపై వ్యక్తిగత ఆరోపణ చేస్తున్నట్లు పార్టీ దృష్టికి వచ్చిందని దీని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.పార్టీ కోసం కష్టపడినా వారికి పదవులు దక్కుతాయని,ఇందులో ఎలాంటి అనుమానం లేదని జనసేన పార్టీ నియోజకవర్గంలో ఎలాంటి గ్రూపులు లేవని అందరం కలిసికట్టుగానే పని చేస్తున్నామని అన్నారు. ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడిన పార్టీ కఠిన చర్యలు తీసుకుంటుందని కాబట్టి పార్టీ కార్యకర్తలు నాయకులు




ఆలోచించి మాట్లాడాలని తెలిపారు. గతంలో ప్రజారాజ్యం సమయంలో కూడా తూము విజయ్ కుమార్ పార్టీ విషయంలో ఇలాగే ఒంటెద్దు, పోకడలకు, పోయారని తెలిపారు.టీడీపీ పార్టీ చంద్రబాబు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పార్టీ పదవుల విషయంలో నామినేటెడ్ పదవులు విషయంలో కానీ ఎలాంటి తారతమ్యాలు లేకుండా అర్హత ఉన్న వారికే పదవులు ఇస్తారని విషయం అందరూ గుర్తించుకోవాలని తెలిపారు.



# రికార్డుల ఊచకోత!

**ఓజీ ప్రీమియర్ షోల ద్వారా రూ.22.63 కోట్ల వసూళ్లు**

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతగానో ఎదురుచూసిన క్షణం రానే వచ్చేసింది. గత కొన్ని రోజులు క్రితం వరకూ ఎక్కడికి వెళ్ళినా ఓజీ.. ఓజీ.. ఓజీ ఈ పేరు వినిపించేది.. ప్రేక్షకుల వేయింట్ ఫలించి ఓజీ మూవీ బుధవారం రాత్రినుంచే ప్రీమియర్ షోలతో బాక్సాఫీస్ వద్ద కాసుల వేట మొదలు పెట్టగా గురువారం థియేటర్స్‌లో విడుదలైంది. గ్యాంగ్ స్టార్ డ్రామాగా రూపొందిన ఈ సినిమాపై పవన్ అభిమానుల్లో అంచనాలకు తగ్గట్లే సినిమా సూపర్ హిట్ రెస్పాన్స్‌తో దుమ్ముదులుపుతోంది. దీంతో ఫ్యాన్స్ మొదలు సెలబ్రటీల వరకూ అందరూ పవన్ కళ్యాణ్ సినిమాని సెలబ్రేట్ చేసుకుంటున్నారు. టాక్ ఎలా ఉందనేది పక్కన పెడితే.. బాక్సాఫీస్ దగ్గర ఓజీ ఊచకోత కనిపిస్తోంది.

సినిమా స్టోరీనే అయినప్పటికీ.. అదిరిపోయే స్క్రీన్ ప్లే, బీజీఎం, కావాల్సినన్నీ హై మూమెంట్స్‌తో పవన్ అభిమానులను కేరింతలు కొట్టించాడు డైరెక్టర్ సుజీత్. దీంతో ఓజీ థియేటర్స్ వద్ద పండగ వాతావరణం నెలకొంది. సుజిత్ స్క్రీన్ ప్లే, తమన్ బీజీఎం, పవర్ స్టార్ స్క్రీన్ ప్రజెన్స్ ఫ్యాన్స్‌కు ఫుల్ కిక్కిస్తున్నాయి. సినిమాలో ప్రతి పది నిమిషాలకు ఒక హై ఇస్తూ అరుపులు పెట్టించాడు డైరెక్టర్. పవన్ ఎంట్రీ సీన్లకు, డైలాగులకు థియేటర్లు విజిల్స్, అరుపులు, కేకలతో దద్దరిల్లిపోతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఓజీ క్రేజ్ ఊపేస్తోంది. అభిమానుల నుంచి సెలబ్రెటీల వరకు పవన్ ఓజీ వైబ్స్ ఎంజాయ్ చేస్తున్నారు. చాలా కాలం తర్వాత పవన్ ఫ్యాన్స్‌కు కావాల్సిన సరైన సినిమా వచ్చిందంటూ సంబరాలు చేసుకుంటున్నారు.

ఈ చిత్రం ప్రీమియర్ షోలతో రికార్డులు బద్దలు కొట్టింది. నైజాంలో అత్యధికంగా 366 ప్రీమియర్ షోలు ప్రదర్శితమయ్యాయి. కేవలం ప్రీమియర్ షోల ద్వారానే భారతదేశంలో రూ.22.63 కోట్ల గ్రాస్ వసూలు చేసి, సరికొత్త రికార్డు నెలకొల్పింది. హరి హర వీరమల్లు రికార్డును కూడా ఓజీ అధిగమించడం విశేషం. మొత్తమ్మీద తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా రూ.150 కోట్లకి పైగా కలెక్షన్లు రాబట్టడం ఖాయంగా కనిపిస్తోందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**ఏ తెలుగు సినిమాకు రానంత హైప్**

అయితే... ఓజీ సినిమా ఫ్యాన్స్ అండ్ యాక్షన్ మూవీస్‌ను ఇష్టపడే వారికి మాత్రమే నచ్చుతుందని, ఫ్యామిలీ ఆడియెన్స్ కోరుకునే కథ, వినోదం ఇందులో లేకపోవడం మైనెస్ అని కొందరంటున్నారు. అంతే కాకుండా పండగ సీజన్ లో వచ్చిన ఈ సినిమాకు ఎ సర్టిఫికెట్ ఇవ్వడం కూడా కొంత మేర నష్టాన్ని కలిగిస్తుందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే... ఈ మధ్య కాలంలో ఏ తెలుగు సినిమాకు రానంత హైప్ ఓజీకి వచ్చింది. దానికి తోడు తెలుగు సినిమా రంగం మొత్తం ఓజీ సినిమాను ఓన్ చేసుకుని, ప్రమోట్ చేయడం బాగా కలిసి వచ్చింది. ఓజీలోని పవన్ కళ్యాణ్ ఎలివేషన్ షాట్స్ ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పిస్తుంటే... ఈ యేడాది ద్వితీయార్థంలో ఓజీ మూవీ రావడం ఆనందాన్ని కలిగిస్తోందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి.

**సీక్వెల్ ఖాయం**

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయిన వచ్చిన మొదటి సినిమా హరిహర వీరమల్లు. ఈ సినిమాను ఒక పార్ట్‌లో తీయలేమని గ్రహించిన నిర్మాత ఎ. ఎం. రత్నం విడుదలకు ముందే ఈ కథను రెండు భాగాలుగా తీస్తున్నామని, ప్రస్తుతం వస్తోంది కేవలం మొదటి భాగమే అని చెప్పేశారు. అయితే హరిహర వీరమల్లు కమర్షియల్‌గా ఆశించిన స్థాయిలో ఆడలేదు. దాంతో ఇప్పుడు పవన్ కళ్యాణ్ దానికి సీక్వెల్ చేస్తాడా? లేదా? అనే సందేహం నెలకొంది. చిత్రం ఏమంటే... హరిహర వీరమల్లు నిర్మాత ఎ. ఎం. రత్నం తమ చిత్రానికి సీక్వెల్ ఉంటుందని ముందే ప్రకటించగా, ఓజీ నిర్మాత డీవీవీ దానయ్య మాత్రం సైలెంట్ కిల్లర్ మాదిరి ఎలాంటి హంగూ, ఆర్భాటం లేకుండా ఓజీ 2కి సంబంధించిన ప్రకటన చేశారు. ఓజీ సినిమా ఎండ్ టైటిల్‌లో ఓజీ 2 అంటూ టైటిల్ కార్డ్ వేయడంతో పాటు దర్శకుడు సుజీత్ ఓజీ సీక్వెల్‌కు లీడ్ ఇచ్చాడు. ఓజస్ గంభీరను ఒంటరిగా ఎదుర్కోలేనని గ్రహించిన జపాన్ అండర్ వరల్డ్ డాన్... దుబాయ్ లోనే కోబ్రాతో చేతులు కలిపి... ఓజీని అంతం చేయడానికి ప్రతిన బూనడంతో ఈ సినిమాకు ఎండ్ కార్డ్ పడింది . హరిహర వీరమల్లు సీక్వెల్‌ను ఒక వేళ పవన్ కళ్యాన్ పక్కన పెట్టినా... ఓజీ సీక్వెల్ ను విస్మరించడానికి వీలులేని పరిస్థితి ఏర్పడిందని సినీ విశ్లేషకులు అంటున్నారు. మరి ఇప్పటికే అంగీకరించిన సినిమాలను పూర్తి చేసి... ఓజీ సీక్వెల్‌ను పవన్ ఎప్పుడు పట్టాలెక్కిస్తాడో చూడాలి.

**పవన్‌ని అలా చూస్తుంటే మచ్చటేస్తోంది : చిరు**

ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి ట్వీట్ చేస్తూ.. కళ్యాణ్ బాబును అందరూ ది ఓజీగా చూడటం ఆనందంగా ఉంది. సుజీత్, దానయ్య, థమన్, మొత్తం టీమ్‌కు అభినందనలు అన్నారు. ఓజీకి చిరంజీవి అభినందనలు తెలియజేయడంతో మెగా ఫ్యాన్స్ ఖుషీ అయిపోతున్నారు. మెగా బ్రదర్స్ మధ్య బాండింగ్ అద్భుతమని కొనియాడుతున్నారు.

**రూ. 92 కోట్లు ఓటీటీ డీల్**

థియేటర్స్‌లో విడుదలై ఒక్కరోజు కూడా కాకముందే.. అప్పుడే ఓజీ ఓటీటీ డీల్ వివరాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఓజీ డిజిటల్ రైట్స్ ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫార్మ్ నెట్ ఫ్లిక్స్ భారీ ధరకు దక్కించుకున్నట్లు తెలుస్తోంది. దాదాపు రూ. 92 కోట్లు ఓజీ రైట్స్ అమ్ముడైనట్లు సినీ వర్గాల్లో టాక్. పవన్ కళ్యాణ్ కెరీర్ లోనే ఇది అతి పెద్ద ఓటీటీ డీల్ అని తెలుస్తోంది. సాధారణంగా.. థియేటర్లలో విడుదలైన తర్వాత 4 నుంచి 8 వారాల మధ్య ఓటీటీలోకి వస్తుంది. లేదా అంతకంటే ముందే దీపావళి కానుకగా ఓటీటీలోకి వచ్చే ఛాన్స్ కూడా ఉందని వార్తలు వినిపిస్తున్నాయి. స్ట్రీమింగ్ తేదీ ఎప్పుడనే దానిపై ఇంకా అధి కారిక ప్రకటన లేదు.



### థియేటర్లలో సెలబ్రిటీల హంగామా

పవన్ ఫ్యాన్స్‌తో పాటు సెలబ్రిటీలు సైతం ఓజీ సినిమాను వెండి తెరపై చూసేందుకు క్యూలు కట్టారు. ముఖ్యంగా సలార్, కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్, సాయి ధరమ్ తేజ్, వరుణ్ తేజ్, విష్ణు తేజ్, కిరణ్ అబ్బవరం, రవితేజ వారసులు నిర్మాత ఎస్కేఎన్, మాస్ మహారాజ్ రవితేజ వారసులు, డైరెక్టర్ హారీశ్ శంకర్ ఇంకా చాలామంది వర్ధమాన హీరో హీరోయిన్లు అంతా ఓజీ ప్రదర్శితమవతున్న థియేటర్లలోనే సందడి చేశారు. పవన్ ఎంట్రీ సీన్లకు విజిల్స్, అరుపులు, కేకలతో హంగామా చేశారు. మరోవైపు హీరో వరుణ్ తేజ్ కూడా థియేటర్లు పేపర్లు విసిరేస్తూ ఫ్యాన్ బాయ్ మూమెంట్స్ ఎంజాయ్ చేశారు.

ఇంకా స్పెషల్ అట్రాక్షన్‌గా అఖిరా నందన్, ఆద్యలు సైతం బుధవారం రాత్రి బాలానగర్ విమల్ థియేటర్. మూసాపేట్ శ్రీరాములు థియేటర్లలో సినిమాను తిలకించారు. సెలబ్రిటీలు ఒకరి తర్వాత ఒకరు సినిమా చూడడానికి రావడంతో ఫ్యాన్స్‌లో ఊత్సాహం మరింత రెట్టింపు అయింది. వారితో ఫొటోలు దిగడానికి, చూడడానికి ఎగబడ్డారు. ఆపై అభిమానులతో కలిసి సెలబ్రిటీలు సైతం డ్యాన్సులు వేస్తూ.. పేపర్లు ఎగరేస్తూ, విజిల్స్ వేస్తూ సరికొత్త జోష్ తీసుకు వచ్చారు.

### మా నమ్మకాన్ని నిజం చేశారు




ప్రెస్ మీట్‌లో ఓజీ టీం

పవన్ కళ్యాణ్ స్క్రీన్ ప్రజెన్స్, సుజీత్ దర్శకత్వ ప్రతిభ, తమన్ అద్భుతమైన నేపథ్య సంగీతం, రవి కె చంద్రన్, మనోజ్ పరమహంసల కట్టిపడేసే కెమెరా పనితనం కలిసి.. ఓజీని హాలీవుడ్ స్థాయి చిత్రంగా మలిచాయి. అభిమానులు, ప్రేక్షకుల నుంచి ప్రశంసల వర్షం కురుస్తున్న నేపథ్యంలో తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించిన చిత్ర బృందం, తమ సంతోషాన్ని పంచుకుంది. దర్శకుడు సుజీత్ మాట్లాడుతూ.. దాదాపు మూడేళ్ళ ప్రయాణం. ఓజీ కథకి ఇంతటి భారీతనం రావడానికి కారణమైన పవన్ కళ్యాణ్ గారికి థాంక్స్. నేను ఆయనకు వీరాభిమానిని. జానీ సినిమా సమయం నుంచి పవన్‌ని కలిస్తే చాలు అనుకునేది. అలాంటిది ఇప్పుడు ఆయనతో సినిమా చేయడం, దానికి బ్లాక్ బస్టర్ టాక్ రావడం చాలా ఆనందంగా ఉంది. సంగీత దర్శకుడు తమన్ మాట్లాడుతూ.. విడుదలకు ముందు సినిమా పట్ల చాలా నమ్మకంగా ఉన్నాము. మా నమ్మకం నిజమై.. విజయం సాధించిన తర్వాత.. భయం, బాధ్యత పెరిగాయి. ఈ విజయంతో భవిష్యత్ లో మరింత బాధ్యతగా పని చేస్తాం అన్నారు. నిర్మాత డీవీవీ దానయ్య మాట్లాడుతూ.. "ఆనందంలో మాటలు కూడా రావడంలేదు. నేను మొట్ట మొదటిగా థాంక్స్ చెప్పాల్సింది త్రివిక్రమ్ శ్రీనివాస్ గారికి. ఆయన లేకపోతే ఈ ప్రాజెక్ట్ లేదు. పవన్ కళ్యాణ్ గారితో సినిమా చేద్దాం అనుకున్నప్పుడు.. దర్శకుడు సుజీత్ పేరు త్రివిక్రమ్ గారే సూచించారు అన్నారు. కథానాయిక ప్రియాంక మోహన్ మాట్లాడుతూ..ఇంతకు మించి ప్రేక్షకుల నుంచి మేము ఏం కోరుకుంటాం. మా సినిమాని ఇంతలా ఆదరిస్తున్నందుకు పవన్ కళ్యాణ్ అభిమానులకు, ప్రేక్షకులకు కృతజ్ఞతలు అన్నారు. ప్రముఖ నిర్మాత నాగవంశీ, నిర్మాత కళ్యాణ్ దాసరి, ఎడిటర్ నవీన్ నూలి తదితరులు పాల్గొని సినిమాకి వస్తున్న స్పందన పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

**వంద కోట్ల డైరెక్టర్స్ సరసన..**

ఓ సినిమా వంద కోట్లు పోగేసిందంటేనే ఓ విశేషం! అలాంటిది ఓపెనింగ్స్‌లోనే హండ్రెడ్ క్రోర్ చూడడం మరింత స్పెషల్!. అలా వరుసగా రెండు సినిమాలతో ఓపెనింగ్స్‌లోనే నూరు కోట్లు కొల్లగొట్టేశారు కొందరు డైరెక్టర్స్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ డైరెక్షన్‌లో రూపొందిన ఓజీ సినిమా మొదటి రోజునే వంద కోట్లు ఓపెనింగ్ చేసిందని సమాచారం. దాంతో వరుసగా రెండు సినిమాలతో నూరు కోట్ల రూపాయల ఓపెనింగ్ చూసిన నాలుగో డైరెక్టర్‌గా సుజీత్ నిలచి పోయారు. ఇంతకు ముందు రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా సుజీత్ రూపొందించిన సాహో సినిమా కూడా మొదటి రోజున హండ్రెడ్ క్రోర్స్‌కు పైనే పోగేసింది. అసలు ఈ ఫీట్‌ను సాధించిన మొదటి డైరెక్టర్ మన దర్శకధీర రాజమౌళి అనే చెప్పాలి. రాజమౌళి రూపొందించిన బాహుబలి2, ట్రిపుల్ ఆర్.. రెండు చిత్రాలు మొదటి రోజునే వంద కోట్ల రూపాయలకు పైగా ఓపెనింగ్స్ చూశాయి.

వరుసగా రెండు చిత్రాలతో వంద కోట్ల ఓపెనింగ్స్ చూసిన డైరెక్టర్స్‌లో ప్రశాంత్ నీల్, తమిళ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ కూడా ఉన్నారు. ప్రశాంత్ నీల్ తన కేజీఎఫ్2తోనూ, తరువాత ప్రభాస్ సలార్‌తోనూ వరుసగా వంద కోట్ల ఓపెనింగ్ చూశారు. అలాగే లోకేశ్ కనగరాజ్ లియో, కూలీ మూవీస్‌తో ఈ తీరున మురిపించారు. ఈ నలుగురు దర్శకుల్లో ముగ్గురు తెలుగువారే ఉండడం విశేషం.



### నా ఫొటో వాడద్దు

ప్రముఖ తెలుగు సినీ నటుడు అక్కినేని నాగార్జున తన వ్యక్తిత్వ హక్కుల రక్షణ కోసం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అనుమతి లేకుండా తన ఫోటో మరియు పేరును వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. నాగార్జున తన పిటిషన్‌లో, సోషల్ మీడియాలో మరియు వివిధ వస్తువులు, దుస్తులపై తన చిత్రాన్ని అనధికారికంగా ఉపయోగించడం ద్వారా తన వ్యక్తిత్వ హక్కులు ఉల్లంఘించబడుతున్నాయని పేర్కొన్నారు.

ఈ విషయంపై విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు, నాగార్జున వ్యక్తిత్వ హక్కులను కాపాడుతామని తెలిపింది. ఇటీవల ఐశ్వర్యారాయ్ కేసులో కూడా హైకోర్టు సానుకూల తీర్పునిచ్చిందని గమనించాలి.

# మట్టి రేసింగ్ నేపథ్యం


పీకే7 స్టూడియోస్ సమర్పణలో డాక్టర్ ప్రగభల్ తెరకెక్కిస్తున్న తాజా చిత్రం జాకీ. ప్రతిభావంతుడైన డైరెక్టర్ డా. ప్రగభల్ తెరకెక్కించిన పాన్ ఇండియా చిత్రం మడ్డీ. భారతీయ సినిమాలో తొలిసారిగా మట్టి రేసింగ్ నేపథ్యంలో రూపొందిన మడ్డీ చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. అదే విజయోత్సాహంతో మరింత ఆసక్తికరమైన కథాంశంతో, ప్రేక్షకులకు థ్రిల్‌ను పంచడానికి డా. ప్రగభల్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం జాకీ. ఈ మూవీకి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల అయింది. వినుత్నమైన కథతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో గోట్స్ ఫైట్ ఆసక్తికరంగా ఉండబోతుందని అర్థం అవుతుంది.



ముఖ్యంగా మదురైలో సాంప్రదాయంగా కొనసాగుతున్న ఈ గోట్ ఫైట్ చుట్టు అల్లుకున్న కథ అని తెలుస్తుంది. కేవలం ఫైట్స్ మాత్రమే కాదు అద్భుతమైన భావోద్వేగాలతో ప్రేక్షకులను కట్టిపడేసేలా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు ఫస్ట్ లుక్ చూస్తుంటే అర్థం అవుతుంది. ఈ చిత్రం కోసం డైరెక్టర్ ప్రగభల్ ఎంతో శ్రమించినట్లు తెలుస్తుంది. రియల్ లోకేషన్స్‌లో చిత్రీకరించడమే కాకుండా 2022 నుంచి అక్కడి సాంస్కృతి సాంప్రదాయాలను అర్థం చేసుకోవడానికి అదే ప్రాంతంలో ఉన్నట్లు డైరెక్టర్ తెలిపారు. సహజసిద్ధంగా చిత్రీకరించేందుకు అక్కడి ప్రజలతో మమేకమై, ప్రతీది తెలుసుకొని జాగ్రత్తగా షూట్ చేసినట్లు మేకర్స్ తెలిపారు. అంతేకాదు సినిమా కావాల్సిన ప్రతీ అంశాన్ని జోడించి ఎంతో గ్రిప్పింగ్‌గా స్క్రీన్ ప్లేను సెట్ చేసినట్లు పేర్కొన్నారు. అందుకోసం నటీనటులు గోట్స్ సంరక్షకులతో కొద్దిరోజులు సవాసం చేసి, వారితో, గోట్స్‌తో అనుబంధం పెంచుకున్నట్లు మేకర్స్ తెలిపారు. నటీనటులు అద్భుతమైన ప్రదర్శనతో ఆద్యాంతం కట్టిపడేస్తారని, ఫైట్ సన్నివేశాలకోసం శారీరంగా, మానసికంగా రెడీ అయ్యారని అందుకే ప్రతీ సన్నివేశం అద్భుతంగా వచ్చిందని మేకర్స్ తెలిపారు. ముఖ్యంగా గోట్ సంరక్షకుల భావోద్వేగాలు కట్టిపడేస్తాయని, అలాగే మదురైలో ఉన్న ఈ సంస్కృతి ప్రేక్షకులకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని చిత్ర యూనిట్ నమ్మకం వ్యక్తం చేశారు. ఈ చిత్రానికి సంబంధంచి మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తామని పేర్కొన్నారు.

# మానవ సంకల్పానికి-విధికి మధ్య జరిగే పోరాటం

సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా, జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా జటాధర నుంచి ఫస్ట్ ట్రాక్ సోల్ అఫ్ జటాధర రిలీజ్ నవంబర్ 7న సినిమా రిలీజ్. నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ అందించే ఈ పాన్ ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. హైఆక్టేన్ విజువల్స్, పౌరాణిక ఇతివృత్తాలతో ఈ చిత్రం గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది. ఇటీవల రిలీజ్ అయిన టీజర్ నేషనల్ వైడ్‌గా వైరల్ అయ్యింది. ఈ విజువల్ స్పెక్టకిల్ జటాధర నవంబర్ 7, 2025న గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది. మేకర్స్ తాజాగా మేకర్స్ ఫస్ట్ ట్రాక్ సోల్ ఆఫ్ జటాధారను రిలీజ్ చేశారు. సోల్ ఆఫ్ జటాధర్థ సినిమా ప్రిమైజ్ ని అద్భుతంగా సెట్ చేసింది. సాంప్రదాయ సంగీతం, డివైన్ టచ్ కలిపిన ఈ స్వరాలు మనల్ని జటాధర ప్రపంచంలోకి తీసుకెళ్తాయి. బీట్‌లు చాలా ఇంటెన్స్‌గా ఉండి, సినిమా టోన్‌తో పర్ఫెక్ట్ గా సెట్ అయ్యాయి. ఓం నమఃశివాయ జపం గూస్ బంప్స్ తెప్పించింది. సోల్ ఆఫ్ జటాధరతో ప్రమోషన్స్‌కి ఇప్పుడు కంప్లీట్ జోష్ కంపొచ్చింది. రాజీవ్ రాజ్ కంపోజ్ చేసి, స్వయంగా పాడిన ఈ ఆడియో గ్లింప్స్ అందరిని ఆకట్టుకుంది. డివోషనల్ డెప్త్, రా ఎనర్జీతో కూడినన ఈ పాట సినిమా ఎసెన్స్‌ని ప్రజెంట్ చేస్తోంది. జటాధరలో సుధీర్ బాబు,



సోనాక్షి సిన్హా, దివ్య ఖోస్లా, శిల్పా శిరోద్కర్, ఇంద్రకృష్ణ, రవి ప్రకాష్, నవీన్ నేని, రోహిత్ పాఠక్, ఝాన్సీ, రాజీవ్ కనకాల, సుభలేఖ సుధాకర్‌తో పాటు ప్రముఖ కనిపించనున్నారు. మంచికి-చెడుకి, వెలుగుకి-చీకటికి, మానవ సంకల్పానికి- విధికి మధ్య జరిగే అద్భుతమైన పోరాటాన్ని ఈ చిత్రం చూపించబోతోంది. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరు ణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హాల్, నిఖిల్ నందా నిర్మించారు. అక్షయ్ కేజ్రీవాల్, కుస్సుమ్ అరోరా సహ నిర్మాతలుగా వ్యవహరించారు. డివ్యా విజయ్ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా, భావిని గోస్వామి సూపర్వైజింగ్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. సినిమాకి పవర్ ఫుల్ సౌండ్‌స్కేప్‌ను జీ మ్యూజిక్ కో అందిస్తోంది. జటాధర నవంబర్ 7న హిందీ, తెలుగు భాషల్లో విడుదల కానుంది.

# ఫన్ కోసం ఆడే ఆట నిజ జీవితంలో జరిగితే!

నిజానికి ఫన్ కోసం ఆటలు ఆడాలి కానీ అదే ఆట ఆడుతుంటే నిజ జీవితంలో కొన్ని సంఘటనలు చోటు చేసుకుంటే ఎలా ఉంటుంది? ఇప్పుడు సరికొత్త తమిళ థ్రిల్లర్ సిరీస్ ట్రైలర్ చూస్తుంటే కూడా అలాంటి ఫీలింగే కలుగుతుంది. వర్చువల్ గేమ్ ఆడుతున్నప్పుడు నిజ జీవితంలో దానివల్ల సంఘటన చోటు చేసుకున్నట్టుగా ఈ థ్రిల్లర్ ట్రైలర్ కనిపిస్తోంది. అక్టోబర్ రెండో తేదీన ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సిరీస్ ట్రైలర్ చూస్తుంటే ఎన్నో సీక్రెట్స్ మరెన్నో మాస్కులు ఆవిష్కృతం కాబోతున్నట్టు కనిపిస్తోంది. అప్లాజ్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించిన ఈ తమిళ థ్రిల్లర్‌ను రాజేష్ ఎం. సెల్వా దర్శకత్వం వహించారు, దీప్తి గోవిందరాజన్ రచన చేశారు, సెల్వా, కార్తిక్ బాలా సహ రచన చేశారు. టెక్నాలజీ కంట్రోల్లో లేకుండా పోతున్నప్పుడు, కుటుంబ విభేదాల తీవ్రతతో, రిలేషన్స్ బలహీనమవుతున్నప్పుడు, నిజమైన మరియు వర్చువల్ ప్రపంచాల మధ్య గీత కనుమరుగవుతున్నప్పుడు ఎవరిని నమ్మాలనే ప్రశ్న ఈ సిరీస్ లేవనెత్తేలా కనిపిస్తోంది. ఈ సిరీస్‌తో శ్రద్ధా శ్రీనాథ్ తన ఓటిటీ డెబ్యూ చేస్తూ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు, వారితో పాటు సంతోష్ ప్రతాప్, చాందిని, శ్యామ హరిణి, బాల హసన్, సుబాష్ సెల్వం, వివియా సంత్, ధీరజ్, మరియు హేమ నటిస్తున్నారు. దర్శకుడు రాజేష్ ఎం. సెల్వా ఈ సిరీస్ గురించి మాట్లాడుతూ, అది గేమ్‌తో, మేము సృష్టించే ప్రపంచాలు, మనం జీవించే జీవితాల మధ్య సున్నితమైన గీతను అన్వేషించాలనుకున్నాను. సిరీస్ ఫ్యామిలీ డ్రామా, కాంప్లికేటెడ్ రిలేషన్స్ తో కూడిన ఓ థ్రిల్లర్. హైపర్‌కనెక్టెడ్ యుగంలో, ఏదీ కేవలం వర్చువల్‌గా మిగలదు. తెరపై జరిగే విషయం వాస్తవంలోకి చొచ్చుకొస్తుంది, నియంత్రించలేని పరిణామాలతో ప్రతి మాస్క్ వెనుక ఒక సత్యం దాగి ఉంటుంది. నెట్‌ఫ్లిక్స్‌తో నా మొదటి తమిళ ఒరిజినల్‌గా నా విజన్ జీవం పోసుకోవడం అత్యంత ఆనందకరమైన అనుభవం." అన్నారు. శ్రద్ధా శ్రీనాథ్ మాట్లాడుతూ, స్వతంత్ర మహిళగా, అదే సమయంలో గేమింగ్ డెవలపర్‌గా ఉన్న పాత్రలోకి అడుగుపెట్టడం థ్రిల్లింగ్‌గా, సవాలుగా అనిపించింది. నా పాత్ర సృష్టించిన ప్రపంచమే ఆమెకు వ్యతిరేకంగా మారి, ఆమె తప్పించుకోలేని భయంకరమైన వాస్తవంగా మారిన థ్రిల్లర్ జోన్‌లోకి ప్రవేశించడం సవాలుగా అనిపించింది. రాజేష్‌తో కలిసి పనిచేయడం ఈ ప్రయాణాన్ని మరపురానిదిగా చేసింది. నెట్‌ఫ్లిక్స్‌తో, ఈ కథకు ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు అనుసంధానం కావాలని కోరుకున్నాము. అని అన్నారు.

## రాజాసాబ్ మాస్టర్ ప్లాన్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ది రాజాసాబ్ గురించి ఆసక్తికరమైన అప్‌డేట్ ఒకటి బయటకు వచ్చింది. ఈ సినిమా ఫస్ట్ ట్రైలర్‌కు సంబంధించిన రన్ టైం లాక్ అయినట్లు సమాచారం. ట్రైలర్ నిడివి దాదాపు 3 నిమిషాల 30 సెకన్లు ఉండనుందని టాక్ వినిపిస్తోంది. ఇక ఈ ట్రైలర్‌ను అక్టోబర్ 2న విడుదలవుతున్న కాంతారా చాప్టర్ 1 సినిమాతో పాటు థియేటర్లలో ప్రదర్శించనున్నారని సమాచారం. అంటే, కాంతారా సినిమా థియేటర్‌కి వెళ్ళిన ప్రేక్షకులకు ప్రభాస్ రాజాసాబ్ సినిమా ట్రైలర్ బోనస్ ఉండనుంది. ప్రభాస్ ఈసారి హారర్ ఫాంటసీ, రొమాంటిక్ ఎంటర్టైనర్ చిత్రంలో కనిపించనున్నాడు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా మీద అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ప్రభాస్ నుంచి చాలా రోజుల తర్వాత ఒక రొమాంటిక్ కంటెంట్ ఉన్న సినిమా వస్తుండటం వల్ల ఫ్యాన్స్ ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. మూవీ టీం ఇప్పటికే షూటింగ్‌ను చాలావరకు పూర్తిచేసి, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుతోంది.



సంక్రాంతి కానుకగా 2025 మొదట్లో సినిమాను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఇక ఈ ట్రైలర్ విషయంలో ఇప్పటికే మేకర్స్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అధికారికంగా విడుదల తేదీపై ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, అక్టోబర్ 2న థియేటర్లలో ట్రైలర్ రావడం ఖాయంగా అనిపిస్తోంది. ఇక ఈ ట్రైలర్‌లో ప్రభాస్ పాత్ర ఎలా ఉండబోతుందో, సినిమా టోన్ ఏ విధంగా ఉంటుందో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

# గోదారి గట్టుపైన



మేమ్ ఫేమస్‌తో స్ట్రాంగ్ డెబ్యు చేసిన న్యూ ఏజ్ యాక్టర్ సుమంత్ ప్రభాస్ గోదారి గట్టుపైన సినిమాతో అలరించబోతున్నారు. ఈ చిత్రం రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ కు ఫస్ట్ వెంచర్. ఎంఆర్ ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైనా సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నిధి ప్రదీప్ కథానాయికగా అరంగేట్రం చేస్తుండగా, జగపతి బాబు ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. గురువారం మేకర్స్ గోదారి గట్టుపైన ఫస్ట్ బ్రీజ్‌ని రిలీజ్ చేశారు. లైట్ హౌస్ పైకి తన ప్రేమికురాలిని తీసుకెళ్లిన హీరో, గోదావరి సముద్రంలో కలిసిపోయే అద్భుత దృశ్యం చూపించే సన్నివేశంతో వీడియో ప్రారంభమవుతుంది. ఇదే సంగమం.. ఇక్కడే గోదారి సముద్రంలో కలుస్తుంది. ప్రకృతి ఎంత విచిత్రమైందో కదా. మంచినీరు ఉప్పునీరు వేరువేరు తత్వాలు అయినప్పటికీ రెండు ఒకటిగా కలిసిపోతున్నాయి. మనుషులు కూడా ఇలా బేధాభిప్రాయాలు లేకుండా ఒకటిగా కలిసిపోతే ఈ మత భేదాలు అనేవి ఉండవు కదా అని సుమంత్ ప్రభాస్ చెప్పిన డైలాగ్ అందరినీ ఆకట్టుకుంది. గ్లింప్స్ చాలా ఫ్రెష్ అండ్ సోల్ ఫుల్ గా వుంది. రచన, దర్శకత్వంలో సుభాష్ చంద్ర ఆకట్టుకున్నారు. సుమంత్ ప్రభాస్ తన పాత్రలో ఇమిడిపోయారు, నిధి ప్రజెన్స్ కట్టిపడేసింది. జగపతి బాబు పాత్రకి ఇచ్చిన పరిచయం ఆసక్తి కలిగించేలా ఉంది. సాయి సంతోష్ చిత్రీకరించిన నేచురల్ విజువల్స్ కథలోని భావోద్వేగాలను మరింత అందంగా మలిచాయి. నాగ వంశీ కృష్ణ అందించిన సంగీతం అలరించింది. ప్రావల్య ప్రొడక్షన్ డిజైనర్‌గా, అనిల్ కుమార్ పి ఎడిటర్‌గా, నాగార్జున సౌండ్ డిజైనర్‌గా తమ వంతు నైపుణ్యం చూపారు. హృదయాన్ని హత్తుకునే కథా నేపథ్యం, సహజమైన నటన, క్రియేటివ్ టచ్ తో "గోదారి గట్టుపైన" ప్రేక్షకులకు మర్చిపోలేని అనుభూతి అందించబోతోంది. తారాగణం: సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్, జగపతి బాబు, రాజీవ్ కనకాల, లైలా, దేవి ప్రసాద్, సుదర్శన్, రాజ్ కుమార్ కసిరెడ్డి, వివా రాఘవ్, రోహిత్ కృష్ణ వర్మ.

# భయాన్ని తరిమివేయండి

**చీకటి అంటే భయం.జంతువులను చూస్తే భయం,గట్టిగా మాట్లాడితే భయం ఈ భయం అనే పదం మనం ప్రతి రోజు ఎవరి నోటనో వింటూ ఉంటాం.అసలు భయం అంటే ఏమిటి? దీనిని ఎలా అధిగమించాలి?**

భయం అనేది మనిషిలో చిన్నప్పటి నుండి కొన్ని విషయాలలో గూడుకట్టుకుని ఉండేదే తప్ప బయట నుంచి పనిచేసే శక్తి కాదు .భయం వలన మనిషి ఎన్నో అవకాశాలను కోల్పోతాడు. ప్రతి చిన్న విషయానికి భయపడే వ్యక్తి ఏ పని చేయాలన్నా అందుకు అనువైన వంకలు వెతుక్కుని ఆ పని చేయకుండా ఉంటాడే తప్ప తాను ఏమి నష్ట పోయాడో గ్రహించడానికి ప్రయత్నించడు.కొందరికి లిఫ్ట్ ఎక్కాలంటే భయం. నేటి ఆధునిక కాలంలో దాదాపు ప్రతి



అపార్ట్మెంట్లో లిఫ్ట్ ఉంటుంది. మరి భయం ఉందని ప్రతి సారి ఎవరు తోడు వస్తారు. దాని నుంచి బయట పడటానికి ప్రయత్నించాలి. ఎప్పుడైతే ప్రయత్నం మొదలు పెడతాడో క్రమంగా ఆ భయం అనేది పోతుంది. ఫలానా పని చేయాలని మనిషి మనసులో ఎప్పుడైతే దృఢంగా అనుకుంటాడో, అందుకు ప్రయత్నిస్తాడో అప్పుడతనికి అతనిలోని సపోర్ట్ సిస్టం సహాయపడుతుంది. కొందరు తమలోని భయాలు పోగొట్టుకోవడానికి ప్రయత్నం చేయరు. తమకు దీనివల్ల భయమో, ఎందుకు భయపడుతున్నామో తెలిసినప్పటికి వాటిని వదలలేని ఆసక్తత. తమ భయాలను వీడకుండా వాటిని సంతృప్తి పరుచుకుంటూ వుంటారు. నిరంతరం ఏదో ఒక భయంతో ఉండే వ్యక్తులు దేనిమీద ఆసక్తి లేకుండా నీరసంగా ఉంటారు. ఎవరినీ కలవకుండా పొడిపొడిగా మాట్లాడుతూ నిరాశావాదిగా ఉంటారు. మనిషిలో నెలకొనే అర్థం లేని భయాలు సాధారణంగా చిన్నతనంలోనే తల్లిదండ్రుల ద్వారా సంక్రమిస్తాయి. వయసు పెరిగేకొద్దీ,చదువు ,స్నేహితుల వల్ల కొందరిలో భయాలు పటాపంచలు అవుతాయి. సమాజంలో ఉండే మూఢనమ్మకాలు తోడై భయాలు పెరుగుతాయి తప్ప సమసిపోవు. భయాలతో వణికిపోయే వారు ప్రధానంగా ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. అదేమిటంటే మనిషిలో అంతర్గతంగా శక్తి ఉంటుంది. దానిని పరీక్షించుకోనిదే ఆ శక్తి బయటపడదు. మనిషి తనకు ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి సిద్ధపడితేనె తన శక్తి సామర్థ్యాలు వెలికి వస్తాయి. మనిషి పూర్తిగా నిర్వీర్యం చేసే భయాల్ని పారదోలితే జీవితంలో కొత్త వెలుగులు కనిపిస్తాయి. కొత్త శక్తి వస్తుంది. ముఖ్యంగా మనిషిలో ఉండే సపోర్టింగ్ సిస్టం సంపూర్ణంగా సహకరిస్తుంది. అందుకే భయం మిమ్మల్ని జయించకముందే, మీరే భయాన్ని జయించండి. మనలోని భయాన్ని పారదోలి హుషారుగా ఈ పాట పాడుకుందాం...జయమ్ము నిశ్చయమ్మురా భయమ్ము లేదురాజంకు బొంకు లేక ముందు సాగిపొమ్మురా సాగిపొమ్మురా..

**- పాలపర్తి సంధ్యారాణి**



# స్ఫూర్తి నింపిన లెఫ్టినెంట్లు ..

**ధైర్యం, శౌర్యం, సాహసం.. ఈ లక్షణాలన్నీ కనిపించేది సైనికుల్లోనే అవి తమలోనూ ఉన్నాయని నమ్మడమే కాదు, నిరూపించారీ మహిళలు. కుటుంబ స్ఫూర్తి అందుకుని ఒకరు, గుండెనిండా బాధని దిగమింగుకొని మరొకరు. చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడెమీ (ఓటిఎ)లో శిక్షణ పూర్తిచేసుకున్నారు. 155 మందిలో 25మంది మహిళలున్నారు. వాళ్లలో ఇద్దరు లెఫ్టినెంట్ల స్ఫూర్తి ప్రయాణమిది !**

**అయిదో తరం:**


నాకు స్ఫూర్తి మా కుటుంబమే. మా ముత్తాతల నుంచి అందరూ దేశసేవకే అంకితమయ్యారు. ప్రస్తుతం నాన్న కేఎస్ ధద్వాల్ మేజర్ జనరల్‌గా, అన్నయ్య ధనంజయ్ కెప్టెన్ హోదాలో కొనసాగుతున్నారు. రెండూ '20 సిఖ్‌లు' పనిచేస్తున్నాయి. వారి సమక్షంలో గోల్డ్ మెడల్ తీసుకోవడం, నా తండ్రి నుంచి సెల్యూట్ అందుకోవడం మరిచిపోలేను. ఆర్మీ అధికారిగా దేశానికి ఉత్తమ సేవలందించడం ఒక్కటే నా ముందున్న లక్ష్యం.

కుటుంబం నుంచి వచ్చిన తరం ఆర్మీ అధికారిగా ఆమె చరిత్రకెక్కారు. ఇలాంటిది ఆర్మీలో చాలా అరుదంటూ అధికారులూ ప్రకటించారు. ఆ కుటుంబం నుంచి వచ్చిన తొలి మహిళా అధికారి కూడా పారుల్నే. చదువు తర్వాత పలు కెరియర్లవైపు ఆలోచనలు వెళ్లినా... ఏవీ ఆమెకు సంతృప్తిని ఇవ్వలేదు. వంశపారంపర్యంగా వస్తున్న దేశ సంరక్షణ సేవే ప్రధానమని ఆమెకు అనిపించింది. షార్ట్ సెలక్షన్ కమీషన్ ద్వారా ఆర్మీకి ఎంపికయ్యారు. శిక్షణలో తన బ్యాచ్ 155మందిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సిడెంట్స్ గోల్డ్‌మెడల్ సాధించారు.

**. వీరనారి' కోటాలో....** 'వీర నారి' కోటాలో ఆర్మీ శిక్షణకు ఎంపికై చెన్నై ఓటీఏకు వచ్చాను. ధ్యాన సాధనతో ఆ జ్ఞాపకాలు, కుంగుబాటు నుంచి బయటికి రాగలిగాను. ఇప్పుడు లెఫ్టినెంట్ హోదాలో ఆర్మీలోకి వెళ్తున్న విషయం.. ఎంతో ఆనందం కలిగిస్తోంది. ఇది ఆషామాషీగా రాలేదు. నా బిడ్డను మా అత్తదగ్గర వదిలి శిక్షణ పూర్తిచేశా. శిక్షణ సమయంలో తెలుసుకున్న విషయ

పారుల్ ధద్వాల్.. పంజాబ్ హోషియార్పూర్ జిల్లా జనౌరి గ్రామం. ఈ ఊరుకో ప్రత్యేకత ఉంది. దేశానికి సేవ చేసే సైనికులను అందించడంలో ముందుంటూ వస్తోంది. అక్కడి యువతకు ధద్వాల్ కుటుంబీకులే స్ఫూర్తి. ఎందుకంటే ఈ కుటుంబం నుంచే ఎంతోమంది సైన్యంలోకి వచ్చారు. మరో అరుదైన విషయమేంటంటే తన

మేంటంటే.. విధిని నిందించకూడదు, ఎందుకంటే అది మన చేతుల్లో ఉండదు. దాన్ని అంగీకరించాల్సిందే, లేకపోతే భవిష్యత్తు ఉండదు. ముందుకెళ్తేనే విజయం సాధ్యం. ప్రియాం "మహారాష్ట్ర కొల్హాపూర్ జిల్లాలోని ఓ చిన్న గ్రామం నుంచి చెన్నై ఓటిఏకు ఎంపికై లెఫ్టినెంట్ అయ్యారు.. ప్రియాంక నీలేష్ ఖోట్. ఈమె గాథ ఆర్మీ అధికారుల్ని సైతం కదిలిస్తోంది. కదిలిస్తోంది. భర్త నాయక్ నీలేష్ ఖోట్. ఆర్మీ హెడ్క్వార్స్‌లో సిగ్నల్స్ కార్ప్స్‌గా 13ఏళ్లపాటు ప్రయాణించారు. 2022లో గుండెపోటుతో మరణించారు. వారి జీవితం మీద కారుమబ్బులు ఉన్నాయి.అత్త సాయంతో స్థానిక పాఠశాలలో చేరారు ప్రియాంక. పిల్లలతో



మమేకమై తన బాధను మర్చిపోవాలని అనుకున్నారు. భరనత చనిపోకముందు తను సివిల్స్ రాయాలని అనుకున్నారు. ఆ ప్రయత్నంలో ఉండగా విధి అడ్డుకుది. టీచర్‌గా చేస్తున్నా, ఆలోచనలు ఆర్మీ చుట్టూనే తిరిగేవి. భర్తతో కలుసున్న మూడేళ్లలో సైన్యానికి సంబంధించి చాలా విషయాలు తెలుసుకున్న ప్రియాంక.. సైన్యంలో చేరితేనే తన జీవితానికీ ఓ అర్థం అనుకున్నారు.

నేటి అలంకరణ

# శ్రీ మహాలక్ష్మి దేవి



"లక్ష్మీం క్షీర సముద్రరాజ తనయాం శ్రీరంగ ధామేశ్వరీం
దాసీభూత సమస్తదేవ వనితాం లోకైక దీపాంకురాం
శ్రీమన్మంద కటాక్ష లబ్ధ విభవద్బ్రహ్మేంద్ర గంగాధరాం త్వాం త్రైలోక్య
కుటుంబినీం సరసిజాం వందే ముకుంద ప్రియాం"

శ్రీ మహాలక్ష్మి దేవి సర్వమంగళకారిణి. ఐశ్వర్యప్రదాయిని. అష్టలక్ష్ముల సమిష్టి రూపమే మహాలక్ష్మి. ఈ తల్లి క్షీరాబ్ధి పుత్రిక, చంద్రుని సహోదరి, శ్రీహరి పట్టపురాణి, డోలాసురుడనే రాక్షసుడ్ని సంహరించిన దేవత. శక్తిత్రయంలో ఈమె మధ్య శక్తి. ఈ దేవిని ఉపాసిస్తే ఫలితాలు శీఘ్రంగా కలుగుతాయని పురాణాలు చెపుతున్నాయి. 'యాదేవీ సర్వభూతేషు లక్ష్మీరూపేణ స ంస్థితా' అంటే అన్ని జీవులలోను ఉండే లక్ష్మీ స్వరూపమే దుర్గాదేవి అని చండీసప్తశతి చెబుతోంది. కాబట్టి శరన్నవరాత్రులలో మహాలక్ష్మీదేవిని పూజిస్తే సర్వమంగళ మాంగల్యాలు కలుగుతాయి.

**అలంకార వస్త్రము :** గులాబి రంగు చీర

**పుష్పములు :** ఎరుపు రంగు పూలు

**నివేదన:** పూర్ణాలు, తామర పేలాల పాయసం, శొంఠి అన్నం

**మంత్రం:** "ఓం శ్రీం హ్రీం క్లీం మహాలక్ష్మి స్వాహా" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి.

**- నట్టిప్రోలు నటరాజకుమార్**

# నేడు ముద్దపప్పు బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో మూడవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను మూడు ఎత్తుల్లో పేర్చి గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :**శనగపప్పు, బెల్లం, పాలు

# దుర్గామాత మెచ్చే నైవేద్యాలు



**చిట్టిగారెలు :** తొమ్మిది రోజులు దుర్గమ్మ మహిషా సురుడితో యుద్ధం చేస్తుంది. అలసట రాకుండా 'మాష చక్రములు' అంటే చిట్టి గారెల్ని పెడతారు. అమ్మ వారికి ఇష్టమైన మినుములతో వీటిని చేస్తారు.



**కట్టెపొంగలి:** పెసరపప్పు బియ్యం, జీలకర్ర, అల్లం, పచ్చి వేసి తయారు చేసే కట్టె పొంగలిని భవానీ మాత, ఎంతో ఇష్టంగా ఆరగిస్తుందాట.



**నువ్వులన్నం :** నువ్వులు, కొబ్బరి ఉప్పు, కారం వేసి ఈ అన్నాన్ని వండుతారు. అసురులతో పోరాడే కాళికకు నువ్వుల్లో ఉండే విష్ణుశక్తి తోడవ్వాలని కోరుకుంటూ ప్రసాదంగా నివేదిస్తారు.



**దద్యోజనం :** శాంతి రూపాన్ని కోరుకుంటూ, అందరికీ చల్లని దీవెనలు అందించమంటూ అన్నపూర్ణాదేవికి పెరుగుతో చేసిన దద్యోజనం ప్రసాదంగా నివేదిస్తారు.



**చిత్రాన్నం :** దుర్గమ్మ మెచ్చే ప్రసాదాల్లో నిమ్మకాయ పులిహోర కూడా ఒకటి. పోపు సామగ్రి వేసి రుచికరంగా చేసే దీన్ని అమ్మ వారు ఇష్టంగా ఆరగిస్తారనేది నమ్మకం.



**గుడాన్నం :** లలితా సహస్రనామాల్లో 'గూడాన్నః ప్రీత మానస' అంటూ చదువుకుంటాం ఇది అమ్మవారికి ఎంతో ఇష్టమైన ప్రసాదం. పెసరపప్పు, బియ్యం ఉడకబెట్టి బెల్లం, సుగంధ ద్రవ్యాల పొడి, నెయ్యి, ఎండు ఫలాలను వేసి తయారు చేస్తారు. సకల శుభాలూ అందించమని కోరుతారు.



**అప్పాలు :** అమ్మవారి క్షేత్రపాలకుడు ద్రవ్యాల పొడి వాడి వీటిని చేస్తారు.



**శాకాన్నం :** తొమ్మిది రకాల కూరగాయలు, తొమ్మిది రకాల సుగంధ ద్రవ్యాలపొడి వేసి నవశక్తికి నైవేద్యంగా అమ్మకు పెడతారు.



**కదంబర ప్రసాదం :** దశమిరోజున పదకొండు రకాల కూరగాయలు, పప్పు, బియ్యంతో చేసిన కదంబాన్ని అమ్మవారికి నైవేద్యంగా నివేదిస్తారు.

# థైరాయిడ్‌ను తగ్గించే బ్రెజిల్ నట్స్

బాదం, పిస్తా, జీడిపప్పుల్లా బ్రెజిల్ నట్స్ కూడా మంచి పోషకాహాం. రోజుకు ఒకటి లేదా రెండు గింజలు నానబెట్టి తినడం వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో చూడండి.



✦ బ్రెజిల్ నట్స్ తినటం వల్ల శరీరానికి ప్రొటీన్లు, పీచు, సెలీనియం, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, భాస్వరం, పొటాషియం, క్యాల్షియం, జింక్, ఐరన్ బి1, బి6 ఇ విటమిన్లు అందుతాయి. ✦ రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ✦ వీటిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు విస్తారంగా ఉన్నాయి. ✦ థైరాయిడ్‌ను తగ్గించటంలో సాయపడతాయి. ✦ కొలెస్ట్రాల్ స్థాయిని అదుపులో ఉంచుతాయి. ✦ మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ఉద్దేగాలను నియంత్రింటంలో తోడ్పడతాయి. ✦ క్రమం తప్పకుండా తింటుంటే ఎముకలు, దంతాలు దృఢంగా ఉంటాయి. మధుమేహం నుంచి ఉపశమనం కలుగుతుంది. అలర్జీ సమస్య ఉననవారికి ఇవి సరిపడవు అలాంటివారు వీటికి దూరంగా ఉండాలి. అలాగే వీటిని మోతాదుకు మించి తింటే పేగుల్లో సమస్య, మగత, విసుగు, మూత్రపిండాలు దెబ్బతినటం, గుండెజబ్బులు వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కనుక వైద్యుని సలహాతో తినటం శ్రేయస్కరం. □

## అవెన్ పేలాలు

**పాప్ కార్న్ ఇష్టపడని వాళ్లుం**టారా? ఇవి కొని తినడమే గానీ ఇంట్లో చేసుకోవడం కష్టం కదూ! కానీ ఇప్పుడా బాధ లేదు. అవెన్ పాప్‌కార్న్ పాపర్ వచ్చేసింది. ఎండిన మొక్కజొన్న గింజలను ఈ జార్‌లో వేస్తే మూడు నిమిషాల్లో పేపేలాలైపోతాయి. నూనె లేదా నెయ్యి జోడించ నవసం లేదు కనుక ఆరోగ్యానికి మంచిది. బోరోసిలికేట్ గ్లాస్‌తో రూపొందిన ఈ పరికరం ప్రమాదాలకు తావీయదు, ఎక్కువకాలం మన్నుతుంది. కబోర్డ్‌లో పెద్దగా స్థలం కూడా ఆక్రమించదు. దీన్ని డిషవాషర్‌తోనూ శుభ్రం చేయొచ్చు. □

# గునుగులో ఔషధాలు

**ప్రకృతి పచ్చగా కళకళలాడుతున్నప్పుడు** వచ్చే పూల పండుగే బతుకమ్మ. దసరా నాటికి పద్ద వర్షాలతో బీడుభూముల్లో పూల తివాచీలా పరచుకుంటాయి గునుగు పూల మొక్కలు. ఇవి పేరుకి గడ్డి జాతి పువ్వులే కానీ బతుకమ్మ అలంకరణలో శోభంతా వీటిదే. గాలికి ఊగుతూ తెలుపు, గులాబీ రంగులతో మెరిపోతూ కనిపిందు చేస్తాయివి. గునుగు పూలను ప్రపంచవ్యాప్తంగా అలంకరణకోసం ఉపయోగిస్తారు.




ఈ పూల మొక్కకు ఔషధ గుణాలు ఎక్కువే. ముఖ్యంగా యాంటీ బ్యాక్టీరియల్,యాంటీ డయాబెటిక్,యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు దీనిలో పుష్కలంగా ఉంటాయి. వీటి ఆకులు చర్మంపై గాయాలు, పండ్లను తగ్గించగలవట. అధిక రక్తపోటుని నియంనరతించగలవట. యూరినరీ ఇన్ఫెక్షన్లు, మలబద్ధకం నివారణలోనూ ఈ మొక్క ఉపయోగపడుతుందని చెబుతోంది ఆయుర్వేదం. □

**అమ్మాయిల రజస్వల వయసు అంటే టీనేజీ ప్రారంభం. కానీ కొన్నేళ్లుగా ఈ వయసు తగ్గుతోంది. పదేళ్లలోపు చిన్నారుల్లోనూ నెలసరి మొదలవుతున్న పరిస్థితి. అయితే ప్రాచుర్యంలో ఉన్నట్టు దీనికి అధిక బరువుఒక్కటే కారణం కాదనీ, అంతకు మించి ఉన్నా యంటున్నారు పరిశోధకులు.**

స్థూలకాయం, అధిక బరువు కారణంగా అమ్మాయిల్లో రజస్వల వయసు తగ్గుతోందని నమ్ముతూ వస్తున్నారు పరిశోధకులు. అది వాస్తవమేనని చెబుతూనే..దీని వెనక మరెన్నో కారణాలు ఉన్నాయంటున్నాయి. తాజా పరిశోధనలు. హార్మోన్లపైన నేరుగ ప్రభావం చూపే రసాయనాలు వాతావరణంలో పెరగడం, చక్కెర నిల్వలు ఎక్కువగా ఉండే పానీయాలు తీసుకోవడం, బాల్యంలో ప్రతికూల అనుభవాలు ఎదురవ్వడం, ఒత్తిడి..ఇవన్నీ కారణాలు కావొచ్చని

# లావొక్కటే కారణం కాదు !



తాజా లాన్సెట్ మెడికల్ జర్నల్‌లో తెలిపారు హార్వర్డ్- ఎన్విరాన్మెంటల్ హెల్త్ విభాగం పరిశోధకులు. ఈ కోణాల్లో పరిశోధిస్తే రజస్వల ప్రక్రియను ఆలస్యం చేయొచ్చు లేదంటే నెమ్మది కావచ్చొంటున్నారు. ఒత్తిడి, గ్రంథుల వ్యవస్థను ధ్వంసం చేసే రసాయానలతో పాటు మరికొన్ని గణించలేని అధ్యయనం చేయని అంశాలూ ఉన్నాయని కొలంబియా యూనివర్సిటీ పరిశోధకులు చెబుతున్నారు. ఆహారపుటలవాట్లలో మార్పులు, శారీరక శ్రమని తగ్గించే పరిసరాలు, ఒత్తిడిని పెంచే సోషల్ మీడియా, రంగుని దృష్టిలో పెట్టుకుని వచ్చే క్రీముల్లో ఉండే హానికర రసాయనాలు.. ఇవన్నీ అందుకు కారణాలుగా నిలుస్తున్నాయనేది వీరు చెప్పే మాట. □

# ఫేస్‌ప్యాక్‌లో పసుపు

ముఖ సౌందర్యాన్ని ఇనుమడింపజేయడంలో పసుపుది కీలక పాత్ర. అందుకే ఫేస్‌ప్యాక్, స్క్రబ్.. వంటివి తయారుచేసే క్రమంలో దీన్ని విరివిగా వాడుతుంటాం. ఇందులోని సుగుణాలు, ఔషధ గుణాలు పలు చర్మ సంబంధిత సమస్యల్ని దూరం చేసి మోముకు మెరుపును అందిస్తాయి. అయితే దీన్ని వాడే క్రమంలో మనం చేసేకొన్ని పొరపాట్లు చర్మ అందాన్ని, ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయంటున్నారు సౌందర్య నిపుణులు. మరి, ఇంతకీ అవేంటో తెలుసుకొని సరిదిద్దుకుందాంరండి.

**20 నిమిషాలకు మించి వద్దు .......**

పసుపు రోజ్‌వాటర్, పాలు, నీళ్లు.. వంటి పదార్థాల్లో కలుపుకొని ముఖానికి పూతలు వేసుకోవడం మనకు అలవాటే? అయితే ఈ క్రమంలో కొంతమంది ఎక్కువ మెరుపు రావాలన్న ఉద్దేశంతో నిర్ణీత సమయం కంటే ఎక్కువ సేపు ఆ ప్యాక్ తొలగించకుండా అలానే ఉండిపోతారు. నిజానికి పసుపు కలిపిన ఫేస్‌ప్యాకన/ స్క్రబ్ ఏదైనా సరే. 20 నిమిషాలకు మించి ఉంచుకోవద్దని చెబుతున్నారు నిపుణులు. ఒకవేళ అంతకంటే ఎక్కువ సమయం పాటు శుభ్రం చేసుకోకుండా ఉండిపోతే.. ముఖంపై పసుపు రంగు మాదిరి మచ్చలు ఏర్పడడంతో పాటు మొటిమలు కూడా వచ్చే ప్రమాదం ఉందట.

**సబ్బు వాడద్దు ! ....** సాధారణంగా ముఖం కడుక్కోవాలనుకున్నప్పుడు సబ్బు ఉపయోగించడం మనకు అలవాటే! ఫేస్‌ప్యాక్/స్క్రబ్ వేసుకున్నా. తొలగించుకునే క్రమంలో సబ్బుతో రుద్దుకొని మరీ శుభ్రం చేసుకుంటాం. అయితే పసుపుతో వేసుకున్న ఫేస్‌ప్యాక్/స్క్రబ్.. వంటివి తొలగించుకునే క్రమంలో సబ్బు వాడద్దంటున్నారు నిపుణులు. అయితే మూడు నాలుగ్గంటల తర్వాత మాత్రం గాఢత తక్కువగా ఉండే ఫేస్‌వాష్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోమంటున్నారు. ఈ విషయంలో మీకేమైనా సందేహాలుంటే నిపుణుల సలహాలు తీసుకోవచ్చు. అలాగే ముఖం కడుక్కున్నాక మాయిశ్చరైజర్ రాసుకోవడం మర్చిపోకండి.

**ఈ విషయంలో జాగ్రత్త!...** కళ్ల కింద నల్లటి వలయాలు,క్యారీ బ్యాగుల్ని దూరం చేసుకోవడానికి..కంటి అలసటను తగ్గించడానికి కొంతమంది కొన్ని ఐ ప్యాక్స్ వేసుకుంటారు. అయితే ఇలాంటి వాటిలో పసుపు వాడకపోవడమే మంచిదం టున్నారు నిపుణులు. వీటితో పాటు పసుపు ఉపయోగించి తయారు చేసి ఫేస్‌ప్యాక్స్ ముఖంపై సమానంగా పరచుకునేలా వేసుకోవడం, పూర్తి తొలగి పోయేలా శుభ్రం చేసు కోవడమూ ముఖ్యమే! అలాగే ఈ క్రమంలో వేడినీటి కంటే చల్లటి/గది ఉష్ణోగ్రత వద్ద ఉన్న నీటినే వాడమంటు న్నారు నిపుణులు. □

ఆట

## ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిప్:
# హర్విందర్ నిష్క్రమణ



**న్యూఢిల్లీ:** పారాలింపిక్ ఛాంపియన్ హర్విందర్ సింగ్ ప్రపంచ ఆర్చరీ పారా ఛాంపియన్‌షిప్‌ల నుంచి వైదొలిగాడు. దక్షిణ కొరియాలోని గ్వాంగ్జులో గురువారం జరిగిన 2025 ప్రపంచ ఆర్చరీ పారా ఛాంపియన్‌షిప్‌లో అనారోగ్యం కారణంగా పారాలింపిక్ ఛాంపియన్ హర్విందర్ సింగ్ వ్యక్తిగత ఎలిమినేషన్ రౌండ్ నుండి నిష్క్రమించాడు. రెండుసార్లు పారాలింపిక్ పతక విజేత రికర్వ్ ఆర్చర్ తన తొలి వ్యక్తిగత ప్రపంచ పతకాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. కానీ దురదృష్టవశాత్తు, అతను పోటీ నుండి వైదొలగాల్సి వచ్చింది. అలాగే పురుషుల మరియు మహిళల వ్యక్తిగత విభాగాలలో ఆదిల్ మొహమ్మద్ అన్సారీ, శ్రియ జోషి ఇద్దరూ తమ ప్రీక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లలో ఓడిపోవడంతో డబ్ల్యూ1 విభాగంలో భారత్ మరో ఎదురుదెబ్బను ఎదుర్కొంది. గ్వాంగ్జులో అంతర్జాతీయ అరంగేట్రం చేస్తున్న శ్రియ, చ్చియాకు చెందిన రెండవ సీడ్ సరికా ముసిలోవా చేతిలో ఓడిపోగా, ఆదిల్ చైనాకు చెందిన టాప్ సీడ్ టియాక్సిన్ జాన్ చేతిలో ఓడిపోయింది. శీతల్ దేవి మరియు రాకేష్ కుమార్‌తో సహా అగ్రశ్రేణి భారత కాంపౌండ్ ఆర్చర్లు, అలాగే మహిళల రికర్వ్‌లో పూజా జత్యన్ కూడా రోజు తర్వాత తమ వ్యక్తిగత ఎలిమినేషన్ రౌండ్లను ప్రారంభిస్తారు.

## ఫుట్‌బాల్ ఆసియా కప్‌లో
# భారత్ విజయం
### 1-4 తేడాతో మంగోలియా ఓటమి



**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి ఫుట్‌బాల్ ఆసియా కప్ 2026 క్వాలిఫయర్స్‌లో మంగోలియాను ఓడించి భారత్ తొలి ఫుట్సల్ విజయం సాధించింది. కువైట్‌లో జరుగుతున్న ఫుట్‌బాల్ ఆసియా కప్ 2026 క్వాలిఫయర్స్ భారత్‌కు అగ్ని పరీక్ష లాంటిది. ఆతిథ్య కువైట్ చేతిలో 1-4 తేడాతో ఓడిన తర్వాత, ఆస్ట్రేలియా చేతిలో 1-10 తేడాతో పరాజయం పాలైంది. కానీ నేడు జరిగిన చివరి గ్రూప్ ఎ మ్యాచ్‌లో ఫుట్‌బాల్ టైగర్స్ మంగోలియాను 3-0 తేడాతో ఓడించి పట్టికలను తిప్పికొట్టింది, ఇది భారత్ యొక్క అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మొట్టమొదటి విజయంగా నమోదైంది. మంగోలియాపై, ఫుట్‌బాల్ టైగర్స్ తన పూర్తి శక్తియుక్తిలను ఉపయోగించి ఆట 17వ నిమిషంలో సియోన్ డిసౌజా గోల్ ఖాతా తెరిచాడు. తదుపరి 33వ నిమిషంలో మరో గోల్ చేశాడు. రెండు నిమిషాల తర్వాత, అన్మోల్ అధికారి మంగోలియన్ గోల్ చేసి మ్యాచ్‌ను ముగించాడు. ఈ మొట్టమొదటి ఫుట్‌బాల్ విజయం అయినప్పటికీ, 14 సంవత్సరాలకు పైగా అంతర్జాతీయ ఫుట్‌బాల్ అనుభవంతో 110వ స్థానంలో ఉన్న మంగోలియన్ జట్టుపై ఈ విజయం భారత్‌కు కీలకంగామారింది.



## జూనియర్ వరల్డ్ కప్‌లో..
## భారత్‌కు తొలి రోజు 5 పతకాలు

**న్యూఢిల్లీ:** భారత్ తమ ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ కప్ ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించింది. తొలి రోజు గురువారం ఐదు పతకాలతో, స్వదేశంలో భారత్ తన ఆధిపత్యాన్ని నొక్కి చెప్పింది. మహిళల 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ పోడియంను భారత్ కైవసం చేసుకుంది. పురుషుల విభాగంలో రజత, కాంస్య పతకాలను గెలుచుకుంది. 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ ఈవెంట్‌లో మహిళా షూటర్లు మూడు పోడియం స్థానాలను కైవసం చేసుకున్నారు. డాక్టర్ కర్ణి సింగ్ రేంజ్స్‌లో జరిగిన ఈవెంట్ ప్రారంభ రోజున పురుషులు రజతం మరియు కాంస్య పతకాలను జోడించారు. యువ అనుష్క థోకూర్ 621.6 స్కోరుతో మహిళల టైటిల్‌ను గెలుచుకుంది. 18 ఏళ్ల ఈ థోకూర్ 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్లలో జూనియర్ స్వర్ణం సాధించింది. ఆమె తర్వాతి స్థానంలో 18 ఏళ్ల అన్షిక 619.2 పాయింట్లతో రజతం గెలుచుకుంది. 20 ఏళ్ల ఆధ్యా అగర్వాల్ 615.9 పాయింట్లతో కాంస్యం గెలుచుకుంది. ఆతిథ్య జట్టు క్లీన్ స్వీప్ చేసింది. పురుషుల ఈవెంట్ కూడా భారతదేశానికి విజయాన్ని తెచ్చిపెట్టింది, దీపేంద్ర సింగ్ షెకావత్ మరియు రోహిత్ కన్యన్ తమ తొలి అంతర్జాతీయ పతకాలను సాధించారు. ఆసియా ఛాంపియన్‌షిప్‌లో 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్లలో పోటీ పడిన దీపేంద్ర, 10 షాట్‌ల ఆరు సిరీస్‌లలో 617.9 పాయింట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచాడు. రోహిత్ 616.3 పాయింట్లతో కాంస్యం సాధించాడు. 11 షూటర్ ఫీల్డ్‌లో 618.9 పాయింట్లు సాధించిన ఇండివిజువల్ న్యూట్రల్ అథ్లెట్ షూటర్ కమిల్ నురియాఖ్మెటోవ్‌కు బంగారు పతకం దక్కింది. ఇతర భారతీయులలో, కజకిస్తాన్ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతక విజేత నితిన్ వాగ్మారే (615.6) ఐదవ స్థానంలో నిలిచారు, కుషాగ్రా సింగ్ (611.6), కునాల్ శర్మ (590.9) వరుసగా ఎనిమిదవ మరియు పదకొండవ స్థానంలో నిలిచారు.

## ఆసియా కప్:
# నేడు భారత్, శ్రీలంక డే





### సూపర్ ఫోర్‌లో 6వ మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025, సూపర్ ఫోర్‌లో భాగంగా ఇండియా శ్రీలంక మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ నెల 26వ తేదీ, శుక్రవారం దుబాయ్‌లోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ఆసియా కప్ సూపర్ ఫోర్స్ దశలోని ఆరవ మ్యాచ్‌లో భారత్ లంకేయులతో తలపడనుంది. అయితే టీమిండియా ఇప్పటికే ఫైనల్‌కు చేరుకోగా, శ్రీలంక పోటీ నుండి నిష్క్రమించింది. బంగ్లాదేశ్‌పై 41 పరుగుల తేడాతో సునాయాసంగా విజయం సాధించిన భారత్, సూపర్ ఫోర్స్‌లో రెండు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు నమోదు చేసి, అగ్రస్థానంలో తన స్థానాన్ని పదిలం చేసుకుంది. అభిషేక్ శర్మ 37 బంతుల్లో 75 పరుగులు, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ బౌలింగ్ తో జట్టు అజేయంగా నిలిచింది. నాలుగు పాయింట్లు, మంచి నెట్ రన్ రేట్ తో సూర్యకుమార్ యాదవ్ సేన శ్రీలంక మ్యాచ్‌లో తమ కాంబినేషన్లను మెరుగుపరుచుకునే అవకాశంగా ఉంది. భారత్ జట్టులో అభిషేక్ శర్మ ఇప్పటివరకు అత్యుత్తమ బ్యాట్స్‌మన్. అతను ఆడిన ఐదు ఆటలలో, శర్మ 49.60 సగటు మరియు 206.66 స్ట్రైక్ రేట్‌తో 248 పరుగులు చేయగలిగాడు.

భారత జట్టు ఫైనల్ పోరుకు వెళ్లే ముందు తదుపరి ఆటలో మరో అద్భుతమైన ఆటతీరును కనబరిచే అవకాశం ఉంది. అలాగే శ్రీలంక మ్యాచ్‌లో భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ జాగ్రత్తగా ఆడాల్సిన బౌలర్ కావచ్చు. ఐదు ఇన్నింగ్స్‌లలో యాదవ్ 8.08 సగటుతో 12 వికెట్లు పడగొట్టి 5.65 ఎకానమీ రేటును కలిగి ఉన్నాడు. రాబోయే మ్యాచ్‌లో కూడా ఈ చైనామన్ ఆటగాడు ఇదే జోరును కొనసాగించనున్నాడు. మరోవైపు శ్రీలంక జట్టు నిరాశతో ఉంది. లంకేయులు ఆడిన బంగ్లాదేశ్, పాకిస్తాన్ రెండింటితోనూ జరిగిన మ్యాచ్‌ల్లో ఓటమిపాలయింది. రెండు మ్యాచ్‌లలో సున్నా పాయింట్లతో, శ్రీలంక అధికారికంగా పోటీ నుండి నిష్క్రమించింది. ఈ నిరుత్సాహంతో ఉన్న లంక టీమిండియాతో ఏ మేరకు విజయం సాధించుతుందనేది అనుమానమే. ఇక పిచ్ గూర్చి చూస్తే దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఇటీవల జరుగుతున్న కాంటినెంటల్ పోటీలలో బ్యాట్స్‌మెన్‌కు అనుకూలమైన వేదికగా మారింది. మిడిల్ ఓవర్లలో గోల్ చేయడం సవాలుతో కూడుకున్నప్పటికీ, పవర్‌ప్లే మరియు డెత్ ఓవర్లలో బ్యాట్స్‌మెన్ స్వేచ్ఛగా ఆడటం సులభంగా ఉంటుంది. ఇక్కడ ఛేజింగ్ చేసే జట్లకు పిచ్ మరింత సహాయకారిగా ఉంటుందని భావిస్తున్నారు.



## కొరియా ఓపెన్‌లో ప్రణయ్ నిష్క్రమణ
### అనుపమ, ఆయుష్, కిరణ్ ఓటమి

**న్యూఢిల్లీ:** కొరియా ఓపెన్ 2025లో హెచ్ఎస్ ప్రణయ్ మధ్యలోనే టోర్నీ నుండి నిష్క్రమించడంతో భారత్ ప్రచారం మొదటి రౌండ్‌లోనే ముగిసింది. దక్షిణ కొరియాలో జరిగిన కొరియా ఓపెన్‌లో ప్రణయ్‌తో సహా అందరు షట్లర్లు ముందుకు సాగకపోవడంతో భారత నిరాశపరిచింది. ప్రణయ్ ఆటమధ్యలో వైదొలగగా, మిగిలిన ఆయుష్ శెట్టి, కిరణ్ జార్జ్, అనుపమ ఉపాధ్యాయ వంటి ఇతర భారతీయులు కూడా ప్రారంభంలోనే నిష్క్రమించారు. ఇక పురుషుల సింగిల్స్ ప్రారంభ మ్యాచ్ ప్రారంభమైన 12 నిమిషాలకే, ఇండోనేషియాకు చెందిన చికో ఆరాద్వి వార్డోయోతో జరిగిన మ్యాచ్‌లో ప్రణయ్ గాయం కారణంగా టోర్నీ నుండి వైదొలగాడు. ప్రణయ్ 8-16తో వెనుకబడిన సమయంలో క్రాస్ కోర్ట్ స్మాష్ భారత ఆటగాడు ఆఫ్ గార్డ్‌కు క్యాచ్ ఇవ్వడంతో అతను మ్యాచ్‌ను మధ్యలో వదిలివేయాల్సి వచ్చింది. పురుషుల సింగిల్స్‌లో, శెట్టి 18-21, 18-21 తేడాతో సు లి యాంగ్ చేతిలో ఓడిపోగా, కిరణ్ జార్జ్ సింగపూర్‌కు చెందిన లోహ్ కీన్ యూ చేతిలో 55 నిమిషాల్లో 14-21, 22-20, 14-21 తేడాతో ఓడిపోయాడు. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో అనుపమ ఉపాధ్యాయ ఇండోనేషియాకు చెందిన నాల్గవ సీడ్ పుత్రి కుసుమ వార్దానీ చేతిలో 16-21, 15-21 తేడాతో వరుస సెట్లలో ఓడిపోయింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో మోహిత్ జగ్లాన్ మరియు లక్షిత జగ్లాన్ జంట కూడా మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించింది. భారత జంట యుచి షిమోగామి మరియు సయాకా హోబారా జంట చేతిలో 7-21, 14-21 తేడాతో వరుస సెట్లలో ఓడిపోయింది.



వాణిజ్యం

## రూ.13 వేల కోట్ల నిధుల సమీకరణకు
# ఐపిఒ రూటులో 15 కంపెనీలు!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** భారత్‌లోని పార్మారంగం హెల్త్‌కేర్ పరిశ్రమలు ఐపిఒలకు సిద్ధం అవుతున్నాయి. సుమారు 12 వేల కోట్లనుంచి రూ.13 వేల కోట్లవరకూ ఐపిఒలు జారీచేసి నిధులు సమీకరించుకోవాలని నిర్ణయించాయి. రానున్న ఆరునుంచి తొమ్మిదినెలల్లోనే మొత్తం 15 కంపెనీలు ప్రైమరీ మార్కెట్‌లోకి వస్తున్నాయి. ఇందుకు సంబంధించి ఈ కంపెనీలన్నీ కూడా సెబీ వద్ద డ్రాఫ్ట్‌రెడ్ హెర్రింగ్‌ప్రాస్పెక్టస్‌లను దాఖలుచేసాయి. ఇందిరా ఐవిఎఫ్ గత జులైలోనే రూ.3500 కోట్లమేర సేకరించాలని నిర్ణయిస్తే సహజానంద్‌మెడికల్ టెక్నాలజీస్ రూ.1500 కోట్ల ఇష్యూతో వస్తోంది. ఇతర ఫైలింగ్స్ చూస్తే నెఫ్రోప్లస్ సుమారు రు.2వేల కోట్లు, మాల్‌బయో డయాగ్నస్టిక్స్ రూ.200 కోట్లు, కోటెక్ హెల్‌నతకేర్ రూ.500 కోట్లతో వస్తుండగా సుదీప్ ఫార్మా రూ.95 కోట్లకు సెబీవద్ద దరఖాస్తులుచేసాయి. ఇక గాడియమ్ ఐవిఎఫ్, వుమన్ హెల్త్ కూడా రూ.500 కోట్లతో ఐపిఒలకు వస్తున్నాయి. కొన్ని కంపెనీలు ఇప్పటికే సెబీనుంచి అనుమతులు సాధించాయి. రుబికాన్ రీసెర్చ్ 1085 కోట్లు, కరోనా రెమిడీస్ రూ.800 కోట్లు, ఇతర ఆమోదం పొందిన సంస్థల్లో పరమేవుబయోటెక్ రూ.600 కోట్లు, ఆల్‌కెమ్ లైఫ్‌సైన్సెస్ రూ.190 కోట్లు, పరాస్ హెల్త్‌కేర్ రూ.900 కోట్లు, వీడా క్లినికల్ రీసెర్చి రూ.500 కోట్లు, గుజరాత్ కిడ్నీ, సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి రూ.128 కోట్లకు ఐపిఒలు జారీచేసేందుకు ఇప్పటికే అనుమతులు సాధించాయి. శామ్‌కో సెక్యూరిటీస్ రీసెర్చి అనలిస్టు సౌరవ్ చౌబే మాట్లాడుతూ పునరుత్పత్తి విభాగంలో వ్యూహాత్మక మార్పులు వస్తున్నాయని ఇన్వెస్టర్‌ల ఆసక్తికూడా ఈ రంగంపై పెరుగుతోందని అన్నారు. దీనికితోడు నపుంసకత్వం కేసులు రోజురోజుకూ పెరుగుతుండటంతో ఎఆర్‌టి వైద్యవ్యవస్థకు ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. ఈ రంగం సమిష్టిగా 15 శాతంమేర వృద్ధికి అవకాశం ఉందన్నారు. ఇందిరా ఐవిఎఫ్, గాడియమ్ ఐవిఎఫ్‌లు రహస్యరూటులో ఐపిఒలకు వస్తున్నాయి. కొవిడ్‌కాలంనుంచే ఎక్కువగా భారత్, ఇండియాలు ఈ రెండురంగాల్లో పెట్టుబడులనుప్రోత్సహిస్తున్నట్లు ఆనంద్‌రాఠి సలహాసంస్థ సిఇఒ సమీర్ బెహల్ అన్నారు.

# 95% సంపద దాతృత్వానికే!
### ప్రపంచ దిగ్గజ బిలియనీర్ ఎల్లిసన్



**ముంబయి, సెప్టెంబరు 25:** ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు, టెక్ దిగ్గజం ఒరాకిల్ వ్యవస్థాపకుడు లారీ ఎల్లిసన్ సంచలన నిర్ణయం ప్రకటించారు. తన మొత్తం సంపదలో 95 శాతాన్ని దానం చేయాలని నిర్ణయించుకున్నారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ సూచీలోచూస్తే లారీ ఎల్లిసన్ సంపద ప్రస్తుతం 393 బిలియన్ డాలర్లు (రూ. 34.6 లక్షల కోట్లు). ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో వచ్చిన అనూహ్యమైన వృద్ధి కారణంగా 2025లో ఒరాకిల్ షేర్ల విలువ భారీగా పెరిగింది. కంపెనీలో ఇప్పటికీ 41 శాతం వాటా ఉన్న ఎల్లిసన్ సంపద ఒక్క రోజులోనే అమాంతం పెరిగింది. దీనికి తోడు టెస్లాలో కూడా ఆయనకు గణనీయమైన వాటాలు ఉన్నాయి. ఇక తన సంపదను దాతృత్వానికి వినియోగిస్తానని 2010లోనే ఎల్లిసన్ 'గివింగ్ ప్లెడ్జ్' తీసుకున్నారు. ఇందులో భాగంగా తన సంపదలో 95 శాతం విరాళంగా ఇస్తానని ప్రతిజ్ఞ చేశారు. అయితే, ఆయన ఇతర బిలియనీర్లలా సంప్రదాయ స్వచ్ఛంద సంస్థల వైపు మొగ్గు చూపడం లేదు. దానికి బదులుగా తన సొంత సంస్థల ద్వారానే ఈ బృహత్కార్యాన్ని చేపట్టాలని ఎల్లిసన్ భావిస్తున్నారు. ఇందులో భాగంగానే ఎల్లిసన్ తన దాతృత్వ కార్యక్రమాల్ని ప్రధానంగా ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన లాభాపేక్ష లేని సంస్థ ఎల్లిసన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ద్వారా కొనసాగిస్తున్నారు. ఇది ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ, ఆహార భద్రత, వాతావరణ మార్పులు, తి। పరిశోధన.. ఈ నాలుగు కీలకమైన ప్రపంచ సవాళ్లపై దృష్టి సారిస్తోంది.



## ఒక్కరోజులో రూ.3 లక్షలకోట్లు ఆవిరి!

**ముంబయి, సెప్టెంబరు 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదోరోజు నష్టపోయాయి. మెటల్ సూచీలు మినహా మిగతా రంగాల్లో అమ్మకాలతో మార్కెట్లు ఒత్తిడికి గురయ్యాయి. ట్రంప్ హెచ్1బీ పాలసీ నేపథ్యంలో మరోసారి ఐటీ స్టాక్స్ భారీగా పతనమయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,574.31 పాయింట్ల నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,092.89 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్ 81,840.73 పాయింట్ల గరిష్టానికి చేరుకుంది. చివరగా 555.95 పాయింట్లు పతనమై.. 81,159.68 వద్ద స్థిరపడింది. ఒక్కరోజులోనే బిఎస్ఇ మూడు లక్షలకోట్ల మేర టర్నోవర్ లాస్ అయినట్లు తేలింది. ఎన్ఎస్ఇ నిఫ్టీకూడా 166.05 పాయింట్లు తగ్గి 24,890.85 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు దాదాపు 1,405 షేర్లు లాభపడగా.. 2,586 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో టాటా మోటార్స్, ట్రెంట్, శ్రీరామ్ ఫైనాన్స్, టీసీఎస్, పవర్ గ్రిడ్ నష్టాలను చవిచూశాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, హిండాల్కో, యాక్సిస్ బ్యాంక్, ఓఎన్‌జీసీ, హీరో మోటోకార్ప్ లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే మెటల్ 0.22 శాతం లాభపడగా.. మిగతా అన్ని సూచీలు కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఆటో, పవర్, రియాల్టీ ఒక్కొక్కటి ఒకశాతం వరకు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.7శాతం తగ్గాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని యూఎస్ సర్కారు ఇటీవల హెచ్1బీ వీసాపై చేసిన ప్రకటన ఐటీ కంపెనీల షేర్లు నష్టాలను పెంచింది. ఇప్పటివరకు వరుసగా ఐదు సెషన్లలో నష్టాలను నమోదు చేయడంలో ఈ ఇండెక్స్ ఇప్పుడు 6శాతానికిపైగా పడిపోయింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (గిడిళీ) షేర్లు ఇండెక్స్‌లో అత్యధికంగా నష్టపోయాయి. 2.5 శాతానికి పైగా పడిపోయి 52 వారాల కనిష్ట స్థాయి రూ.2,956.90కి చేరుకున్నాయి. పెర్సిస్టెంట్ సిస్టమ్స్, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు దాదాపు 2శాతం తగ్గాయి.

# రూ.40వేలకోట్లతో ఫుడ్‌ప్రాసెస్ ఇండస్ట్రీస్
### ఒకటి కర్నూలు, 2 మహారాష్ట్రలో.. కేంద్ర ఆహార మంత్రిత్వశాఖతో రిలయన్స్ ఒప్పందం

**ముంబయి, సెప్టెంబరు 25:** రియలన్స్ కన్స్యూమర్ ఉత్పత్తులవిభాగం కేంద్ర ఆహారమంత్రిత్వశాఖతో ఒప్పందం చేసుకుంది. రూ.40 వేల కోట్లతో ఆహారశుద్ధి పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఒడంబడికపై ఢిల్లీలో జరిగిన వరల్డ్ ఫుడ్ ఇండియా సదస్సులో సంతకాలు జరిగాయి. గత ఆగస్టులోనే రిలయన్స్ ఇండస్ట్రీస్ ఇందుకు సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించింది. ఆసియాలోనే అతిపెద్ద సమీకృత ఫుడ్ పార్కులు ఎఐ ఆధారిత యాంత్రీయకరణ, రోబోటిక్స్, అధునాతన టెక్నాలజీతో వీటిని నిర్మిస్తామని ప్రకటించింది. రిలయన్స్ కన్స్యూమర్ విభాగం రిలయన్స్ రిటైల్‌నుంచి వచ్చిందే. రిలయన్స్‌గ్రూప్‌తో నేరుగా అనుబంధ సంస్థగా నిలుస్తోంది. స్థాపించిన మూడేళ్లలోనే రూ.11వేలకోట్ల రాబడులుసాధించింది. ఎంఒయుప్రకారం రిలయన్స్ కన్స్యూమర్ విభాగం రూ.1500 కోట్లకుపైగా నిధులతో ఇంటిగ్రేటెడ్ వనరులున్న ఫుడ్ పార్కులు ఏర్పాటుచేస్తుంది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్, కాటోల్ వద్ద ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులోను ఈ పార్కులు ఏర్పాటుచేస్తుంది. రిలయన్స్ డైరెక్టర్ ఇషా అంబాని మాట్లాడుతూ గ్రూప్ గ్రోత్ ఇఇజిన్‌లలో ఈ ఆర్సీపిఎల్ ఒకటని ఐదేళ్లలో లక్షకోట్ల రాబడులు సాధించే లక్ష్యంతో ఉన్నట్లు వెల్లడించారు.

## వచ్చే ఏప్రిల్ నుంచే డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో
# చెల్లింపులకు రెండంచెల ధృవీకరణ వ్యవస్థ!
### తప్పనిసరిచేస్తూ ఆర్బీఐ మార్గదర్శకాలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** డిజిటల్ లావాదేవీలు మరింత సురక్షితంగా కొనసాగించేందుకువీలుగా ఆర్బీఐ రెండంచెల ధృవీకరణను తప్పనిసరిచేస్తోంది. కొత్త వ్యవస్థను వచ్చే ఏడాది ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి అమలుచేయాలనినిర్ణయించింది. అన్ని చెల్లింపుల వ్యవస్థ కంపెనీలు పేమెంట్ వ్యవస్థల కల్పన సంస్థలు ఈ రెండంచెల ధృవీకరణ వ్యవస్థను విధిగా అమలుచేయాలని ఆర్బీఐ ఆదేశాలు జారీచేసింది. బ్యాంకులు, నాన్‌బ్యాంకింగ్‌కంపెనీలు కూడా వీటిని అమలుచేయాల్సి ఉంటుంది. అన్ని లావాదేవీల్లోను ఎస్ఎంఎస్ ఆధారిత ఒటిపిని రెండంచెల ధృవీకరణలో అమలుచేస్తాయి. ఈ మార్గదర్శకాలు అన్ని దేశీయ డిజిటల్ చెల్లింపులతోపాటు కార్డ్‌నాట్‌ప్రెజెంట్, క్రాస్ బోర్డర్ అంటే అంతర్జాతీయ లావాదేవీలకు సైతం వర్తిస్తాయి. అంతర్జాతీయ లావాదేవీలకు కార్డు కస్టమర్లు ఈ చెల్లింపుల వ్యవస్తను 2026 అక్టోబరు ఒకటినుంచి అమలుచేయాలి. కార్డు సిద్ధంగాలేనిపక్షంలో ఈ లావాదేవీల్లో ఒటిపిలు తప్పనిసరి అవుతాయి. చెల్లింపులు విఫలం అయితే అందుకు కస్టమర్లకు చెల్లింపు వ్యవస్థల కంపెనీలే బాధ్యత వహించాలి. ఈ మార్గదర్శకాలు డిజిటల్ వ్యక్తిగత డేటా పరిరక్షణ చట్టం 2023 ప్రకారం కూడా అమలుచేస్తున్నట్లు ఆర్బీఐ ప్రకటించింది.

## రూ. 62,370 కోట్ల వ్యయంతో
# 97 తేజాస్ యుద్ధ విమానాలు
### రక్షణ మంత్రిత్వశాఖతో హిందూస్థాన్ ఏరోనాటిక్స్ ఒప్పందం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** రక్షణమంత్రిత్వశాఖ 62,370 కోట్ల రూపాయల వ్యయంకాగల 97 తేజాస్ మార్క్ 1ఎ యుద్ధవిమానాలను తయారుచేసి ఇచ్చేందుకు ఒప్పందంచేసుకుంది. హిందూస్థాన్ ఏరోనాటిక్స్ ఈ విమానాలను తయారుచేసి రక్షణ మంత్రిత్వశాఖకు సరఫరాచేస్తుంది. ఎయిర్‌క్రాఫ్ట్ తయారీలో మొట్టమొదటి భారీస్థాయి స్వదేశీ డీల్‌గా ఈ ఒప్పందంరికార్డయింది. రక్షణరంగ వ్యవహారాల కేబినెట్‌కమిటీ గత ఆగస్టులోనే ఈ ఒప్పందానికి ఆమోదం తెలిపింది. ఐఎఫ్‌వద్ద ఉన్న మిగ్ 21 స్క్వాడ్రన్ విమానాలకు వీడ్కోలు చెప్పడం వాటిస్థానంలో 87 తేజాస్ యుద్ధవిమానాలను కొనుగోలుచేయాలని ఆనాడే నిర్ణఇంచారు. ఈ కొత్త విమానాలకు గగనతల రక్షణ వ్యవస్థతోపాటు మారిటైమ్ సామర్థ్యంతోపాటు శత్రువిమానాలను తుదముట్టించే సామర్థ్యం కూడా ఉంటుంది. మొత్తం 68 సింగిల్ సీట్ యుద్ధవిమానాలు 29 రెండు సీట్ల శిక్షణ యుద్ధవిమానాలు తయారవుతాయి. 2027-28నుంచి వీటి డెలివరీలు ప్రారంభం అయి ఆరేళ్లలో మొత్తం తేజాస్ విమానాలను రక్షణ వ్యవస్థకు అప్పగిస్తారు. పన్నులు మినహాయించి ఈ ఒప్పందం 62,370 కోట్ల విలువైనదిగా ఉంది. కొత్త ఒప్పందం గతంలో చేసుకున్న 83 తేజాస్ ఎంకె 1ఎ యుద్ధవిమానాలు 48 వేల కోట్లతో నిర్మించి ఇవ్వాలన్నది కూడా ఉంది. అయితే ఈ ఒప్పందం అమలులో జాప్యం జరిగింది. తాజా కొనుగోళ్లతో భారత్ విదేశీ రక్షణ వ్యవస్థలపై ఆధారపడటం కూడా తగ్గించుకోగలుగుతుంది. తేజాస్ విమానం తయారీ 105 భారత సరఫరాదారులనుంచి అందుతుంది. దీనివల్ల 11,750 ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పించినట్లవుతుంది. స్వయంరక్షాకవచ్ ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ వ్యవస్థను కూడా ఈ తేజాస్‌లో అమరుస్తున్నారు. ఉత్తమ్ ఏసా రాడార్ వ్యవస్థలు కూడా ఉంటాయి. తయారీ మొత్తం దేశీయ విడిభాగాలతోనే ఉంటుంది. కొత్తగా 67 స్వదేశీ పరికరాలు కూడా వీటిలో అమరుస్తున్నారు. వీటితో ఇప్పటివరకూ ఉన్న మిగ్21 విమానాలు క్రమేపీ తొలగిస్తుంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.